RNI.No.TELTEL/2000/00272

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. :9247698676

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 ‖ సంచిక :147 ‖ హైదరాబాద్ ‖ ఆదివారం,జూలై 06, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12

## హాస్పిటల్ నుంచి కేసీఆర్ డిశ్చార్జ్



- 'రాష్ట్రంలో పంటలెట్ల ఉన్నయి? వానలు పడుతున్నాయా?
- నీళ్లు అందుతున్నాయా?'
- నీటి వాటాల సంగతి తేలుస్తా!
- పలకరించేందుకు వచ్చిన నేతలతో కేసీఆర్

హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ యశోద దవాఖాన నుంచి డిశ్చార్జ్ అయ్యారు. నందీనగర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. రొటీన్ హెల్త్ చెకప్‌లో భాగంగా గురువారం సాయంత్రం (ఈ నెల 3న) కేసీఆర్ యశోదా హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. బ్లడ్ షుగర్, సోడియం లెవెల్స్ మానిటర్ చేయడం కోసం ఒకటి, రెండు రోజులు హాస్పిటల్‌లో చేరాల్సిందిగా డాక్టర్లు సూచించారు. ఆరోగ్యపరంగా కేసీఆర్‌కు పెద్దగా ఇబ్బందులేమీ లేవని తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షల అనంతరం శనివారం ఉదయం హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యారు. 'కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయబద్ధమైన నీటి వాటాపై నేను త్వరలోనే స్పందిస్త.. ప్రజల - మిగతా3లో



## ట్రంప్ సుంకాలకు మోదీ తలొగ్గుతారు.. రాసి పెట్టుకోండి

- అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉంది
- 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది.
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు

## ప్రజలు ఆ రెండు పార్టీలకు బుద్ధి చెబుతారు

- ఆ రెండు పార్టీలపై తెలంగాణ బీజేపీ కొత్త బాస్ ఫైర్
- పార్టీ కోసం నేను చేసిన కృషికి దక్కిన గౌరవం ఇది
- నాకు ఇచ్చింది పదవి కాదు.. కార్యకర్తకు దక్కిన గౌరవం
- నలభై ఐదు లక్షల మంది కార్యకర్తలు ఉన్న పార్టీ బీజేపీ
- ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నిలబెట్టుకోలేదు
- బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, మహిళలను మోసం చేశాయి



హైదరాబాద్

'పార్టీ కోసం నేను చేసిన కృషికి దక్కిన గౌరవం ఇది. నాకు ఇచ్చింది పదవి కాదు.. కార్యకర్తకు దక్కిన గౌరవం. లక్షలాది మంది కార్యకర్తలకు దక్కిన గౌరవం ఇది' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా రామచందర్ రావు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నలభై ఐదు లక్షల మంది కార్యకర్తలు ఉన్న పార్టీ బీజేపీ అని తెలిపారు. ఎంతోమంది కార్యకర్తల త్యాగం ఉందన్నారు. దేశవ్యాప్తంగా 14 కోట్ల సభ్యత్వం ఉన్న పార్టీ బీజేపీ అని చెప్పుకొచ్చారు. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని కాంగ్రెస్, - మిగతా3లో



## చెక్కతో చేసిన సాధారణ కుర్చీలా చూడొద్దు

- మోదీ ఎమోషనల్ స్పీచ్.. ఈ కుర్చీ ప్రత్యేకత ఇదే!
- ఇది భారత్-ట్రినిడాడ్ అండ్ టొబాగో మధ్య ఉన్న స్నేహం, నమ్మకం, దృఢమైన ప్రజాస్వామ్య బంధానికి నిదర్శనం
- ఏళ్ల పాటు బ్రిటీష్ పాలనలో ఉన్న ట్రినిడాడ్ అండ్ టొబాగోకు 1962లో విముక్తి
- దీంతో ఈ దేశానికి 1968లో ఓ ప్రత్యేక బహుమతిని పంపించింది భారత ప్రభుత్వం.

# రండి.. కలిసికట్టుగా ముందుకు సాగుదాం



- పిల్లలు, మహిళల రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది
- బాలికల సంరక్షణ కోసం తెలంగాణ 'భరోసా' ప్రాజెక్టును తీసుకొచ్చింది
- అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి
- ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయపరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి
- ఎమ్‌సీఆర్‌హెచ్‌ఆర్‌డీలో బాలల లైంగిక వేధింపులు, రక్షణ అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో సీఎం

హైదరాబాద్

వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్‌తో తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్‌సీఆర్‌హెచ్‌ఆర్‌డీలో బాలల లైంగిక వేధింపులు, రక్షణ అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీస్, ఇతర నిర్వహకులను సీఎం అభినందించారు. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. పిల్లలు, మహిళల రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ 'భరోసా' ప్రాజెక్టును తీసుకొచ్చిందని.. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయని వెల్లడించారు. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయపరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడమే ఈ కేంద్రాల లక్ష్యమని - మిగతా3లో



## 20ఏళ్ల తర్వాత.. ఒకే వేదికపై ఠాక్రే సోదరులు

- 2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం
- ఆంగ్ల మాధ్యమంలో చదువుకోవడం ద్వారా మన పిల్లలు సరైన విషయాలు నేర్చుకొనే అవకాశం లేకుండా పోతోంది
- ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్నప్పటికీ తమ మాతృభాషలైన తెలుగు, తమిళం వంటి భాషల విషయంలో ఎంతో గర్వంగా ఉంటారు.

## మరో 30-40 ఏళ్లు జీవించాలని ఆశగా ఉంది

- టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా
- మరికొన్నేళ్లు ఆరోగ్యంగా జీవించగలననే దేవుని స్పష్టమైన సంకేతాలు తనకు అందుతున్నాయి
- బుద్ధుని బోధనల వ్యాప్తికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా
- ప్రస్తుతం తనకు 90 ఏళ్లు నిండటంతో 15వ దలైలామా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది

# మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం



- గత ప్రభుత్వం మహిళా సమాఖ్యలను పట్టించుకోలేదు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది
- ఇప్పటికే మహిళల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేస్తున్నాం
- కోటి మంది మహిళలను కోటీశ్వరీమణులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది
- మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను గ్రౌండ్ లెవెల్లో తెలిసేలా కార్యక్రమాలు చేస్తున్నాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్

ఆర్టీసీలో 151 మండల మహిళా సంఘాల గ్రూప్‌లకు (అద్దె బస్సుల యజమానులకు) రూ.1.05 కోట్ల రూపాయల చెక్కును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క అందజేశారు. అనంతరం మహిళా రచయితలు, కవులు రాసిన మహాలక్ష్మి (మహిళా సాధికారత లో ప్రగతి చక్రాలు) పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మహిళా సమాఖ్యలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందని.. ఇప్పటికే మహిళల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. త్వరలో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని వెల్లడించారు. అవకాశాలు ఉన్న ప్రతీ దగ్గర వ్యాపారం కోసం మహిళా సమాఖ్యలకు ఇస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరీమణులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను గ్రౌండ్ లెవెల్లో తెలిసేలా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈనెల 10 నుంచి 16 వరకు రాష్ట్ర వ్యాప్తంగా - మిగతా3లో



## సీఎం రేవంత్ విసిరిన సవాల్ కేటీఆర్‌కు అర్థం కానట్టుంది

హైదరాబాద్


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విసిరిన సవాల్ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు అర్థం కానట్టుందని మంత్రి సీతక్క అన్నారు. అసెంబ్లీలో చర్చకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరింది కేటీఆర్‌కు కాదని.. కేసీఆర్‌కు అని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేత హోదా ఉన్న కేసీఆర్ చర్చకు రావాలన్నారు. భారత రాష్ట్ర సమితి ఇప్పటికే చచ్చిపోయిందని.. కేటీఆర్ నాయకత్వాన్ని ఆయన చెల్లెలే అంగీకరించడం లేదన్నారు. కేటీఆర్ తమ నాయకుడే కాదని ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పారని సీతక్క పేర్కొన్నారు

# సంపాదకీయం

## ప్రజాస్వామ్యంలో చర్చలకు తావు లేదా?

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన దేశానికి ఒక గుర్తింపు, గౌరవం ఉన్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కావడంతో ప్రజల భాగస్వామ్యం ప్రతి దశలోను ఉంటుంది. ఏకపక్ష నిర్ణయాలు లేకుండా ప్రతిపక్షాల సలహాలు, సూచనలు పరిగణనలోనికి తీసుకొని ప్రజలను కూడా కలుపుకొనిపోయే ప్రజాస్వామ్యబద్ధమైన పాలన, ఒక సామరస్య సుహృద్భావ వాతావరణంలో జరుగుతూ ఉంటుంది. ప్రజాస్వామ్యంలో చర్చలు కీలక పాత్ర వహిస్తాయి. దేశంలో ఈ మే నెల నాటికి మణిపూర్ మారణ హోమానికి రెండేళ్లు నిండింది. కుకీ మెయితీ జాతుల మధ్య వైరంగా పరిణమించిన రిజర్వేషన్ల సమస్యను అటు రాష్ట్ర ప్రభుత్వం ఇటు కేంద్ర ప్రభుత్వం పరిష్కరించకపోగా, దాదాపు 300 మంది మరణించినా చేష్టలుడిగిన ప్రభుత్వాలు ప్రేక్షక పాత్ర వహించాయి. చర్చలు జరిపే ప్రయత్నం ఏమాత్రం చేయలేదు. చివరికి ముఖ్యమంత్రి బైరాన్ సింగ్ తప్పుకుంటే రాష్ట్రపతి పాలన విధించారు. ప్రధాన మంత్రి మాత్రం ఏనాడు మణిపూర్ గురించి పార్లమెంటులో మాట్లాడడానికి ఇష్టపడ లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పోరాటం చేస్తున్న జాతులతో చర్చలు జరపడానికి ఇష్టపడలేదు. సరిహద్దు దేశమైన పాకిస్తాన్ ఉగ్రవాదులు ఏప్రిల్ నెల చివరలో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులను మతం (%శీబతీఅరం తీవశ్రీఅస్త్రఅశీబం%) పేరుతో కాల్చి చంపారు. యావత్ ప్రపంచం ఉలిక్కిపడి పాక్ దుశ్చర్యను ఖండించింది. అందుకు భారత ప్రభుత్వం కూడా వెంటనే ప్రతిస్పందించి ఆపరేషన్ సిందూర్ పేరుతో ప్రతీకారం తీర్చుకుంది. శత్రుదేశంపైన పైచేయిగా ఉండి కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనవసర జోక్యంతో భారత్ కాల్పుల విరమణ చేసింది. దానిపై అనేక విమర్శలు వచ్చినా మోడీ ప్రభుత్వం జవాబు చెప్పలేదు. పాకిస్తాన్‌ను మోకాళ్ళ మీద నిలబెడతామని గొప్పలు పోయింది. కానీ ఏమి సాధించారో చెప్పుకోలేకపోయింది. 27 మంది విలువైన ప్రాణాలు పోకుండా కాపాడుకోలేకపోవడం ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రమైన జమ్మూకశ్మీర్‌లో కచ్చితంగా భద్రతా బలగాల వైఫల్యమే. ప్రాణానికి ప్రాణం సమాధానం కాదు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను సాధించేవరకు విశ్రమించేది లేదన్న మోడీ హఠాత్తుగా కాల్పుల విరమణ ప్రకటించడం ఆశ్చర్యకరం. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన ఘనతగా చెప్పుకుంటున్నాడు. కాల్పుల విరమణ ఎందుకు చేయవలసి వచ్చిందో మోడీ ప్రభుత్వం ఈనాటి వరకు చెప్పుకోలేకపోయింది. పార్లమెంటు సమావేశాలు జరపాలన్న డిమాండ్ కూడా తిరస్కరించింది. ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దండకారణ్యాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే పనిలో భాగంగా అక్కడ ఉన్న మావోయిస్టులను అనేక మందిని ఎన్‌కౌంటర్ పేర కాల్చి చంపి వారికి మద్దతుగా ఉన్న అమాయక ఆదివాసీలను కూడా పొట్టన పెట్టుకుంది. నేడు మోడీ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి 2026 మార్చి నాటికి దేశంలో మావోయిస్టుల జాడలేకుండా చేస్తామని కంకణం కట్టుకొని అనేక దఫాలుగా కాల్పులు జరుపుతూ మావోయిస్టులను ఏరివేస్తున్నది. ఈ సందర్భంగా మావోయిస్టులు ఒక శాంతి చర్చల ప్రతిపాదన చేయగా లటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు కేంద్ర ప్రభుత్వం దానిని పరిగణించకుండా ఏకపక్షంగా అడవులలో కాల్పులు జరుపుతూనే ఉంది. ఒక రకంగా చెప్తే మావోయిస్టులు అస్త్ర సన్యాసం చేయగా కేంద్ర ప్రభుత్వమే ఒంటరిగా యుద్ధం చేస్తున్నట్లు ఉన్నది. ఈ యుద్ధం ఎవరి కోసం జరుగుతున్నదో సగటు భారతీయుడికి బోధపడడం లేదు. మావోయిస్టులను తుద ముట్టించిన బలగాలను కేంద్ర హోం మంత్రి అభినందించడం విడ్డూరం. ఇది సిద్ధాంతం పైన యుద్ధమా లేక వ్యక్తులతోనా అనేది అర్థం కావడం లేదు. వేల కొద్ది మావోయిస్టులను మట్టుపెట్టారు. ప్రజాస్వామ్యంలో ఆయుధానికి తావు లేదు. హింసకు స్థానం లేదు. మావోయిస్టులకు ప్రజాస్వామ్యంపై చర్చ నమ్మకం ఉందా లేదా అనేది మరో చర్చ. కానీ ప్రజాస్వామిక ప్రభుత్వం చర్చలను ప్రతిపాదించకపోయినా కనీసం చర్చలకు అంగీకరిస్తే తన పెద్దరికాన్ని, ఔన్నత్యాన్ని నిలబెట్టుకునేది. దేశంలోనే వామపక్షాలు, మేధావులు ఈ చర్చలను స్వాగతిస్తుండగా, కేంద్ర ప్రభుత్వం ససేమిరా అంటూ యుద్ధం చేయడం వెనుక దానికున్న ప్రయోజనాలు మనం ఆలోచించాలి. కేవలం అడవుల్లోని ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయడం కోసమే. అందుకు అడ్డుగా నిలుస్తున్న మావోయిస్టులపై కక్ష కట్టింది కేంద్ర ప్రభుత్వం. మావోయిస్టుల సమస్యను శాంతి భద్రతల సమస్యగా కాకుండా రాజకీయ, సామాజిక కోణంలో ఆలోచించలేకపోవడమే ఇందుకు కారణం. కేంద్ర ప్రభుత్వమే చొరవ చూపి చర్చల ప్రక్రియకై తెరలేపితే దేశంలోని ప్రజలందరూ స్వాగతించేవారు, అభినందించేవారు. మావోయిస్టు రహిత దేశం, మావోయిస్టులు ఎక్కడున్నా ఏరివేస్తాం లాంటి ప్రకటనలు, నినాదాలు కాదు ప్రజలకు కావలసింది. ఇవేమీ వారి పొట్టనింపవు. ఆదివాసీల ఆకలి తీర్చవు. శాంతి చర్చల్లో మావోయిస్టు ఎజెండా చర్చించి కేంద్ర ప్రభుత్వం తన విధానాల ద్వారా ఏ రకంగా వాటిని అమలు పరుస్తున్నదో వివరించవచ్చు. వారిని ఒప్పించవచ్చు. ఇటు ప్రభుత్వం అయినా అటు మావోలైనా ప్రజలు ముఖ్యంగా ఆదివాసీల సంక్షేమం కోసమే పని చేస్తున్నప్పుడు సంఘర్షణకు తావులేదు. అందుకు ఒప్పుకోని ప్రభుత్వానికి ఇతర ప్రయోజనాలు ఉన్నాయన్నది స్పష్టం. లక్షల కోట్ల రూపాయలు విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికే అనేది జగమెరిగిన సత్యం. అడవిని నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసీలు నిరాశ్రయులవుతారు. భవిష్యత్తులో పర్యావరణ సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉంది. వేల మంది బలగాలను దింపి దండకారణ్యంపై నలువైపులా దాడి చేసి పిడికెడు మంది మావోయిస్టులకు స్థానం లేకుండా చేస్తున్నది. ఇందులో బలయ్యేది అమాయక ఆదివాసీలే. వారు దిక్కు తోచని స్థితిలో బిక్కుబిక్కుమంటూ తమ స్థావరాలను కాళీ చేయడం గమనార్హం. ఒకప్పుడు జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన డాక్టర్ బిడి శర్మ వారి జీవితాల్లో ఎంతో మార్పు కోసం తాను ఎన్నో అవమానాల పాలయ్యాడు. భూస్వాముల నుండి, ప్రైవేట్ కంపెనీల నుండి అడవులను, వాటిలోని ఖనిజ సంపదను కాపాడడంలో సఫలమయ్యాడు. అదివాసులకు అనుకణం అండగా నిలిచాడు. కానీ రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు పాలక వర్గాల వైపు నేడు నిస్సహాయంగా చూస్తూ ఉంది. మొన్న నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా నక్సలైట్లతో చర్చల ప్రసక్తే లేదని పునరుద్ఘాటించారు. రాజ్య హింస, ప్రైవేటు హింస రెండు కూడా ప్రజాస్వామ్యంలో ఖండించదగినవే. మావోయిస్టులు ఏమీ దేశద్రోహులు కారు కదా! వారు కూడా ఈ దేశప్రజల కోసం పోరాడుతున్న వారే. వారితో సైద్ధాంతిక వైరుధ్యం సహజమే. వారి మార్గం ప్రభుత్వాలకు ఆమోదయోగ్యం కాకపోవచ్చు. విదేశాలతో సైతం చర్చలకు సిద్ధమవుతున్న మన దేశం, ఇక్కడే ఉండి, ఇక్కడ ప్రజల సంక్షేమం కోసం తాము ఎంచుకున్న మార్గంలో పోరాడి అలసిపోయి శాంతి చర్చలకు ప్రతిపాదించినా అందుకు మన ప్రభుత్వాలు ఏమాత్రం సుముఖత వ్యక్తపరచకపోవడం ప్రజాస్వామ్య వాతావరణాన్ని ప్రశ్నిస్తున్నది. వారితో చర్చించి ఒప్పించి వారిని జనజీవన స్రవంతిలో భాగం చేసే అవకాశం ఈ చర్చల ద్వారా ప్రభుత్వానికి ఉంది. అందరినీ మట్టుబెట్టిన తర్వాత శాంతి ప్రక్రియకు అర్థం ఉండదేమో! లేదా ఈ శాంతి చర్చలకు లేదా కాల్పుల విరమణ కోసం కూడా ట్రంప్ మధ్యవర్తిత్వం అవసరమేమో! చర్చలతో ప్రభుత్వ ప్రతిష్ఠ ఇనుమడిస్తుంది. ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందన్న సత్యాన్ని మన పాలకులు ఏనాటికి గుర్తిస్తాడో? "నువ్వు చెప్పే విషయాన్ని నేను అంగీకరించకపోవచ్చు, కానీ అది చెప్పడానికి నీకు గల హక్కును నా ప్రాణమిచ్చి అయినా కాపాడుతాను' అన్న ఫ్రెంచ్ రచయిత వోల్టేర్ మాటలు మన దేశంలో నీటి మూటలేనా? పాలకులు ఆలోచించాలి.

# హైదరాబాదీ క్రికెట్ ఆల్ రౌండర్ జయసింహ




భారత దేశంలో క్రికెట్ అంతగా ప్రాచుర్యం పొందని రోజుల్లోనే స్టైలిష్ క్రికెటర్ గా తెరపైకి వచ్చిన సాటిలేని మేటి హైదరాబాదీ క్రికెట్ లెజెండ్ ఎం. ఎల్.జయసింహ. పదిహేనేళ్ల వయసులోనే హైదరాబాద్ జట్టు తరపున ఆంధ్రప్రదేశ్ జట్టుపై ఆడిన తొలి మ్యాచ్ లో తొంభై పరుగులు సాధించి, అందరి దృష్టినీ ఆకర్షించాడు. క్రికెట్ ప్రపంచంలో "కలివేటెడ్ స్టైలిస్ట్'గా గుర్తింపు పొందిన ఎం.ఎల్.జయసింహగా చిరపరిచితులైన మోటగానహళ్ళి లక్ష్మీనరసు జయసింహ సికింద్రాబాద్ లో 1939 మార్చి 3న జన్మించాడు. అయన చదువు సంధ్యలన్నీ ఇక్కడే సాగాయి, హైదరాబాద్ జట్టు తరపునే ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో అరంగేట్రం చేశాడు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.... ఇలా అన్ని అంశాల్లోనూ రాణించి ఆల్ రౌండర్‌గా సత్తా చాటుకున్నాడు. క్రికెట్లో ఇప్పటి రికార్డులతో పోల్చి చూస్తే జయసింహ రికార్డులు పెద్దగా అనిపించక పోవచ్చు. అయితే, అప్పటి పరిస్థితుల్లో ఆయన సాధించిన రికార్డులు తక్కు వేమీ కాదు. అప్పట్లో ఆధునిక క్రికెట్ కోచింగ్ సౌకర్యాలు అంతంత మాత్రమే. ఇప్పటిలా అప్పట్లో క్రికెటర్లకు ఆకర్ష ఆకర్షణీయమైన ఆదాయావకాశాలు ఉండేవి కాదు. అలాంటి పరిస్థితుల్లో రాణించడం అంత తేలిక కాదు. ఫస్ట్ క్లాస్ క్రికెట్లో తొలి మ్యాచ్లోనే తొంభై పరుగులతో శుభారంభం చేసిన జయసింహ, ఆ తర్వాత మద్రాస్, మైసూరు జట్లతో ఆడిన మ్యాచ్లలో సెంచరీలు కొట్టాడు. అదే సీజన్లో రంజీ మ్యాచ్ లలో పౌలర్‌గా కూడా రాణించి, ఇరవై వికెట్లు తీసి, 1959లో ఇంగ్లండ్ కు వెళ్లిన భారత క్రికెట్ జట్టులో చోటు సంపాదించు కున్నాడు.

లార్డ్స్ మైదానంలో తొలి అంతర్జాతీయ టెస్ట్ ఆడాడు. తొలి టెస్ట్ లో విఫలమైనా, ఆ తర్వాతి రెండు టెస్ట్ మ్యాచ్ లలోనూ రాణించి, క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించాడు. ఒక టెస్ట్ మ్యాచ్ లో వరుసగా ఐదురోజులూ బ్యాటింగ్ చేసిన తొలి క్రికెటర్ గా జయసింహ ఘనత సాధించాడు. ప్రపంచంలో ఈ ఘనత సాధించిన తొలి క్రికెటర్ జయసింహ అయితే, ఈ ఘనత సాధించిన రెండో భారత క్రికెటర్ రవిశాస్త్రి. ఆస్ట్రేలియా జట్టుపై 1960లో కలకత్తాలో ఆడిన మ్యాచ్ లో జయసింహ తొలిరోజు ఆట ముగిసే సమయంలో బ్యాటింగ్ ప్రారంభించాడు. రెండో రోజు ఇరవై పరుగుల వద్ద ఉండగా, ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు. సెకండ్ ఇన్నింగ్స్ లో మూడో రోజు ఆట ముగిసే సమయానికి మళ్లీ బ్యాటింగ్ అవ కాశం వచ్చింది. నాలుగో రోజంతా బ్యాటింగ్ చేసి 59 పరుగులు చేశాడు. చివరిగా ఐదో రోజు 74 పరుగుల వద్ద ఔటయ్యాడు, రెండేళ్ల తర్వాత పాకిస్తాన్ జట్టుపై కాన్పూర్ లో ఆడిన టెస్ట్ మ్యాచ్ లో ఒక సింగిల్ రన్ కోసం తొందర పడి 99 పరుగుల వద్ద ఔటయ్యాడు. తొలి నాళ్లలో మిడిల్ ఆర్డర్ బ్యాట్స్ మన్ గా ఉన్న జయసింహ, క్రమంగా ఓపెనర్‌గా ఎదిగాడు. ఓపెనర్‌గానే ఇంగ్లాండ్, శ్రీలంక జట్లపై సెంచరీలు చేశాడు. వెస్ట్ ఇండీస్ పై 1970 – 71 లో చివరి టెస్ట్ సిరీస్ ఆడిన జయసింహ, జూనియర్లకు మార్గదర్శిగా ఉండేవాడు. ఆటలో జయసింహ ఇచ్చిన సలహాలు విలువైనవని మాజీ కెప్టెన్ అజిత్ వాడేకర్ కొనియాడటమే ఇందుకు నిదర్శనం. మరో మాజీ కెప్టెన్ నవాబ్ మహమ్మద్ మన్సూర్ అలీఖాన్ పటౌడీ (టైగర్ పటౌడీ) సైతం జయసింహ నాయకత్వంలో పలు మ్యాచ్ లు ఆడాడు. 'లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ బ్యాటింగ్ శైలిలో జయసింహనే గురువుగా పరిగణించేవాడు. క్రికెటర్ గా విరమించుకున్నాక కొన్నాళ్లు సెలెక్టర్ గా, శ్రీలంక పర్యటనలో భారత జట్టుకు మేనేజర్ గా వ్యవహరించాడు. కొన్నాళ్లు కామెంటేటర్ గానూ ఆటతో బాంధవ్యాన్ని కొనసాగించిన జయసింహ, 1999 జూలై 6న లంగ్ కేన్సర్ తో సైనిక్ పురిలోని తన నివాసంలో కన్ను మూశాడు. జయసింహ 39 టెస్టు మ్యాచులలో 2056 పరుగులు చేసి, 30.68 బ్యాటింగ్ సరాసరి సాధించాడు. 3 సెంచరీలు, 12 అర్ధ సెంచరీలు సాధించి, 129 అత్యధిక స్కోరు సాధించాడు. అలాగే 2097 బంతులు బౌలింగ్ చేసి, 92.11 బౌలింగ్ సరాసరితో 9 వికెట్లు సాధించాడు. 54 పరుగులు ఇచ్చి 2వికెట్లు తీసుకున్నట్లు, 27 క్యాచ్ లు పట్టినట్లు నమోదై ఉంది.


రామ కిష్టయ్య సంగన భట్ల...

అలాగే 245 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ లు ఆడి, 37.44 బ్యాటింగ్ సరాసరితో 13,526 పరుగులు చేసి, 359 అత్యధిక స్కోరుతో 33 సెంచరీలు, 65 అర్ధ శతకాలు సాధించాడు. 37771 బంతులు వేసి, 431 వికెట్లు పడగొట్టి, 29.86 సరసరితో 3 మ్యాచుల్లో... ఒక ఇన్నింగ్స్ లో 10 వికెట్లు, 18 మ్యాచుల్లో... ఇన్నింగ్స్ లో 5వికెట్లు తీసి, 45పరుగులు ఇచ్చి 7వికెట్లు ఇన్నింగ్స్ లో తీసిన, 157 క్యాచ్ లు పట్టిన రికార్డు సొంతం చేసుకున్నాడు.

# సంగీత సరస్వతి బాల మురళీ

ప్రపంచ ప్రజల భాష సంగీతం. మనసును కదిలించేది, మనిషిలో చైతన్యాన్ని రగిలించేది సంగీతం. శిశుర్వేత్తి... పశుర్వేత్తి... వేత్తిగాన రసఃఫణిః అని సంగీత ప్రాధాన్యత గురించి చెప్పారు. అవధు లెరుగనిది..ఎల్లలు ఒల్లనిది...భాషా భేదాలు లేనిది...ప్రాంతీయతలు తెలియనిది సంగీతం ఒక్కటే. కర్నాటక సంగీతం అనగానే వెంటనే స్పురణకు వచ్చే పేరు మంగళంపల్లి బాల మురళీకృష్ణ. సంగీతాన్ని ఔపోసన పట్టిన మహానుభావుడు బాలమురళి. కీర్తనలు, ఎంకి పాటలు, తత్వాలు, లలిత గీతాలు, భక్తి గీతాలు ఆయన పాడింది పాట, ఆలపించింది రాగం అన్నట్లుగా ఉంటుంది. వేలాది కాసెట్లు, రికార్డు విడుదల చేశారు. బాలమురళీ కేవలం గాయకులే కాదు, వాగ్గేయకారులు కూడా. 72 మేళకర్తల్లో కీర్తనలు రచించిన వాగ్గేయకారుడు ఆయన. లవంగి, త్రిశక్తి, మహతి లాంటి పెక్కు రాగాలు సృష్టించిన సంగీత సరస్వతి. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ 3 జాతీయ పురస్కారాలూ పొందిన ఏకైక వ్యక్తి బాలమురళీకృష్ణ. మంగళంపల్లి బాలమురళీకృష్ణ (జూలై 6, 1930 – నవంబర్ 22, 2016) కర్ణాటక సంగీత గాయకులు, వయొలిన్ విద్వాంసులు, వాగ్గేయ కారులు, సినీ సంగీత దర్శకులు, నటులు, గాయకులు. 8 సంవత్సరాల అతి చిన్న వయసులోనే కచేరీ చేయడం ద్వారా బాలమేధావి అనిపించు కున్నారు. 1939నుంచీ అతను ప్రొఫెషనల్ కచేరీలు చేశారు. వయొలిన్, మృదంగం, కంజీరా లాంటి వాయిద్యాలన్నీ బాగా వాయించ గలిగేవారు. భక్తప్రహ్లాద సినిమాలో నారదుడిగా, సందెని సింధూరం అనే మలయాళం సినిమాలో నటించారు. పలు చిత్రాలకు సంగీతాన్ని అందించారు. ప్రపంచ స్థాయిలో చేవెలియర్ అఫ్ ఆర్డర్ అఫ్ ఆర్ట్స్ అండ్ లెటర్స్ గౌరవాన్ని ఫ్రాన్స్ ప్రభుత్వం నుండి అందుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 25 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు. 1930, జూలై 6న మద్రాసు రాష్ట్రం లోని, తూర్పు గోదావరి జిల్లా, రాజోలు తాలూకా శంకరగుప్తంలో పట్టాభిరామయ్య, సూర్యకాంతమ్మ దంపతులకు జన్మించారు. తండ్రి స్వగ్రామం సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపాలెం. పుట్టిన 15వ రోజునే తల్లి సూర్యకాంతం మరణించడంతో అమ్మమ్మగారి ఊరు అయిన గుడిమెళ్ళంకలో తండ్రి ఆలనా పాలనలో పెరిగారు. చిన్నతనంలోనే అతనిలోని సంగీత ప్రతిభను గుర్తించి ప్రోత్సహించారు. కొచ్చర్లకోట రామరాజు ఆయన మొదటి గురువు. తరువాత తమిళనాడులో పక్షితీర్థానికి చెందిన సుబ్రహ్మణం అయ్యర్ దగ్గర కొన్నాళ్ళు శిష్యరికం చేసి, మళ్ళీ పెద్దకల్లేపల్లికి వచ్చి సుసర్ల దక్షిణామూర్తి శాస్త్రి వద్ద చేరారు. తదనంతరం ఆయన శిష్యుడైన పారుపల్లి రామకృష్ణయ్య పంతులు దగ్గర ఉన్నత స్థాయి సంగీతం నేర్చుకుని విజయవాడలో స్థిరపడ్డారు. ఆయన ప్రముఖ సంగీతకారుడు, వేణువు, వయోలిన్, వీణ విద్వాంసుడు. వయోలిన్ టీచర్ గా శంకర గుప్తంలో సంగీత తరగతులు నిర్వహించేవారు. 1938 జూలైలో ఎనిమిదేళ్ళ ప్రాయంలో విజయవాడలో తమ గురువు పారుపల్లి రామకృష్ణయ్య, ఆయన గురువు సుసర్ల దక్షిణామూర్తి పేరున ఏర్పాటు చేసిన సద్గురు ఆరాధనోత్సవాల సందర్భంగా మొట్టమొదటి సారిగా కచేరి చేశారు. అదే కార్యక్రమంలో ఆయన గానానికి ముగ్ధుడైన హరికథ విద్వాంసుడు ముసునూరి సత్యనారాయణ ఆయన పేరు మురళీకృష్ణకు ముందు బాల అని చేర్చి బాలమురళీకృష్ణ అని పిలిచారు. తన చిన్నప్పుడు గురువు పారుపల్లి రామక్రిష్ణయ్య వెంట తమిళనాడు అంతా తిరిగారు. అప్పట్లో ప్రతి ఊళ్ళోనూ రసికమణి అని పేరుమోసిన ఒక ధనవంతుడైన సంగీత ప్రియుడుండేవారు. ఆయన మెప్పు పొంది, వాళ్ళింటో కచేరీ చేస్తేనే యువ కళాకారులకి గౌరవం దక్కేది. చిన్నవయసులో గురువు వెంట వెళ్ళిన బాలమురళి వారందరి ముందరా గాత్రం వినిపించి బహుమతులూ, ప్రశంసలూ పొందడంతో అనేక స్థానిక అవకాశాలు లభిస్తూ ఉండేవి. బాలమురళీకృష్ణ తన వృత్తి జీవితాన్ని చాలా చిన్న వయసులో ప్రారంభించారు. సంగీతంలోని అన్ని విభాగాలలోను విస్తారమైన పాండిత్యము, మంత్రముగ్దులను చేసే గాత్రం, బాణీ సమకూర్పులో ప్రత్యేక శైలి అతన్ని సంగీత సామ్రాజ్యంలో అత్యున్నత శిఖరాలకు చేర్చింది. హిందుస్తానీ సంగీతంలోని సంగీత కారులతో కలిసి పని చేశారు. జుగల్ బందీ తరహా కచేరీల రూపకల్పనకి ఆద్యుడు. ఆ తరహా కచేరీ మొట్ట మొదట పండిట్ భీమ్ సేన్ జోషితో కలిసి, తర్వాత పండిట్ హరిప్రసాద్ చౌరాసియా, కిషోరీ అమోన్కర్, మొదలగు వారితో కూడా జుగల్ బందీ కచేరీలు చేశారు. ఈ కచేరీలు దేశంలో ప్రజాదరణ తీసుకు రావడమే కాక, సంగీతం ద్వారా దేశ సమైక్యతను పెంపొందించ డానికి దోహద పడ్డాయి. 1957 జనవరి 12న విడుదలైన వరలక్ష్మీ పిక్చర్స్ వారి సతీ సావిత్రి సినిమా ద్వారా ఆయన గాయకులుగా, సంగీత దర్శకులుగా చిత్రరంగానికి పరిచయమైనారు. తర్వాత ఆయన గాత్ర ధర్మానికి అనువైన చిత్రాల్లో సంగీత దర్శకులు ఆయన చేత పాడించారు. 1967లో రోజా రమణి ప్రహ్లాదుడిగా, ఎస్. వి. రంగారావు హిరణ్య కశిపుడిగా నటించిన భక్త ప్రహ్లాద చిత్రంలో నారదుడిగా నటించారు. అదే సినిమాలో అతను ఆది అనాదియు నీవే దేవా, నారద సన్నుత నారాయణా, వరమొసగే వనమాలి పాటలు కూడా పాడారు. అలాగే నర్తనశాల చిత్రంలో అతను పాడిన సలలిత రాగ సుధారస సారం, శ్రీరామాంజ నేయ యుద్ధంలో మేలుకో శ్రీరామా, ముత్యాల ముగ్గు సినిమాలో శ్రీరామ జయరామ, గుప్పెడు మనసు చిత్రంలో మౌనమె నీ బాస ఓ మూగ మనసా, మేఘ సందేశం చిత్రంలో పాడనా వాణి కల్యాణిగా మొదలైన పాటలు బహుళ ప్రజాదరణ పొందాయి. హంసగీతిలో ఆలపించిన గీతానికి 1975లో ఉత్తమ సినీ గాయకునిగా జాతీయ సినిమా పురస్కారాలు పొందారు. 1976లో ఉత్తమ నేపథ్య గాయకుడిగా మంగళంపల్లి జాతీయ అవార్డు అందుకున్నారు. కన్నడ సినిమా మధ్వాచార్యకు అందించిన సంగీతానికి గాను 1986లో ఉత్తమ సంగీత దర్శకునిగా, 1987లో ఉత్తమ సంగీత దర్శకుడిగాను జాతీయ అవార్డును సొంతం చేసుకున్నారు. 2001లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సంగీతంలో విశిష్ట పురస్కారం అందుకున్నారు. కర్నాటక సంగీత కారులలో పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అన్న 3 జాతీయ పురస్కారాలూ పొందిన ఏకైక వ్యక్తి బాలమురళీకృష్ణ. జాతీయ పురస్కారాలతో పాటు ఎన్నో విశ్వ విద్యాలయాల నంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. సినీ సంగీత దర్శకునిగా, సినీ గాయకునిగా జాతీయ అవార్డులు, సంగీత కళానిధి, గాన కౌస్తుభగాన, కళాభూషణ, గాన గంధర్వ, గాయక శిఖామణి, జ్ఞాన శిఖామణి, జ్ఞాన చక్రవర్తి, గాన పద్మం, నాథ జ్యోతి, సంగీత కళా సరస్వతి, నాథ మహర్షి, గంధర్వ గాన సామ్రాట్, జ్ఞాన సాగర తదితర లెక్కలేనన్ని బిరుదులు వరించాయి. ఆయన తన గాత్రంతోనే కాకుండా వయోలిన్, మృదంగంతోనూ ఖ్యాతి గడించారు. ఆయన అమెరికా, కెనడా, బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్స్, రష్యా, శ్రీలంక, మలేశియా, సింగపూర్, అనేక ఇతర దేశాలలో కచేరీలు చేశారు. తెలుగులోనే కాక సంస్కృతం, కన్నడం, తమిళం, హిందీ, బెంగాలీ, పంజాబీ భాషలలో కూడా పాటలు పాడారు. అనకాపల్లిలో చివరిసారిగా కచేరీ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా 25వేలకు పైగా కచేరీలు ఇచ్చిన గొప్ప గాయకుడు మంగళపల్లి బాలమురళీ కృష్ణ.

# త్యాగానికి ప్రతీక మొహర్రం

## హిందువులు, ముస్లిం సోదరులూ



సమిష్టిగా జరుపుకునే మొహర్రం ప్రత్యేకత సంతరించుకుంది. త్యాగానికి, మహోన్నత సనాతన సాంప్రదాయానికి, మత సామ రస్యానికి ప్రతీక మొహర్రం వేడుక. ధర్మసంస్థాపన లక్ష్యంగా, నమ్మిన సిద్ధాంతాల కోసం పలువురు ప్రాణాలర్పించిన మాసంమొహర్రం. ధర్మ సంస్థాపనార్థం హజ్రత్ ఇమామ్ హుస్సేన్, హసన్ లు తమ ప్రాణాలను అర్పించి 14 వందల సంవత్సరాలు గడిచినా అమరవీరుల త్యాగాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో స్మరిస్తూ, అమరుల త్యాగశీలతకు జోహార్లను అర్పించడం సత్సాంప్రదాయంగా ఆచరిస్తున్నారు. మొహర్రం మాసమంటే రక్తపు టేరులతో ఎర్రబారిన కర్బల మైదానం ముస్లిం సోదరుల కళ్లలో సజీవంగా సాక్షాత్కరిస్తుంది. ధర్మాధర్మాలకు జరిగిన సంఘర్షణ ఫలితమే కర్బల దుర్ఘటనగా ముస్లింలు భావిస్తారు. ఇస్లాం మత స్థాపకుడు ప్రవక్త మహమ్మద్ పరమపదించినఅనంతరం సమ సమాజ స్థాపన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో, సౌదీ అరేబియాలో తమ ప్రతినిధిని ఎన్నుకునే కార్యక్రమాన్ని చేపట్టారు. తదనుగుణంగా మదీనా రాజధానిగా గల రాజ్యానికి హజ్రత్ అబూబకర్ తొలి ఖలీఫాగా ఎన్నుకొనగా, అనంతరం హజ్రత్ ఉమర్, హజ్రత్ ఉస్మాన్ హజ్రత్ అలీలను ఖలీఫాగా ఎన్నుకున్నారు. వీరి పరిపాలన సమయంలో న్యాయం, ధర్మం నాలుగు పాదాలపైనడిచాయని చెపుతారు. ధార్మిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమానత్వం వెల్లి విరిసిందంటారు. ఐదవ ఖలీఫాగా ప్రజలు ఇమాం హుస్సేన్ తమ ప్రతినిధిగా ఎన్నుకోగా, సిరియా ప్రాంతానికి గవర్నరుగా ఉన్న హజ్రత్ మివాయా అధికార దాహంతో ఖలీఫా పదవిని ఆశించిపోటీపడగా, ఇరువర్గాల మధ్య యుద్ధానికి నాంది పలికింది. యుద్ధ పరిణా మాలను గ్రహించిన హుస్సేన్, రక్తపాత నివారణకై రణరంగం నుండి నిష్క్రమించి, ప్రజలు తమకు విశ్వాసంతో కట్టబెట్టిన అధికారాన్ని త్యాగం చేశారు. పదవీకాంక్షా లోలుడైన మివాయ తన కుమారునికి పట్టం కట్టాలని ప్రజలపై ఒత్తిడి తెచ్చిన స్థితిలో, ప్రాణభయంతో ప్రజలు మివాయ కొడుకు యజీద్ రాజుగా గుర్తిస్తారు. అయితే ఈ చర్యలు ప్రజాస్వామ్య వాదులకు మింగుడు పడలేదు. తత్ఫలితంగా ప్రజలు రాజుకు ఎదురు తిరిగి ఉద్యమిస్తారు. ఉద్యమ నాయకత్వ బాధ్యతలను హజ్రత్ హుస్సేన్ కి అప్పగిస్తారు. ఇస్లాం నిబంధనల ప్రకారం ఏసమస్య కైనా చర్చలు సంప్రదింపులే పరిష్కార మార్గాలు కావడం మూలంగా, హజ్రత్ హుస్సేన్ సిరియా రాజధాని కుఫాకు సంప్రదింపులకై బయలు దేరి వస్తుండగా, రాజు యజీద్ విషయాన్ని తెలుసుకుని హుస్సేన్ రాజధానికి వెళ్ళి చర్చలు జరిపితే తన అధికారానికి ముప్పు వాటిల్లక తప్పదని గ్రహించి, హుస్సేన్ ను అడ్డుకోవడానికి పెద్ద సైన్యాన్ని పంపుతాడు. మార్గ మధ్యలో కర్బల మైదానంలో యజీద్ సైన్యం ఎదురై హుస్సేన్ పరివారాన్ని అడ్డగిస్తారు. దీనితో ఇరువర్గాల మధ్య భీకర యుద్ధం జరుగుతుంది. హుస్సేన్ పరివారం శత్రు సైన్యాన్ని చీల్చి చెండాడినా, కొంతకాలం యుద్ధం జరిగాక చివరకు హుస్సేన్ ఒక్కడే మిగులగా, మొహర్రం మాసం లోని పదో తేదీ శుక్రవారం హిజ్రీ 60వ సంవత్సరం నాడు హుస్సేన్ హోరా హోరీగా పోరాడు తున్న సమయంలో, సూర్యుడు అస్తమించే సమయం కావడంతో, కొంత వ్యవధి కావాలని అనుమతి గైకొనగా, శత్రువులు అదే అదనుగా భావించి, నమాజ్లో భాగంగా సిజ్దా చేస్తుండగా బాణాలతో దారుణంగా హతమార్చి, తలను మొండెం నుంచి వేరు చేసి, చేతులు ఖండించి బాణాలకు, బరిసెలకు తగిలించుకుని నాట్య విన్యాసాలు చేశారు. అట్టిరోజును ఇస్లాం మతస్తులు త్యాగదినంగా పరిగణించి త్యాగ శీలతకు ప్రతీకగా పీర్ల దినాన్ని మొహర్రం పేరుతో జరుపు కుంటూ అమర వీరులను స్మరిస్తారు. మొహర్రంను హిందూ, ముస్లింలు సమైక్యంగా జరుపు కోవడం ఆనాదిగా సంప్రదాయంగా వస్తోంది. తెలుగు ప్రాంతాల్లో, మరీ ముఖ్యంగా నిజాం పాలిత ప్రాంతాల్లో మొహర్రం పండుగను ముస్లిములే కాక అన్ని వర్గాల ప్రజలూ జరుపుకోవడం వందలాది ఏళ్ళుగా సాగుతోంది. యాత్రా చరిత్ర కారుడు ఏనుగుల వీరాస్వామయ్య జూన్ 29, 1830న నిజాం పాలిత ప్రాంతాల్లో ప్రారంభమైన మొహర్రం పండుగను తాను రచించిన కాశీయాత్ర చరిత్రలో అభివర్ణించారు. మొహర్రం నెల పదవ రోజు యౌమీ ఆషూరా. ముహమ్మద్ ప్రవక్త మనుమడైన హుసేన్ ఇబ్న్ అలీ, కర్బలా యుద్ధంలో అమరుడైన రోజు. ముహర్రం నెలను, "షహీద్ " (అమర వీరుల ) నెలగా వర్ణిస్తూ, పండుగలా కాకుండా, వర్ధంతిలా జరుపు కుంటారు. షియా ఇస్లాంలో ఈ ముహర్రం నెల, "ఆషూరా", కర్బలా యుద్ధంలో మరణించిన వారి జ్ఞాపకార్థం, శోక దినాలుగా గడుపుతారు. షియాలు మాతమ్ (శోక ప్రకటన) జరుపుతారు. తెలంగాణలో పలుచోట్ల ఈ ముహర్రం పండుగను పీర్ల పండుగ అనే పేరుతో జరుపు కుంటారు. వారం రోజుల పాటు హిందూ, ముస్లిం సోదరులు కలిసి కట్టుగా పీర్లను పిల్లను నెలకొల్పి, చివరి రోజు వేలాదిమంది తోడురాగా వెళ్ళి పరి సమాప్తి గావిస్తారు. పీర్ల పండుగ సందర్భంగా సంతాన హీనులైన హిందూ స్త్రీలు మొక్కులు చెల్లించు కోవడం, పులుల ఇతర వేషాలతో విన్యాసాలు చేస్తూ, ఆడుతూ వారం డబ్బులు ప్రోగుచేసు కోవడం క్షేత్రం ఏటా అనుసరింప బడుతున్న సాంప్రదాయంగా మారింది.

హైదరాబాద్ పాతబస్తీలో షియా ముస్లింలు తమను తాము హింసించు కుంటూ విషాదం వ్యక్తం చేస్తూ వూరేగింపులో పాల్గొంటారు. బీబీకా అలావా నుంచి ప్రారంభమై ఈ వూరేగింపు అలీజా కోట్ల, చార్మినార్, గుల్జార్ హౌస్, మీరాలం మండీ, దారుల్ షిఫాల మీదుగా కొనసాగి చాదర్ ఘాట్ వద్ద ముగుస్తుంది. శిక్షణ ఇచ్చిన ఏనుగుపై ఈ ఊరేగింపు సాగుతుంది.

# కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిడిగూడెం గ్రామంలో "కమ్యూనిటీ కాంటాక్ట్" ప్రోగ్రాం





కాసిపేట జులై 5 (వుదయం విలేకరి) కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధి మామిడి గూడెం గ్రామంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శనివారం ఉదయం మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో మందమర్రి సర్కిల్ ఎస్ఐలు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని పాలు సూచనలు చేయడం జరిగిందని పోలీస్ అధికారులు తెలిపారు అలాగే వాహన పత్రాలు తనిఖీ చేయడం జరిగిందని వాహన పత్రాలు లేని, 3 బైక్ లను సిజ్ చేయడం జరిగింది అని తెలిపారు గ్రామంలో గుడుంబా అమ్ముతున్న ఒక వ్యక్తి వద్ద రెండున్నర లీటర్లు గుడుంబా స్వాధీన పరుచుకుని ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారికి అప్పజెప్పడం జరిగింది అని రెండు బెల్ట్ షాపులో లిక్కర్ ను స్వాధీనం చేసి కేసు నమోదు చేయడం జరిగింది అని పేర్కొన్నారు ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపి రవికుమార్ మాట్లాడుతూ.... నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , గ్రామలలో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఎవరైనా కొత్త వారు అద్దెకు వస్తే వారికి సంబందించిన పూర్తి సమాచారం తీసుకోవాలి అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఏవైనా సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్ లకు, వాట్సాప్ కాల్స్ కు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. యువత మత్తుపదార్థాలైన గంజాయి సేవించడం వల్ల నిర్వీర్యం అవుతుందని, ఎవరైన గుడుంబా తయారుచేసిన అమ్మిన వాళ్లపైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి , దేవపూర్ ఎస్సై, మందమరి ఎస్సై, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఫోర్స్ మందమర్రి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు

# జాతీయ ఆహార భద్రత పథకం క్రింద రాయితీపై కంది విత్తనాల పంపిణీ



కాసిపేట జులై 5 (వుదయం విలేకరి) కాసిపేట మండల కేంద్రంలోనీ ముత్యంపల్లి రైతు వేదిక లో శనివారం జాతీయ ఆహార భద్రతా పథకం క్రింద రాయితీ పై వచ్చిన కంది విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పప్పు దినుసుల పంటలను ప్రోత్సహించడానికి రైతులకు ఈ పథకం క్రింద రాయితీ పై విత్తనాలు పంపిణీ చేస్తున్నారని,ఈ విత్తనాలను రైతులు సాగు చేసి విత్తనాన్ని ఉత్పత్తి చేసి మరల రైతులు వాడుకోవాలి, అని అన్నారు అదేవిధంగా పత్తి వేసే ప్రతి రైతు కంది పంట ను అంతర పంటగా సాగు చేయాలని, కంది సాగు చేయడం వలన నేల గుళ్ళ బారడమే కాకుండా అధికంగా ఆకు రాలే గుణం ఉండి నేలలో సేంద్రీయ కర్బనాన్ని పెంచుతుంది అని తెలిపారు, అలాగే నేల లో నత్రజని పోషకాన్ని పెంచే గుణాన్ని కలిగి ఉంటుంది అని రైతులకు సూచించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో చైర్మన్ నీల రామచందర్, ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య, వ్యవసాయ అధికారి ప్రభాకర్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీధర్, ప్రతిభ, ఆత్మ మెంబర్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్న ప్రదీప్, రైతులు పాల్గొన్నారు

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



నాగర్ కర్నూల్ జూలై 05 (వుదయం ప్రతినిధి) జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్) గోడౌన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, %ౌా%. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి నెలా ఈవీఎం గోడౌన్ తనిఖీ చేయాల్సిన నిబంధన ఉందని తెలిపారు. ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం తనిఖీలను కచ్చితంగా అమలు చేస్తున్నారని చెప్పారు. ఈవీఎంల భద్రతకు ఎన్నికల ప్రక్రియలో అత్యంత ప్రాధాన్యత ఉన్నదని కలెక్టర్ పేర్కొన్నారు. అందువల్ల ప్రతి నెలా నిర్దేశిత తేదీకి ఈవీఎం గోడౌన్‌ను పరిశీలిస్తూ భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తున్నామని తెలిపారు. ఈ తనిఖీలో కలెక్టర్ ఈవీఎంల నిల్వ పరిస్థితులు, గోడౌన్‌లో ఏర్పాటు చేసిన భద్రతా వ్యవస్థలను స్వయంగా పరిశీలించారు. గోడౌన్‌లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల పనితీరు, గోడౌన్‌లో ఉన్న సీల్స్ (ముద్రలు) వివరాలు, అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిరోధించేందుకు తీసుకున్న చర్యలు తదితర అంశాలను తెలుసుకొన్నారు. భవిష్యత్‌లో కూడా భద్రతకు ఏ మాత్రం లోటు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరిండెంట్ రవికుమార్, బాలకృష్ణ, ఎండి హుస్సేన్, రామకృష్ణ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

# పరిశ్రమలను తనిఖీ చేయడానికి ప్రభుత్వ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ టీం ను ఏర్పాటు చేయాలి



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు / కార్మికుల భద్రతను గాలొకొదిలేసే కంపెనీల పై కఠిన చర్యలు తీసుకోవాలి పాశమైలారం సిగాచి కంపెనీ ఘటనలు భవిష్యత్ లో పునరావృతం కాకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలి ఉమ్మడి మెదక్ జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ మాట్లాడుతూ పరిశ్రమలను తనిఖీ చేయడానికి ప్రభుత్వ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ టీం ను ఏర్పాటు చేయాలని మరియుకార్మికుల భద్రతను గాలొకొదిలేసే కంపెనీల పై కఠిన చర్యలు తీసుకొనిపాశమైలారం సిగాచి కంపెనీ ఘటనలు భవిష్యత్ లో పునరావృతం కాకుండా ప్రభుత్వం తగుజాగ్రత్తలు తీసుకోవాలని మెట్టుశ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యం కారణంగానే సిగాచి ఘటన జరిగిందని రాష్ట్ర చరిత్రలో అతి పెద్ద ప్రమాదంగా జరిగిందని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది సంబధిత శాఖల అధికారులు పరిశ్రమలను తనిఖీ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని అందుకే కంపెనీల యజమాన్యాలు ఇష్టారీతిన వ్యవహరిస్తూ కార్మికుల ప్రాణాలు తీస్తున్నారని భద్రతా ప్రమాణాలు పాటించకుండా నిబంధనలను తుంగలొతొక్కుత్తున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారుబొల్లారం పాశమైలారం పారిశ్రామిక వాడల్లో నిరంతరం ప్రమాదాలు జరుతున్నా భాద్యులైన కంపెనీ యజమానుల పై సంబధిత శాఖల అధికారుల పై చర్యలు తీసుకోకపోవడం భాధాకరమని మెట్టుశ్రీధర్ పేర్కొన్నారుకంపెనీల చట్టాలను కార్మిక చట్టాలను పర్యావరణ చట్టాలేవి కూడా అమలు కలవడం లేదని అతి పెద్ద పారిశ్రామిక వాడలైన బొల్లారం పాశమైలారం ప్రాంతాల్లో కార్మికుల కోసం అత్యవసర పరిస్థితుల్లో తరలించడానికి అంబులెన్సులను మరియు హాస్పిటల్ తో పాటు అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని మెట్టుశ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది ఈ ఘటన ప్రభుత్వాన్ని మెల్కొలిపే అంశమని ఇప్పటికైనా ప్రభుత్వం తగుచర్యలు తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలని సిగాచి ప్రమాదంలో మరణించిన భాధితులకు క్షతగాత్రులకు పూర్తి సహాయం త్వరితగతిన అందేవిధంగా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని మెట్టుశ్రీధర్ కోరడం జరిగింది

# కాప్రేడ్ యాదగిరి యుగేందర్ కు విప్లవ జోహార్లు

**6నుండి 13వరకు సంతాప సభలను నిర్వహించండి**

**ఇడంపాక శ్రీశైలం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యులు**



కొత్తగూడ జులై 05 (వుదయం ప్రతినిధి): శనివారం స్థానిక సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో అమరుడు కామ్రేడ్ యుగేందర్ చిత్రపటానికి నివాళులర్పిస్తూ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ నాయకులు, అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ యాదగిరి యుగంధర్ తన చిన్న వయసు నుంచే విప్లవ కమ్యూనిస్టు పార్టీలకు ఆకర్షితుడై పిడిత తాడిత ప్రజల విముక్తి కోసం అనేక ప్రజా ఉద్యమంలో పాల్గొని ముఖ్యంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో క్రియాశీలకమైన పాత్రను పోషించి తీవ్రమైన నిర్బంధాన్ని జైలు జీవితాన్ని అనుభవించి తాను చివరి శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం కొనసాగుతున్న గోదావరి ప్రతిఘటన పోరాటంలో పనిచేస్తూ తేదీ :3/7/2025 రోజున బ్రెయిన్ స్ట్రోక్ తో అమరత్వం చెందడం జరిగింది.కామ్రేడ్ యుగంధర్ అమరత్వం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మరియు అఖిల భారత రైతు కూలీ సంఘం కొత్తగూడ ప్రాంత ఉద్యమానికి తీరని లోటు కామ్రేడ్ యుగంధర్ అమరత్వం పట్ల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూర్ డివిజన్ కమిటీ వినమ్రంగ విప్లవ జోహార్లు అర్పిస్తుంది.కామ్రేడ్ యుగంధర్ సంతాప సూచికంగా 6 నుండి 13 వరకు వారం రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ నాయకులు పసునూరి రాజమల్లు, బూర్కా బుచ్చి రాములు,తాళ్ల పెల్లి ప్రభాకర్, జక్కుల సమ్మయ్య, ఐ లబోయిన నరేష్, తోలెం నిర్మల పాల్గొన్నారు.

# కాసిపేట పీహెచ్‌సీ లో దుర్భరమైన పరిస్థితి ,జనారోగ్యాన్ని కాపాడాల్సిన చోటే అనారోగ్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారిందన్న బీజేపీ కాసిపేట మండల అధ్యక్షుడు సుర%శీ% సంపత్ కుమార్



కాసిపేట జులై 5 (వుదయం విలేకరి) : మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రంలో గల పీహెచ్‌సీ లో దుర్భరమైన పరిస్థితి నెలొకందని ,జనారోగ్యాన్ని కాపాడాల్సిన చోటే ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని బీజేపీ కాసిపేట మండల అధ్యక్షుడు సుర%శీ% సంపత్ కుమార్ ఆరోపించారు.వర్షాకాలం రావడంతో గ్రామీణ ప్రాంతాల్లో జ్వరాలు, వైరల్ ఇన్ఫెక్షన్లు, డెంగ్యూ వంటి వ్యాధులు విజృంభిస్తున్న వేళ, ప్రజలకు అత్యవసర వైద్యసేవలు అందించాల్సిన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు తమ ప్రాథమిక బాధ్యతను నిర్వర్తించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి. అని అన్నారు కాసిపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) పరిస్థితి చూస్తేం అది హాస్పిటల్ కాక, ఆపత్కాలంలో ఉన్న ప్రమాదకర ప్రాంతంలా అనిపిస్తోంది అని ఆరోపించారు ఆసుపత్రి అనగానే శుభ్రత, నిస్సారత, భద్రత గుర్తుకు రావాలి. కానీ ఇక్కడ మాత్రం దానికి పూర్తిగా విరుద్ధంగా దృశ్యం కనిపిస్తోంది అని ఆసుపత్రి ప్రాంగణం మురికి నీరు, చెత్తచెదారాలతో నిండిపోయి దోమలు, పాములు స్వేచ్ఛగా తిరిగే స్థితికి చేరింది అని అన్నారు గడ్డిని ఎప్పుడైనా తొలిగించారా అన్న అనుమానం కలిగించేలా పొలాలను తలపించే స్థితిలో ఉంది అని పేర్కొన్నారుప్రమాదకరమైన పరిసరాలు రోగులకు ప్రమాదమే..! టాయిలెట్లు పూర్తిగా ఉపయోగానికి మాలినంగా మారడం, బెడ్లు కూడా శుభ్రత లేకుండా ఉండటం, వాడిన మందులు అక్కడికక్కడే పడేసి ఉండటం, పరిశుభ్రతా కార్మికులు కనిపించకపోవడం వంటి దృశ్యాలు అక్కడ సాధారణంగా మారిపోయాయి అని ఆరోపించారు రోగులు ఒక్క వైద్యంపై ఆధారపడేందుకు ఆసుపత్రికి వచ్చి ఇంకొక వ్యాధి చేతిలో పడే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారుప్రజలు, "ఇది హాస్పిటలేనా లేక వ్యాధుల పెనుగుల్లా?" అని ప్రశ్నిస్తున్నారు అని కొన్ని రోజులుగా క్లీనింగ్ పనులు పూర్తిగా నిలిచిపోయినట్టు తెలిపారు పైగా వైద్యులు హాజరు లేని పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు ఔషధాల కొరత, వైద్యుల గైర్హాజరీ...ఆసుపత్రిలో దాదాపు అవసరమైన మందులు లేనిపోనివిగా ఉండగా, విధుల్లో ఉండాల్సిన మెడికల్ ఆఫీసర్ అప్పుడప్పుడు మాత్రమే డ్యూటీకి వస్తున్నట్టు సమాచారం ఉంది అని. దీంతో రోగులు గంటల తరబడి క్యూలలో నిలబడాల్సి వస్తోంది అని అన్నారు అత్యవసర వైద్యం కోసం వచ్చిన వారు కూడా నిరుత్సాహంతో వెనుదిరుగుతున్నారు

ఆగ్రహం వ్యక్తం చేశారు ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి ప్రమాదకరంగా మారిన పీహెచ్‌సీ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, ఆసుపత్రి ఆవరణంలోని చెత్తను తొలగించాలి, గడ్డి కత్తిరించాలి, పరిశుభ్రతా చర్యలు ముమ్మరం చేయాలి అని. సంబంధిత అధికారులు, మండల అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దాలి అని డిమాండ్ చేశారు

## బాధితులను పరామర్శించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే

ఆసిఫాబాద్, జూలై 05వుదయం ప్రతినిధి):కరీంనగర్ అఖిర్ హాస్పిటల్‌లో రెబ్బెనకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు మన్యం పద్మ కుమారుడు కిరణ్‌ను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి శనివారం పరామర్శించారు. రెండు రోజుల క్రితం బైక్ నుంచి పడిపోవడంతో కిరణ్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. అలాగే, గత కొన్ని రోజులుగా అదే హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రెబ్బెనకు చెందిన సచిన్ జైస్వాల్ కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే పరామర్శించారు.

## దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర



అశ్వరావుపేట, జూలై 05వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట మండలం కేంద్రంలో ఆలపాటి రాము, మామయ్య, శరణు కోదండ రామయ్య, దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకర్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు, మరియు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు ,మాజీ జెడ్పిటిసి అంకిత మల్లికార్జున రావు , మురహరి రాంబాబు , కాసాని చంద్రమోహన్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

చెన్నూరు, జూలై 05వుదయం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించడంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని డీఈఓ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇచ్చోడ మండలం కామగిరి ప్రభుత్వ పాఠశాలకు నిమ్మల సుధాకర్ రెడ్డి, నక్కల సంతోష్ రెడ్డి విరాళంగా అందజేసిన బ్యాగులు, పెన్నులను డీఈఓ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలతో పోటీ పడేలా ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేస్తుందన్నారు. ఏంఈఓ బిక్కు సింగ్, హెచ్ఎం శ్రీధర్, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎప్పుడు ఎక్కడ చర్చ పెట్టినా మేము సిద్ధం

సిరిసిల్ల, జూలై 05వుదయం ప్రతినిధి):రాష్ట్రంలో రైతు సంక్షేమంపై ఎప్పుడైనా.. ఎక్కడైనా చర్చకు తాము సిద్ధమని సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్ విసిరారు. 72 గంటలు సమయం ఇస్తున్నామని, ప్రిపేరై చర్చకు రాలని అన్నారు. లేకుంటే చర్చకు వచ్చి బేసిన్లు, బెండకాయలు అంటే ఇజ్జత్ పోతదని ఎద్దేవా చేశారు. 8వ తేదీ ఉదయం 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌కి తాము చర్చకు వస్తామని, రేవంత్ రెడ్డి చర్చకు సిద్ధమా? అని ప్రశ్నించారు.

## ఒంటరి మహిళకు కుట్టు మిషన్ అందజేత

రామగుండం, జూలై 05వుదయం ప్రతినిధి): శనివారం రామడుగు మండలంలోని వన్నారం గ్రామానికి చెందిన నిరుపేద ఒంటరి మహిళ గజ్జల లక్ష్మికి హెూప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ తరఫున ఉచిత కుట్టు మిషన్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో చింతల శ్రీనివాస్ రెడ్డి, సుధ గోని రాజు, హరీష్, పెంటి రాజమౌళి, చిట్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. భర్తను కోల్పోయిన లక్ష్మి, తన కూతురికి బ్రెయిన్ సర్జరీ అయ్యిందని, ఈ సమయంలో అండగా నిలిచిన ఫౌండేషన్ అధ్యక్షురాలు హిమజకు కృతజ్ఞతలు తెలిపారు.

## దొంగిలించిన వస్తువులు లభ్యం

మంచిర్యాల, జూలై 05వుదయం ప్రతినిధి): బెల్లంపల్లి మండలంలో తాళ్ల గురిజాల రైతు వేదికలో దొంగిలించబడిన వస్తువులను తిరిగి వేదిక ముందు శనివారం గుర్తు తెలియని వ్యక్తులు ఉంచారు. గురువారం రాత్రి దొంగతనం జరగగా బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దీన్, ఎస్సై రమేష్ దర్యా చేశారు. మూడు లక్షల విలువైన వీడియో కాన్ఫరెన్స్ వస్తువులు, సౌండ్ బాక్స్ లు అక్కడ ఉంచి వెళ్లారు.

## వర్షానికి ఇల్లు కూలి వ్యక్తికి గాయాలు

సిర్పూర్, జూలై 05వుదయం ప్రతినిధి): సిర్పూర్ (టి) మండల కేంద్రంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రాత్రి చిలువేరు నాన్నయ్యకు చెందిన పెంకుటిల్లు కూలిపోయింది. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న వ్యక్తికి గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# జీవ వైవిధ్యానికి రక్ష హరితహారం



కాసిపేట జులై 5 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని ధర్మ రావు పేట గ్రామపంచాయతీ పరిధి హరిత హారం కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొని వారితో పాటు మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో హరితహారం లో మొక్కలు పెంచడం ద్వారా పచ్చదనాన్ని, అటవీ విస్తీర్ణాన్ని పెంచడం నేల నీటి సంరక్షణ చెట్లు నేల కోతను. , నీటిని నిలుపుకునే సామర్థ్యాన్ని పెంచి, భూగర్భ జలాలను వృద్ధి చేసి. పచ్చని చెట్ల వల్ల వివిధ రకాల వృక్ష, జంతు జాతులకు ఆవాసం కల్పించిన వారు అవుతామని ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు . ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ రాజమౌళి సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి తిరుపతిరెడ్డి ధర్మరావుపేట విలేజ్ ప్రెసిడెంట్ పవయ్య పంచాయతీ సెక్రెటరీ సిబ్బంది పాల్గొన్నారు

# సర్కారీ పాఠశాల నుంచి కలెక్టరేట్ వరకు,

- ప్రభుత్వ ఉపాధ్యాయుడి కృషివల్లే నేను ఐఏఎస్ అయ్యాను,
- విద్యతోనే విజయానికి మార్గం,
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ,
- గొప్పవారందరూ ఉపాధ్యాయుల చెంతే తొలి అడుగు,
- విద్యా అభ్యున్నతిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి,
- SSC పూర్తిచేసిన ప్రతి విద్యార్థి ఇంటర్మీడియట్‌లో చేరేలా చర్యలు,
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ జూలై 05(వుదయం ప్రతినిధి)జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాల సమగ్రాభివృద్ధి దిశగా కట్టుదిట్టమైన కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, విద్యా అధికారులు, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.
శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశం మందిరం లో మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్స్ ప్రిన్సిపల్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులతో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన భోజనం, గుణాత్మక విద్య, విద్యా ప్రమాణాల పెంపు,ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండే తీసుకోవలసిన అంశాల వారిగా డిఇఓ రమేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ....... విద్య అన్నింటి కంటే శక్తి వంతమైనది, గొప్పది, చాలా ముఖ్యమైనది.ఎంత ఎత్తుకు ఎదిగినా ఉపాధ్యాయులను మరువరు. తల్లిదండ్రుల వద్ద కన్నా విద్యార్థులు ఉపాధ్యాయుల వద్దే ఎకువ సమయం గడుపుతున్నారని, సమాజం అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయ వృత్తిపై ఆధారపడింది" అని అందుకు నిదర్శనమే స్వయంగా నేనే అని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చెప్పారు.
నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నాను పాఠశాలకు సరిగా వెళ్లే వాడిని కాదని ఒక ఉపాధ్యాయుడి కృషి చేయడం వల్లనే పాఠశాలకు క్రమంగా వెళ్లడం వల్లనే నేను ఇప్పుడు ఐఏఎస్ అధికారిగా అయ్యానని ఉపాధ్యాయుడిని నేను జీవితంలో ఇప్పటికీ మర్చిపోనని, ఉపాధ్యాయులందరూ ఆ విధంగా విద్యార్థుల అభ్యున్నతికి బాటలు వేసేలా నాణ్యమైన విద్యను అందించాలని కలెక్టర్, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేలా ప్రభుత్వ పాఠశాలలు ఉపాధ్యాయులు ఆ విధమైన కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. ప్రతి పాఠశాలలో పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ లో నమోదు అయ్యేలా చూడాలని, అందుకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రతి పాఠశాలలో ఉండాలని కలెక్టర్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.
నాగర్ కర్నూల్ జిల్లాలో గత సంవత్సరం 10,507 మంది విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో ప్రసాదించిన విద్యార్థులందరూ ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించేలా తప్పని సరిగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. బడిబాట ద్వారా జిల్లాలో నూతనంగా నమోదుకు గుర్తించిన 12,912 మంచి విద్యార్థులను తప్పనిసరిగా సోమవారం నాటికి యుడైయిస్ లో వారి పేర్లు నమోదు చేయాలని ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 23 పాఠశాలలను 5 సంవత్సరాల తర్వాత పునః ప్రారంభం చేయడం జరిగిందని,23 పాఠశాలలను కొనసాగించి, విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని, జిల్లాలో ఉన్న 60 విద్యార్థులు నమోదు లేని పాఠశాలలను కూడా విద్యార్థులతో ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలా చూడాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సమగ్రాభివృద్ధి చెందే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వాటర్ సౌకర్యం, కిచెన్ గార్డెన్, కిటికీలకు మెష్, ఫ్యాన్, లైట్లు మొదలగు కనీస సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని పాఠశాలల్లో బాలికలకు తప్పనిసరిగా టాయిలెట్లు ఉండే విధంగా చర్య లు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలకు రెగ్యులర్‌గా గైర్హాజరయ్యే విద్యార్థుల ఇంటికి ఉపాధ్యాయులు వెళ్లి కారణాలు తెలుసు కోవాలని, పాఠశాలలకు పిల్లలను పంపేలా తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేయాలని అన్నారు. వంద శాతం హాజరు ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి బహుమతులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. స్థానికంగా ఉన్న ప్రముఖ వ్యక్తులతో పిల్లలను ప్రోత్సహించేలా తరగతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.
జిల్లాలోని ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు చెడు మార్గాల వైపు మరలకుండా జాగ్రత్త వహించాలని, వారి కుటుంబంలో, సమాజంలో ఉండే దుష్ప్రభావం విద్యార్థులపై పడకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని పాఠశాలల్లో క్రీడాపోటీలు నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే గ్రౌండ్, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఇతర సౌకర్యాలు అందరికీ తెలిసేలా చేయాలన్నారు. పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలు, నీటిపారుదల ప్రాజెక్టులు, మొదలగు విజ్ఞాన పర్యటనలు నిర్వహిం చేందుకు ప్రణాళికలు రూపొందిస్తే దానికి అవసరమైన సంపూర్ణ సహా యసహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో కనీస విద్యాప్రమాణాలు అందించే దిశ గా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమం మంచి ఫలితాలు అందిస్తోందని, జిల్లాలోని ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రమాణాలు మెరుగుపరిచేందుకు మరింత విస్తృతంగా కృషి చేయాలని సూచించారు. వెనకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి పాఠ్యాంశాలు, తెలుగు, ఆంగ్లంలో చదవడం, రాయడం, బేసిక్స్, గణితం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి బెస్ట్ టీఎల్ఎం ద్వారా బోధించాలని అన్నారు. తరగతి గదిలో వెనకబడిన ప్రతి విద్యార్థిని ఉపాధ్యాయులు ప్రత్యేకంగా గమనించాలని, సదరు విద్యార్థి ఏ విభాగంలో వెనుకబడి ఉన్నారు, దానిని అధిగమిం చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టిసారించాలని, విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని, ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలకు హాజరై విద్యార్థులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో చదవడం, రాయడంలో ఇబ్బందులు ఉన్న విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన శిక్షణ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు వెనుకబడి ఉన్న పాఠ్యాంశాలపై లెర్నింగ్ వీడియోలను ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు అందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి,సకాలంలో తరగతులు పూర్తి చేయాలన్నారు. ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, నోడల్ అధికారి కురుమయ్య, జిల్లా విద్యా శాఖ సెక్టోరియాల్ అధికారులు నూరుద్దీన్, శోభారాణి, మురళీధర్ రెడ్డి, నరసింహులు, పర్యవేక్షకులు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి



దమ్మపేట,జూలై 05వుదయం ప్రతినిధి): దమ్మపేట మండల కేంద్రంలో గల వాసవి భవన్ నందు ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ గ్రేటర్ దమ్మపేట ఆధ్వర్యంలో కొనేజేటి రోశయ్య జయంతి సందర్భంగా రోశయ్య చిత్ర పటనికి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, మరియు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అత్తులూరి వెంకట రామారావు, మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే అంచలంచలుగా ఎదిగి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మరియు తమిళనాడు కర్ణాటక గవర్నర్ పదవులు నిర్వహించిన వ్యక్తి కొణిజేటి రోశయ్య అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దే అన్నారు ఈ కార్యక్రమంలో, వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షులు మండవల్లి సురేష్ సభ్యులు, అత్తులూరి సతీష్ దొడ్డా వినోద్ కుమార్, దార నాగేశ్వరరావు, పరిటాల రాము, పసుమర్తి సాయిరాం, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కాల్వల నిర్మాణ పనులు నిలిపివేయండి



జయశంకర్ భూపాలపల్లి జులై 05(వుదయం ప్రతినిధి) చిన్న కాలేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా నిర్మాణ పనులు చేపట్టే కాల్వల నిర్మాణ పనులు నిలిపివేయాలని మహాదేవపూర్ గ్రామ రైతులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కోరినట్లు రైతులు పేర్కొన్నారు శనివారం మంథని నియోజకవర్గంలో పర్యటించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును మహాదేవపూర్ గ్రామ రైతులు కలిసి మహాదేవపూర్, కొత్తపేట, బ్రాహ్మణపల్లి, ఏడపల్లి, గ్రామాల శివారులోని పంట చేనులలో ఇరువైపులా, గుండా చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కు సంభందించిన కాల్వల నిర్మాణం పనులు నిలిపివేయాలని వేడుకున్నట్లు రైతులు తెలిపారు చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంతో మంథని నియోజకవర్గంలో మహోజ్వలమైన ఘట్టం ఆవిష్కృతమైందని. ఈ ప్రాంత రైతులుగా మీరు చేసిన కృషిని,మీ కార్య దీక్షతను,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరును అభినందిస్తున్నామని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో నీటిపారుదల సౌకర్యం సరిగ్గా లేని వేల ఎకరాల పంట భూములకు సాగునీరు అందుబాటులో ఉండి వ్యవసాయ రంగం లాభసాటిగా మారునుందని అన్నారు మహాదేవపూర్ లో మేలురకమైన నల్లరేగడి నెలలకు తక్కువ లోతుల్లో భూగర్భ జలాలు లభించుట వలన ప్రతి ఎకరాకు బోరు బావుల ద్వారా డ్రిప్ పద్ధతిలో ఎరువుతో కలిపి నీరు అందించుట వలన వాణిజ్య వ్యవసాయం కొనసాగుతుందని మొదట్లో ఆంధ్ర వాళ్లు వర్జీనియా రకపు పొగాకు పంట పండించేవాళ్లు.నేడు మిరప పంట జీవనాధార వృత్తిగా కొనసాగుతూ గ్రామంలోని 90% ప్రజలకు ఉపాధి కల్పిస్తుందని.మిరప పంటలో దాదాపు 9నెలలు కూలీలకు పని కలిగి ఉపాధి లభిస్తుందని కోతల సమయంలో ఇరుగు పొరుగు గ్రామాల వారికే కాక పక్క రాష్ట్రాల నుండి కూలీ పనుల కోసం వచ్చి గోదావరి పొడవునా వలసలు ఏర్పాటు చేసుకుంటారని కాలువల వల్ల రైతు వ్యవసాయ కమతాలు చిన్నాభిన్నం అవ్వడమే కాకుండా,ఆధునిక వ్యవసాయం చేయడానికి,వాణిజ్య వ్యవసాయ చేయడానికి అనుకూలంగా ఉండవని మహాదేవపూర్, ఎడపల్లి, కొత్తపేట, బ్రాహ్మణపల్లి, శివారులలోని పంట చెన్ల గుండా కాలువల తవ్వకం నిలిపివేసి,వ్యవసాయాన్ని,రైతాంగాన్ని ప్రోత్సహించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కోరినట్లు రైతులు తెలిపారు

## నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు ఉద్యమించాలి

భద్రాచలం, జూలై 05వుదయం ప్రతినిధి):పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్లు తెచ్చారని సీపీఎం జాతీయ నేత తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాసంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ విస్తృత సమావేశంలో మాట్లాడారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్నివర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. భారతదేశానికే ప్రమాదకరంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు ఉద్యమించాలన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ఆలేరు, జూలై 05వుదయం ప్రతినిధి):యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన బి.రాజుయాదవ్ (35) తనకున్న ఎకరం పొలంలో వరి సాగు చేస్తున్నాడు. గత రెండు సీజన్ల నుండి పంట ఎండిపోవడంతో రూ.2 లక్షలు అప్పు తెచ్చి బోరు వేసుకున్నాడు. అప్పు తెచ్చి వేసిన బోరు కూడా వృథా అవ్వడంతో, అప్పు తీర్చలేనని మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నాడు.

## సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్ సీబీఎస్ఈ లో తెలంగాణ వంట రుచుల ప్రదర్శన



కరీంనగర్ 05 (వుదయం ప్రతినిధి): కరీంనగర్ లోని రేకుర్తి సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్ లో తెలంగాణ వంట రుచులను తెలియజేయడానికై విద్యార్థులు పలు రకాల వంటకాలు తీసుకొచ్చి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ యొక్క ప్రాముఖ్యతను కళ్లకు కట్టేట్లుగా వంటలు ఘుమఘుమలాడాయని ఇందుకు సహకరించినటువంటి తల్లిదండ్రులను, ఎంతో అద్భుతంగా ప్రదర్శన చేస్తూ వివరించినటువంటి విద్యార్థులను మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

జుక్కల్, జూలై 05వుదయం ప్రతినిధి):000000000 కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం కందర్ పల్లి గ్రామ పరిధిలో మున్సిపాలిటీ కమిషనర్ ఖాయూమ్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను శనివారం పరిశీలించారు. ఆయనతో పాటు మాజీ సొసైటీ వైస్ చైర్మన్ శేట్కర్ సంజీవ్ పటేల్, గ్రామ దేవాలయ ఉపాధ్యక్షులు కూర్మ నాగ్ నాథ్, భీమ్రావు పటేల్, నషీర్ మియా, మాజీ ఉపసర్పంచ్ పండరి, ఫరీద్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కేజ్వీల్ కిందపడి రైతు మృతి

బాన్సువాడ, జూలై 05వుదయం ప్రతినిధి): నిజామాబాద్ జిల్లా డొంకేశ్వర్ మండలం తొండాకూర్లో సాయంత్రం విషాద ఘటన జరిగింది. పొలం పనులు చేస్తుండగా నరేశ్ (35) నడుపుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి ఎలక్ట్రిక్ పోల్ ను ఢీకొట్టింది. ఈ సమయంలో తప్పించుకునే క్రమంలో కేజ్వీల్ కింద పడి నరేశ్ అక్కడికక్కడే మృతిచెందాడు.

## సున్నం చెరువులో కూల్చివేతలు.. హైడ్రాకు కోర్టు ఆదేశాలు

జూబ్లీహిల్స్, జులై 5(ఎ.ఎం.ఎస్): మాదాపూర్‌లోని సున్నం చెరువు వద్ద అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైకోర్టు సీరియస్ అయింది. అక్రమ నిర్మాణాలు కూల్చడానికి కూడా ఒక పద్ధతి ఉంటుందని, ఎన్నిసార్లు చెప్పినా తీరు మారదా? అంటూ హైడ్రాపై ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధితులు హైకోర్టును ఆశ్రయించడంతో విచారణ చేపట్టింది. సున్నం చెరువు పునరుద్ధరణకు అనుమతి కోరుతూ హైకోర్టుకు దరఖాస్తు చేయాలని, అప్పటివరకు ఎలాంటి కూల్చివేతలు చేపట్టొద్దని ఆదేశాలు జారీ చేసింది.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

ఉప్పల్, జూలై 05వుదయం ప్రతినిధి): దేశ సామాజిక న్యాయం సాధనకు గొప్ప కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం హబ్సి గూడ చౌరస్తాలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రావు విగ్రహా ఆవిష్కరణలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీస్ అధినేత మంద కృష్ణ మాదిగతో కలిసి పాల్గొనడం జరిగింది. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది అని ఎమ్మెల్యే అన్నారు.

## అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా పౌర జూలై 05వుదయం ప్రతినిధి): ప్రభుత్వ శాఖల అధికారులు ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలను కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయా కార్యాలయాల రిజిస్టర్లు, రికార్డులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది హాజరు పట్టికలు, ఆయా కార్యాలయాల పరిధిలో కొనసాగుతున్న పనుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు పనిచేస్తాయని, ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు ప్రజలకు చేరువలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. అధికారులు, ఉద్యోగులు, ఇబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, వివిధ సమస్యలపై కార్యాలయాలకు వచ్చే ప్రజలకు జవాబుదారీగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ప్రభుత్వ ఆస్పత్రిని అకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరిష్.

వంద పడకల ఆసుపత్రి పనులు త్వరితగతిన పూర్తి చేయాలంటూ అధికారులకు సూచన.



పరకాల జులై 5 (వుదయం ప్రతినిధి): హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శభరీష్ పరకాల ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని వైద్య సేవలు, సౌకర్యాలను పరిశీలించి, రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో పేషెంట్స్, అటెండెట్స్ కు ఇస్తున్న ఆహార మెనూను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలోని వివిధ రకాల వైద్య పరికరాలను పరిశీలించారు. ఎక్స్రే మిషన్ సరిగా పనిచేయడం లేదని వైద్య సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. ఈ విషయమై కలక్టర్ మాట్లాడుతూ.. ప్రయివేటు కంపెనీ వద్ద రిపేర్ చేయించాలని, అందుకు సంబంధించిన మెయింటెనెన్స్ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. 30 పడకల సివిల్ ఆస్పత్రి స్థాయి నుంచి నుంచి ఏరియా ఆస్పత్రిగా అప్డేట్ అయినందున ఓపి సహా తదితర రికార్డ్స్ ఆన్లైన్ ప్రక్రియ ద్వారా నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కొన్ని రికార్డ్స్ నిర్వహణ సరిగా లేకపోవడం పట్ల వైద్య సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రికి సంబంధించిన పలు సమస్యలను సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా.. పరిష్కారానికి కృషి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.
పరకాల వంద పడకల ఆస్పత్రి భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి%
%నూతనంగా నిర్మిస్తున్న ఏరియా ఆస్పత్రి భవన నిర్మాణాన్ని సందర్శించి నిర్మాణ పనుల పురోగతిపై కాంట్రాక్టర్ ప్రేమ్, డిఇ రాజశేఖర్ లను అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలంటూ కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. రెండు మూడు నెలల్లో పనులు పూర్తి చేయాలంటూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పరకాల ఆర్డిఓ డాక్టర్ కే నారాయణ, తహశీల్దార్ తోట విజయలక్ష్మి, ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, ఏరియా ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ బాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు పాల్పడుతున్న యువత.

- చాకచక్యంగా 19 లక్షల 20 వేల విలువగల వస్తువులు పట్టుకున్న నర్సంపేట పోలీస్.
- అభినందించిన ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ ఐపీఎస్.








నర్సంపేట జూలై 05(వుదయం ప్రతినిధి): నర్సంపేట డివిజన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా ని నర్సంపేట పోలీసులు వారిని గుర్తించి చాకచక్యంగా పట్టుకున్నారు. ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ ఐపీఎస్ నర్సంపేట పోలీసు లను ని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుల్లూరు రాజేష్, వర్రెంకి అక్షయ్ కుమార్, జెట్టి అక్షయ్, నీరు పెల్లి సాయిరాం (బన్నీ), మాంకాల ఉదయ్, అలువాల విపిన్, ఎండి సుభాని వీరంతా ఒక గ్రూపుగా ఏర్పడి జల్సాలకు అలవాటు పడి చేసే పనిలో సంపాదన సరిపోక ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆశతో రాత్రి సమయంలో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకుని వీరందరూ కలిసి రాజేష్ ఆటో, ఎఫ్ జెడ్ మోటార్ సైకిల్, విపన్ యొక్క స్కూటీ బండి పై పగటివేల లో తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇండ్లను గుర్తించి రాత్రి సమయంలో అట్టి ఇండ్ల పరిసర ప్రాంతాలలో ఎవరు లేనిది చూసి ఇంట్లోకి చొరబడి దొంగతనాలు చేస్తుంటారని డిసిపి అంకిత్ తెలియజేశారు. వీరు దొంగలిచ్చిన బంగారు వస్తువులు కొన్ని ఏ వన్ రాజేష్ పేరున మరిన్ని బంగారు వస్తువులను రాజేష్ స్నేహితుడైన ఏ సెవెన్ సుభాని పేరున నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్ లోని ముత్తూట్ ఫైనాన్స్ లో ఎవరికి అనుమానం రాకుండా కుదవపెట్టి, వెండి వస్తువులను గుర్తుతెలియని వ్యక్తులకు అమ్ముకొని వచ్చిన డబ్బులను అందరూ పంచుకొని అట్టి డబ్బులతో జల్సాలు చేస్తుండేవారు అని తెలిపారు. ఏడుగురులో ఆరుగురుని పట్టుకున్నట్టు ఎ6 అలువాల విపిన్ పరారీలో ఉన్నట్టు తెలిపారు. వీరంతా 19 నుండి 25 సంవత్సరాల వయసులోపే వారిన తెలిపారు. వీరి దగ్గర నుండి ఒక ఆటో, యమహా కంపెనీ ఎఫ్ జడ్ మోటార్ సైకిల్, టీవీఎస్ కంపెనీ స్కూటీ, లెనోవో లాప్టాప్, ఇన్ఫెక్స్ మొబైల్ ఫోన్, 13 తులాల బంగారం, 30 తులాల వెండి, 2000 నగదు వీటి మొత్తం విలువ 19,20,000 ఉన్నట్టు ఈ ప్రాపర్టీని మొత్తం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎవరైనా అనుమానంగా తారసపడితే పోలీసులకు సమాచారాన్ని తెలియజేయాలని తెలిపారు. సిబ్బందికి ప్రోత్సాఖాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, పట్టణ సిఐ రఘుపతి రెడ్డి, రూరల్ సీఐ సాయి రమణ, ఎస్ఐలు రవీందర్, అరుణ్ మరియు స్టాప్ పాల్గొన్నారు.

# 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

## కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు



హైదరాబాద్,జూలై 05(వుదయం ప్రతినిధి): ఈనెల తొమ్మిదో జరిగే సార్వత్రిక సంఘం జయప్రదం చేయాలని కోరుతూ బి ఆర్ టి యు, సి ఐ టి యు, ఏ ఐ టి యు సి, ఏ ఐ ఫ్ టి యు, ఐ ఫ్ టి యు ల ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ అధికారికి మరియు మున్సిపల్ కమిషనర్కి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ టి యు న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మూడెం మల్లేశం, బి ఆర్ టి యు రాష్ట్ర నాయకురాలు నల్ల భారతి జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, మునీశ్వర్, హన్మకొండ శ్రీధర్, ఎలకంటి రాజేందర్, లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ బహుళ జాతి కంపెనీలకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాలను సవరణ చేసి నాలుగు లేబరు కోడ్లను తీసుకురావడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ నెల 9న జరిగే సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంస్థలను కారు చౌకగా ప్రైవేట్ కంపెనీలకు కట్టబెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పనిని ప్రాథమిక హక్కుగా గుర్తించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ హమాలి యూనియన్ డిజైనర్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్,

అన్నం రాజు మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు సారయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య అల్వాల రాజు గజ్జల మహేందర్ హమాలి పెద్దమనుషులు జనార్ధన్ మంద మల్లయ్య గాండ్ల రాములు ఎడ్ల నాగులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి: జేఏసీ పిలుపు



భద్రాద్రి కొత్తగూడెం జులై 05 (వుదయం ప్రతినిధి)కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న కొత్త లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని, కోల్ ఇండియా, సింగరేణి సంస్థలకు బొగ్గు బ్లాక్ లను కేటాయించాలని ఏఐటీయూసీ , ఐఎన్టియూసి, సిఐటియు, టిబిజికేఎస్ నాయకులు తెలిపారు. కొత్తగూడెం ఏరియా పీవీకే 5గనిలో ఐ ఎన్ టి యు సి పిట్ కార్యదర్శి చిలక రాజయ్య అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్ లో ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,ఏ ఐ టీ యు సి డిప్యూటీ జనరల్ సెక్రటరీ సారయ్య సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ జె రమేష్, టీ బి జి కె ఎస్ వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య తదితర నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కొత్త లేబర్ కోడ్లను అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని ఈ కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరిస్తాయని వీటి అమలు ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేస్తున్న మోడీ ప్రభుత్వం పెడ పెడచెవిన పెడుతుందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ అమలు అయితే పర్మిట్ ఉద్యోగ స్థానంలో ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వస్తుందని, యూనియన్లను నిర్వీర్యం చేసే విధంగా , యూనియన్ రిజిస్ట్రేషన్ రద్దు అధికారం రిజిస్ట్రార్ కు కల్పించబడిందని, భవిష్యత్తులో కొత్త యూనియన్ రిజిస్ట్రేషన్ ప్రారంభము అయ్యే అవకాశాలు లేవని తెలిపారు. మేనేజ్మెంట్ తన ఇష్టం వచ్చిన వారిని గుర్తింపు సంఘంగా నియమించుకోవచ్చని ఈ కోడ్ లో ఉందని అన్నారు. సీఎం పిఎఫ్ కాంట్రిబ్యూషన్ 12 శాతం నుండి 10 శాతానికి తగ్గించే విధంగా ఉందని దీని మూలంగా ఉద్యోగులకు రిటైర్డ్ అయ్యే సమయానికి లక్షలాది రూపాయలు నష్టం జరుగుతుందని కంపెనీకి నష్టం వస్తే పీఎఫ్ అమౌంట్ నుండి రిక్వైరీ మినహాయింపు పొందవచ్చు అని తెలిపారు. లేబర్ ఇన్స్పెక్టర్ పేరు ఫెసిలిటేటర్ గా మార్చారని కార్మికులకు అనుకూలంగా ఉండే అతను యాజమానికి అనుకూలంగా మారే అవకాశాలు ఉన్నాయని ఈ కోడ్లో ఉందని తెలిపారు. కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్ర , ప్రాంతీయ కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9 సమ్మె జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, జె గట్టయ్య, కత్తెర్ల రాములు,సందబోయిన శ్రీనివాస్, హుమాయూన్, ఎస్ నాగేశ్వరావు, భూక్యా రమేష్,డీవీ రమణ,కుర్రు రమేష్,సాయిపవన్,రాంచందర్,అదేవిదంగా ఐ ఎన్ టీ యు సి నుండి డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వర్ రావు, పోశం శ్రీనివాస్, సకినాల సమ్మయ్య, చిలక రాజయ్య, సీతారాం, హుస్సేన్, సాంబమూర్తి, బాలు,శంకర్, రామ్మోహన్, వీరన్న, సి ఐ టీ యు జిల్లా అధ్యక్షులు ఏ జె రమేష్ విజయగిరి శ్రీనివాస్,నర్సింహారావు, రమేష్, టీ బి జి కె ఎస్ కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, వెంకటేశ్వర్లు,డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

## నాలుగు లేబర్ కోడ్ ల పై కార్మికులకు అవగాహన



బెల్లంపల్లి, జులై 5 (వుదయం ప్రతినిధి)నాలుగు లేబర్ కోడ్ల రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగాలు, సమాన పనికి సమాన వేతనాల కై, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాం 26 వేలు ఉండాలని జులై 9న జరిగే సమ్మెలో పాల్గొనాలని , కార్మిక వర్గానికి సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చారు. శనివారం శాంతి ఖని , లాక్ వాల్ ప్రాజెక్టు మైన్ పై సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమోడీప్రభుత్వంకార్మికులప్రయోజనాలకుతోడ్పడుతున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్మికుల మెడకు ఉరితాడు బిగించేలా నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందన్నారు. ఇవి పారిశ్రామికవేత్తలకు కార్పొరేట్ సంస్థలకు కార్మిక వర్గాన్ని తాకట్టు పెట్టి కట్టు బానిసలుగా చేసేందుకు ఉద్దేశించబడినదని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అసంఘటిత కార్మికులకు నెలకు కనీసం వేతనం 26 వేలు చెల్లించాలని తదితర చట్టబద్ధ హక్కులు సౌకర్యాలను అమలు చేయాలని తదితర 17 డిమాండ్ల తో జులై 9న సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని అన్ని విభాగాల కార్మికులు సమ్మెలో భాగస్వామ్యం కావాలని కోరారు. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వేంటనే రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని పరిశ్రమలను పరిరక్షిస్తామని కార్మిక వర్గానికి ఎన్నో హామీలు ఇచ్చారని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకపోగా కోట్లాది ఉద్యోగాలను తొలగించారన్నారని ఆరోపించారు. ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేయబడిన రైల్వే ,ఇన్సూరెన్స్, పోర్టులు తదితర ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని కారుచౌకగా తన మిత్రులైన అంబానీ, ఆదానీలకు అమ్మి వేస్తున్నారన్నారు. ఎన్నో పోరాటాలు త్యాగాలతో సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానములో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. దేశంలో 80% శాతం ఉన్న కార్మిక వర్గాన్ని పారిశ్రామిక వేతలకు, కార్పొరేట్ సంస్థల వద్ద కట్టు బానిసలుగా మార్చే కుట్రలకు ఒడిగట్టిందన్నారు. నాలుగు లేబర్ కోడుల రద్దు, దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణ ,ఉద్యోగ భద్రత ,వేతనాల పెరుగుదల, ఉపాధి, దేశ ప్రయోజనాల కోసం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్న మోడీ పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మెలో బొగ్గు గని కార్మికులు, కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఎస్ ఫిట్ కార్యదర్శి. శేఖర్, టిజిఎల్బికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి చాంద్ పాషా, టిఎస్టీయూసి రాష్ట్ర కార్యదర్శి. టి. మణి రామ్ సింగ్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం, రాష్ట్ర, వర్కింగ్ ప్రెసిడెంట్, నీరటి రాజన్న, ఎస్ జి కె ఎస్, రాష్ట్ర కన్వీనర్ ఏ.మహేందర్ , జిల్లా కన్వీనర్ గోగర్ల శంకర్, నాయకులు ,టి ఎన్ టి యూ సి నాయకులు మేకల ,రాజన్న , హెచ్ ఎం ఎస్ నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు...

**అమ్మవారికి హోమం...**





కోరుట్ల జూలై 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా వారాహి మాత కు శుక్రవారం రాత్రి అమ్మవారి సన్నిధిలో లక్ష్మీ గణపతి చండీ వారాహి రుద్ర హోమం నిర్వహించారు వారాహి నవరాత్రులు ఆషాఢ మాసంలో 9 రోజుల పాటు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని ఈ సమయంలో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందుతారని కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు

ఈ నవరాత్రులు జూన్ 26 నుండి జూలై 4 వరకు నవరాత్రులు నిర్వహిస్తామని జూలై 5 నాడు వారాహి మాత నిమజ్జనం జరుగుతుంది వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటంటే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజించడం ద్వారా శత్రువుల నుండి దుష్ట శక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు వారాహి దేవి అనుగ్రహంతో భక్తుల కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు ఆషాఢ మాసంలో వచ్చే ఈ నవరాత్రులు గుప్త నవరాత్రులలో భాగంగా జరుపుకుంటారని తెలిపారు

గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్ ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వారాహి దేవి నవరాత్రులు జరుపుతున్నామని కానీ ఈ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం పెట్టి వారాహి పూజలు జరుగుతున్నాయని వారు తెలిపారు వారాహి మాత నవరాత్రులు జరుపుకోవడం కోరుట్ల పట్టణంలో ఇదే మొదటిసారి అని ప్రతి రోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారని వారు పేర్కొన్నారు దసరా నవరాత్రులకు వారాహి నవరాత్రులకు తేడా ఉంటుందని వారాహి నవరాత్రులను గుప్త నవరాత్రులు అంటారని ఈ మాతకు రాత్రి వేళ పూజిస్తారని వారాహి మాతకు రాత్రి వేళలో ధూపం దీపం నైవేద్యం అభిషేకం హోమం ఉంటాయని సూర్యాస్తమయ సమయంలో పూజ కార్యక్రమాలు జరుపుకుంటారని వారు తెలిపారు అలాగే జులై 5న అమ్మవారిని ప్రజల భక్తుల సమక్షంలో నిమజ్జనం చేయబడునని ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోగలరని మనస్ఫూర్తిగా కోరుతున్నానుఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవాధ్యక్షులు కట్ట నారాయణ అధ్యక్షులు కటుకం గణేష్ ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ కోశాధికారి అడువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్ లక్కంపల్లి విజయ్ నవీన్ మండలి సభ్యులు సంకు అశోక్ కటుకం గంగారాం చింతకింది సత్యనారాయణ కార్తీక్ ప్రవీణ్ రాము కళ్యాణ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...



కుత్బుల్లాపూర్, జులై 5,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీయువజన నాయకుడు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కె ఎస్ అర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ.వి.ఎం.ల భద్రత దిశగా పటిష్టమైన బందోబస్తు చర్యలు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా జూలై 05(వుదయం ప్రతినిధి):జిల్లాలోని నస్పూర్ లో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ఈ.వి.ఎం. గోదాము వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యల ను ఎన్నికల విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈవిఎం గోదాము వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని, సి. సి. కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.

## ముగ్గురు సజీవదహనం.. వెలుగులోకి షాకింగ్ విషయాలు

మహబూబాబాద్, జూలై 05(వుదయం ప్రతినిధి):మహబూబాబాద్ జిల్లాలో తీవ్ర రోడ్డు ప్రమాదం జరిగింది. మరిపెడ శివారులో చేపల దాణా లారీ, గ్రానైట్ రాళ్ల లారీ ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఢీకొట్టిన వెంటనే క్యాబిన్‌లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో వర్ధన్నపేటకు చెందిన గణేశ్ (30), రాజస్థాన్ కు చెందిన సర్వ్రామ్ (26), బర్కత్ ఖాన్ (30) రాళ్ల కింద ఇరుక్కుపోయి సజీవదహనమయ్యారు.

# ఆడెపు మహేందర్ కు ఘన నివాళి.!

## దశదినకర్మకు హాజరైన పాత్రికేయులు..!




వరంగల్, జూలై 05(వుదయం జిల్లా ప్రతినిధి) : దివంగత సీనియర్ జర్నలిస్ట్, ది హన్స్ ఇండియా వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ దశదినకర్మ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆరేపల్లి సమీపంలోని వీకే గార్డెన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, బంధుమిత్రులు, సహచర జర్నలిస్టులు హాజరై మహేందర్ ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, పూర్వ అధ్యక్షులు పిన్న శివకుమార్, గడ్డం కేశవమూర్తి, ఐజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు గోకారపు శ్యాం కుమార్, పాత్రికేయులు సిరిమల్లె సదానందం, సంపతి ప్రభాకర్, ఉసనగిరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ సతీమణి ఆడెపు లావణ్య, కుమారుడు సిద్ధార్థ్ లను పరామర్శించారు. మహేందర్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన కుటుంబానికి అండగా ఉంటామంటూ హామీ ఇచ్చారు.

# సుంకిరెడ్డి సేవలు అభినందనీయం

## ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

## సీనియర్ జడ్జి శ్రీమతి శ్రీదేవి



కల్వకుర్తి జూలై 5 (వు దయం ప్రతినిధి) గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్. కాంగ్రెస్ నాయకులు, టాస్కు సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమని సీనియర్ జడ్జి శ్రీదేవి అన్నారు శనివారం కల్వకుర్తి పట్టణంలో సికేఆర్ ఫంక్షన్ హాల్ లో ఐక్యత ఫౌండేషన్ మరియు శంకర నేత్రాలయ వారు నిర్వహిస్తున్న మెగా కంటి వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారుమొదటి రోజు 800 మందికి పైగా శిబిరానికి కంటి వ్యాధిగ్రస్తులు హాజరుకాగా600 మందికిపైగా కంటి పరీక్షలు, జరిపి35 మందిపేషెంట్లు కంటి శుక్లాల సర్జరీలకి ఎంపిక చేశారు,300 పైగా ఉచిత కంటి అద్దాల పంపిణి చేశారుఈ కార్యక్రమంలో.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పవన్ కుమార్ రెడ్డి గారు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీస బాలరాజు,యువజన నాయకులు పర్వపాకుల రమేష్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కక్షీ దారుల సంతృప్తే న్యాయవాదులకు సంతోషదాయకం:

## మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్




మధిర జూలై 5 (వుదయం ప్రతినిధి) కక్షీ దారుల సంతృప్తేన్యాయవాదులకు సంతోషదాయకంగా ఉండాలని హైకోర్టు విశ్రాంతి న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. మధిర లోని రీక్రియేషన్ క్లబ్ లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్ (ఐ ఏ ఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవాదుల శిక్షణా తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్ ఇన్ క్రిమినల్ కేసెస్, ప్రొఫెషనల్ ఎథిక్స్ అను అంశాలపై ఉపన్యసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో న్యాయవాదులు ఫీజులే ప్రధానంగా పనిచేస్తున్నట్లు కనిపిస్తుందని దానికంటే క్లైంట్ ముఖం మీద కనపడే సంతృప్తే 10 రెట్ల ఫీజు తో సమానమన్నారు. ప్రస్తుతం న్యాయం కాస్ట్లీ గా మారిందని సామాన్యుడు సుప్రీంకోర్టు మెట్లెక్కే పరిస్థితి లేదన్నారు. ప్రజాస్వామ్యంలో శాసన సభ, న్యాయవ్యవస్థ ,కార్యనిర్వాహక శాఖలలో ఎవరి పాత్ర వారికే ఉంటుందని ఒకరి పాత్రలోకి మరొకరు చొచ్చుకపోకూడదు అన్నారు. శాసనసభ లో ఆమోదం పొంది వచ్చే చట్టాలు ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలని లేని యెడల ప్రజల నుంచి తిరుగుబాటు వస్తుందన్నారు. రాజ్యాంగంలో సూత్రాలను శాసనసభలో చేసే చట్టాలు పుల్లంగించినప్పుడు న్యాయ వ్యవస్థ కచ్చితంగా న్యాయ సమీక్ష చేయాల్సిందేనన్నారు. న్యాయ సమీక్ష అధికారం కోర్టులకు లేనప్పుడు న్యాయ వ్యవస్థ యొక్క రూపం ప్రజాస్వామ్యంలో కనుమరుగైపోతుందన్నారు. కంప్యూటర్ కాలంలో కూడా భారతదేశంలోని ప్రజలు కోర్టులపై నమ్మకాన్ని పోగొట్టుకోలేదని కొన్ని సందర్భాలలో నిరూపన అయిందన్నారు. ఎప్పుడైతే శాసన కార్యనిర్వాహక శాఖలు న్యాయవ్యవస్థలోకి చొచ్చుక వచ్చి ప్రభావితం చేయాలని చూస్తాయో అప్పుడు ఆ మూడిటి మధ్య ఉన్న సంబంధం తెగిపోతుందన్నారు. న్యాయ వ్యవస్థకు విలువలకు విడదీయరాని బంధం ఉందని నిజాయితీ ,విలువలకు కట్టుబడి ఉన్న వ్యక్తులను న్యాయవ్యవస్థ నెత్తిన పెట్టుకుందని ఆయన అభిప్రాయపడ్డారు. గతంతో పోల్చితే ప్రస్తుతం యువతరం న్యాయవిద్యను చదవటానికి ముందుకు రావటం హర్షించదగ్గ విషయమన్నారు. ఎంతమంది యువ న్యాయవాదులు న్యాయవృత్తిలోకి వస్తే అంత త్వరగా కేసులు పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మానవ సంబంధాలు, విలువలు క్రమేణ దూరమవుతున్న ఈ రోజుల్లో న్యాయవాదులు ఉన్నత విలువలతో అందరికీ స్ఫూర్తిని ఇవ్వాలన్నారు . వివాహబంధాలను తెలుగింపులు అంశాలు కోర్టులో కేసులు ఎక్కువ ఉ ండటం దేశానికి మంచిది కాదన్నారు. తద్వారా వివాహ వ్యవస్థ నాశనమై భారతదేశ సారూప్యత దెబ్బతింటుందన్నారు. న్యాయవాదులకు ప్రజాసంధాలు అవసరమన్నారు.సమాజఅభివృద్ధికి చట్టం తోడ్పడుతుందని న్యాయవాదులు బంధుమిత్రులతో సత్సంబంధాలు కొనసాగించాలని, పేదల నివసించే ప్రాంతాలకు వెళ్లి వారికి న్యాయ పరిజ్ఞానాన్ని కల్పించాలని, కార్మికులకు వారి హక్కుల గురించి తెలియజేయాలన్నారు. కాస్ ఎగ్జామినేషన్ గురించిమాట్లాడుతూ డిఫెన్స్ లాయర్ ఒక పరిశోధకుడిగా న్యాయపరమైన అన్ని విషయాలు తెలిసి ఉండేలా కేసులను అధ్యయనం చేయాలన్నారు. కేసుల పరిష్కారానికి రాజీనే సరైన మార్గం అన్నారు. తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్దన్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ కోసం చట్టం తీసుకురావాల్సిందేనన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ తో పాటు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, బార్ కౌన్సిల్ పై ఉందన్నారు. వృత్తిలో న్యాయవాదుల మెలుకులు తెలపటానికి, నైపుణ్యతను పెంచడానికి శిక్షణా తరగతులను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. న్యాయవాదుల హక్కుల కొరకు కౌన్సిల్లో ప్రస్తావిస్తామన్నారు. సీనియర్ మామిడి హనుమంతరావు మాట్లాడుతూ నూతనంగా మారిన చట్టాలైన భారతీయ నాగరిక సురక్ష సంహిత 2023, భారతీయ న్యాయ సంహిత – 2023భారతీయ సాక్ష్య అధికారనియం 2023 చట్టాల వలన నేరస్తులు తప్పించుకునే అవకాశం లేదన్నారు. ఈ చట్టాలు పోలీసులకు ఎక్కువగా ఉ పయోగపడేఅవకాశాలున్నాయన్నారు. పోలీసులు ఒకవేళ మరో దృష్టి కోణంతో ఆలోచిస్తే సామాన్యుడికి ఈ చట్టాల వల్ల నష్టం చేకూరుస్తుంది అన్నారు. టెక్నాలజీకి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎలక్ట్రానిక్ సాక్షాలను కూడా ప్రధాన సాక్షాలుగా గుర్తించే కారణంగా నేరస్తులు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోలేరన్నారు . శిక్షణా తరగతులకు ప్రారంభానికి ముందు మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వేముల దీప్తిని ఐ ఏ ఎల్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐ ఏ ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై ఉదయ భాస్కర్, సహాయ కార్యదర్శి పి. పట్టాభి, సీనియర్ నాయకులు వాసిరెడ్డి వెంకటేశ్వరావు ,ఐఏఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ లతీఫ్ ఓరుగంటి శేషగిరిరావు,కొత్తగూడెం జిల్లా కార్యదర్శి భాగం మాధవరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు పారుపల్లి అమర్ చంద్, రాష్ట్ర నాయకులు కోటం రాజు, మునిగడప వెంకటేశ్వర్లు ఖమ్మం బార్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ శాంత కుమారి, ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షులు తెల్లప్రోలు వెంకటరావు,కావూరి రమేష్, షేక్ ఇమావలి,నెల్లూరి రవికుమార్, గంధం శ్రీనివాసరావు మహిళా కార్యదర్శిలు షేక్ నస్రీన్,అరుణ, మధిర బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోజెండ్ల పుల్లారావు, జింకల రమేష్, ఐఏఎల్ ఖమ్మం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనారాయణ, ఈ. సతీష్, కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, ఉప్పిశెట్టి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్ వాడకంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జయశంకర్ భూపాలపల్లి జులై 05(వుదయం ప్రతినిధి) మొబైల్ ఫోన్ వాడకంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు శనివారం మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ఓ యువకుని మొబైల్ ఫోన్ సైబర్ నేరగాన్లు హ్యాక్ చేసి వాట్సాప్ గ్రూపులలో ఆ యువకుని వాట్సాప్ నెంబర్ ద్వారా లింకులు వచ్చే క్రమంలో మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ గమనించి ఆ యువకుడ్ని అప్రమత్తం చేసి సైబర్ పోలీస్ శాఖ సహకారంతో సైబర్ నేరగాన్లు ఆ యువకుని డాటాను హైక్ చేయకుండా యువకుడు నష్టపోకుండా ఎస్సై పవన్ కుమార్ చాకచక్కంగా వ్యవహరించారు ఈ సందర్భంగా ఎస్సై ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతు ప్రజలు తమ మొబైల్ ఫోన్ను వాడకంలో అప్రమత్తంగా ఉండాలని వాట్సాప్ గ్రూపు లలో %వాదీ×,ాూాఖ%, అనే లింకులతో సైబర్ నేరగాళ్లు వాట్సాప్ గ్రూపులలో పోస్ట్ చేస్తున్నారని ఆ లింకు ఓపెన్ చేసిన వెంటనే మొబైల్ ఫోన్ లో ఉ న్న డేటా అంతా సైబర్ నేరస్తుల చేతిలోకి వెళ్తుందని దానితో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని మొబైల్ వాడకంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు అంతేకాకుండా మొబైల్ హైక్ అయిన వెంటనే బాధితులు 1930 అనే టోల్ ఫ్రీ



నెంబర్ కు సంప్రదించి ఫిర్యాదు చేయాలని అన్నారు ఇదిలా ఉ ంటే యువకుని మొబైల్ హ్యాక్ కావడంతో యువకుని అప్రమత్తం చేసి మిగతా వాట్సాప్ గ్రూపుల సభ్యులను అప్రమత్తం చేసి సైబర్ నేరాగాల బారిన పడకుండా చాకచక్యంగా వ్యవహరించిన మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ కు ప్రజలు అభినందిస్తున్నారు.

# రహదారులపై పశువులు తిష్ఠ అధికారుల చర్యలేవి

జయశంకర్ భూపాలపల్లి జులై 05(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో రహదారులపై పశువులు తిష్ట వేస్తున్నాయని సంబంధిత శాఖ అధికారులు ప్రమాదాలు చోటు చేసుకుంటేనే స్పందిస్తారా అని ప్రజలు అధికారుల తీరిపై ఆరోపిస్తున్నారు మండల కేంద్రంతోపాటు బొమ్మపూర్, సూరారం, అంబటిపల్లి, గ్రామాలలోని ప్రధాన రహదారులపై పశువులు తిష్ట వేసి సంచరిస్తున్నాయి మండల కేంద్రంలో ప్రధాన జాతీయ రహదారులపై పశువులు తిష్ట వేయడంతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నట్లు వీటి వల్ల ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నట్లు పశువుల సంచారం కారణంగా ట్రాఫిక్ కష్టాలు సైతం ఎదురవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు మండల కేంద్రంలోని జాతీయ రహదారితో పాటు ప్రధాన రహదారులలో అదే కాక గ్రామాలలోని ప్రధాన రహదారులపై పశువులు తిష్ట వేయడంతో వాహనదారులు, పాదచారులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు భయాందోనాలతో రహదారిపై ఉన్న పశువుల మధ్యలో నుండి తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రతిరోజు సాయంత్రం వేళలో పశువుల మంద రోడ్లపై తిరుగుతూ తిష్ట వేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఎటునుంచి ఏ పశువు దూసుకుని వస్తుందో తెలియక వాహన చోదకులు బిక్కుబిక్కుమంటూ వాహనాలు నడపవలసిన పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు ఇదిలా ఉంటే మండల కేంద్రంతో పాటు గ్రామాలలో వారపు సంతలు జరుగుతున్న సమయంలో పశువులు సంత మార్కెట్ లో చొరబడి ప్రజలను వ్యాపారస్తులను ఇబ్బంది పెడుతున్నాయని ఆరోపణలు



వెతుకుతున్నాయి గతంలో పోలీస్ శాఖ తోపాటు గ్రామపంచాయతీ అధికారులు యజమానులు తమ పశువులను రోడ్లపై వదల వద్దని గతంలో హెచ్చరికలు జారీ చేస్తూ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టేవారని ప్రస్తుతం అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు ప్రమాదాల బారిన పడితేనే అధికారులు స్పందిస్తారని ప్రజలంటున్నారు ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి రోడ్లపై పశువుల సంచారాన్ని అరికట్టే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.?

# ఆయిల్ ఫామ్ లక్ష్యాన్ని సాధించే దిశగా

–చర్యలు చేపట్టాలి

–జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్






నారాయణపేట టౌన్ జూలై 05(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కు 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆయిల్ ఫామ్ సాగు కోసం నిర్దేశించిన 3500 ఎకరాల లక్ష్యాన్ని ఉద్యాన శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు సమన్వయంతో రైతులను గుర్తించి లక్ష్యసాధనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉద్యాన శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయిల్ ఫామ్ సాగు పై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు నిర్దేశించిన 3500 ఎకరాల కు ఇప్పటి వరకు 54 ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలను నాటడం జరిగిందని తెలిపారు. ఆయిల్ ఫామ్ తోటల సాగుపై రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులను గుర్తించడంతోపాటు వారికి ఆయిల్ ఫామ్ తోటల సాగుతో వచ్చే లాభాల గురించి అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఒక్కో మండల వ్యవసాయ అధికారికి 50 ఎకరాల టార్గెట్ ను కలెక్టర్ నిర్దేశించారు. ఉద్యాన శాఖ పథకం అనుసంధానంతో మొక్కల సరఫరా, మొదటి 4 సంవత్సరాల అంతర పంటలకు, రసాయన ఎరువులకు సబ్సిడీ ఉంటుందని ఆమె చెప్పారు. వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి వారానికి మూడు రోజుల చొప్పున రైతు వేదికలలో సమావేశాలు ఏర్పాటుచేసి రైతుల వద్ద నుంచి మొక్కలు, డ్రిప్ కొరకు రైతు వాటా డీ డీ కట్టించి జిల్లాకు కేటాయించిన ఆయిల్ ఫామ్ తోటల సాగు లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ సంయుక్త సంచాలకులు రామలక్ష్మి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ నుండి ప్రత్యేక అధికారి సత్యనారాయణ, జిల్లా ఉద్యానవన పట్టు పురుగుల పెంపకం అధికారి సాయి బాబా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్,వ్యవసాయ శాఖ డీ డీ రాజరత్నం,అన్ని మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు, విస్తరణ అధికారులు, ఆయిల్ఫెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయండి

జయశంకర్ భూపాలపల్లి జులై 05(వుదయం ప్రతినిధి) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని శనివారం కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సిపిఐ నాయకులు వాల్ పోస్టర్లను(గోడ పత్రికలు) ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజు సతీష్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతు 99 వసంతాలను పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మహాసభలను ఈ నెల జులై 13 14వ తేదీన రేగొండ ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ లో లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ జిల్లా మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిలు గా హాజరవుతున్నారని తెలిపారు. మహాసభలో జిల్లా సమగ్ర అభివృద్ధికై చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన పెద్ద ఎత్తున చర్చ జరిపి తీర్మానాలు ప్రవేశపెట్టి ఆందోళన పోరాటాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. కాటారం మండల అభివృద్ధినీ పాలకులు పూర్తిగా విస్మరించడం జరిగిందన్నారు.. కాటార మండల కేంద్రంలో సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభల్లో తీర్మానాన్ని ప్రవేశపెట్టి కాకర మండల సమగ్ర అభివృద్ధి కోసం ఒక ప్రణాళిక రూపకల్పన చేసుకొని




సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ మహాసభ ఉపయోగపడుతుందన్నారు సిపిఐ 5వ జిల్లా మహాసభలను ప్రజలు, మేధావులు, కార్మికులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు సోతుకు ప్రవీణ్ సిపిఐ మండల కార్యదర్శి చిట్యాల ప్రవీణ్, . సిపిఐ జిల్లా సమితి సభ్యులు వేముల శ్రీకాంత్ నేరెళ్ల జోసెఫ్.. తోపాటు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# మధిర లో నానో యూరియా వాడకంపై రైతులకు సూచనలు



మధిర, జూలై 5 (వుదయం ప్రతినిధి) సహాయ వ్యవసాయ సంచాలకులు మధిర ఎస్ విజయ్ చంద్ర , మధిర పట్టణంలో నానో యూరియా క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని మరియు నానో యూరియా వాడకం వలన ఖర్చు తక్కువగాను మరియు పర్యావరణ కాలుష్యం తక్కువగా ఉంటుందని రైతులకు వివరించడం జరిగింది. 2-4ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. ఒక బస్తా యూరియాలో ఎంత అయితే నత్రజని పోషకం ఉంటుందో అంతే నత్రజని పోషకం 1/2 లీటరు నానో యూరియా ద్వారా లభిస్తుందనితెలియజేశారు. అలాగే యూరియాని ఒకేసారి కాకుండా పంటలో దఫ దఫాలుగా వేసుకోవాలని సూచించారు. నానో యూరియా ని అన్ని రకాల పురుగుమందులతో కలిపి పిచికారి చేసుకోవచ్చని తద్వారా పంట పెట్టుబడి తగ్గుతుంది అని వివరించారు. ఆయిల్ పాము పంటను సందర్శించి రైతులకు మన మండలంలో పామాయిల్ విస్తీర్ణాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే సాయి దీక్షిత వ్యవసాయ విస్తరణ అధికారి టి జిష్ణు, ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీ లక్ష్మీ, రైతులు పాల్గొనడం జరిగింది.

# ఏఐయు కె ఎస్ మహాసభలను జయప్రదం చేయండి

–రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము

నారాయణపేట టౌన్ జూలై 05(వుదయం ప్రతినిధి) జులై, ఆగస్టు నెలలో నిర్వహించే ఏఐయుకేఎస్ జిల్లా, రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము కోరారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు భగవంతు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తూ రైతు వ్యవసాయంపై పెట్టిన పెట్టుబడికి అదనంగా 50 శాతం కలిపి ధర నిర్ణయించి 2022 సంవత్సరం నాటికి దేశ రంగాన్ని ధనవంతులకు మారుస్తామని హామీ ఇచ్చారు. దీనికి పూర్తి భిన్నంగా రైతాంగ సమస్యలు పట్టించుకోకపోవడం వారికి నష్టం కలిగించి కార్పొరేట్లకు పెద్ద పెద్ద పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలను తీసుకోవడం, రైతు వ్యతిరేక మూడో నెల చట్టాలు తీసుకురావడం మూలంగా దేశావ్యవసాయం పూర్తిగా సంక్షోభంలో నెట్టబడింది అన్నారు. దేశంలో రైతాంగ సమస్యలను, మారిన ఆర్థిక రాజకీయ సామాజిక పరిస్థితులను శాస్త్రీయంగా విశ్లేషించుకుని దేశవ్యాప్తంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం దేశంలో రాష్ట్రంలో జిల్లాలో రైతన్న ఉద్యమాలను సమీక్షించుకోని రైతాంగ ఉద్యమాలను బలోపేతం చేయనున్నట్లు ఆయన తెలిపారు. జాతీయస్థాయి, రాష్ట్ర, జిల్లా మహాసభలల్లో భాగంగా నారాయణపేట జిల్లా




మహాసభలను 2025 జులై 25న నారాయణపేట జిల్లా కేంద్రంలో, రాష్ట్ర మహాసభలు 2025 ఆగస్టు 25, 26న ఉ మ్మడి జిల్లా మహబూబ్నగర్ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు, రైతాంగ ఉద్యమకారులు, ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని పై తేదీల్లో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రెడ్డి, కృష్ణ, సహాయ కార్యదర్శిలు కొండా నర్సింలు, నారాయణ, బాలకృష్ణ,ఏ రాములు, ఆనంద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల పేరుతో వసూళ్లకు వస్తే కేసులు పెట్టండి

-దళారులను హాస్టల్లోకి రానివ్వద్దు
-విద్యార్థులకు నాణ్యతమైన భోజనాన్ని అందించండి
-హాస్టల్ లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం



హనుమకొండ, జూలై 05(ప్రుదయం జిల్లా ప్రతినిధి) :ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్. హనుమకొండ, జులై 5 : ప్రభుత్వ హాస్టల్స్ లలో విద్యార్థి సంఘాల పేరుతో చందాలకు గాని వసూళ్లకు గాని పాల్పడితే కేసులు నమోదు చేయండి అని అధికారులను సూచించారు. సంఘాల వారికి మామూలు ఇవ్వడం వల్ల హాస్టల్లో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం కరువైందని ఘాటుగా విమర్శించారు. హాస్టల్లో హెడ్మాస్టరు, వార్డెన్లు తప్పు చేయొద్దని, మధ్య దళారులకు భయపడి వారికి మామూలు ఇవ్వకూడదని సూచించారు. శనివారము హనుమకొండ నగరంలోని జులైవాడలో బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జులైవాడ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాలు సరిగా లేవని , 400 మంది ఇప్పటికి పైగా ఉండే విద్యార్థుల కొరకు కనిస సౌకర్యాలు కరువయ్యాయని వాపోయారు. పాఠశాల అంటే మంచి విద్యాబోధన, ప్రభుత్వ మెను ప్రకారము ఆహారం అందేలా చూడాలని, విద్యార్థి సంఘాల పేరుతో వసూళ్లకు పాల్పడే వారిని గుర్తించి వారిపై ఫిర్యాదులు చేయాలని అధికారులను సూచించారు. విద్యార్థులకు కేటాయించే నిధులలో విద్యార్థి సంఘాలు వసూళ్లకు పాల్పడే బ్యాచులు ఉన్నన్ని రోజులు విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఉండదని పేర్కొన్నారు. అలాగని వార్డెన్ హెడ్మాస్టర్లు ప్రిన్సిపాల్ లు తప్పు చేస్తే విడిచి పెట్టే ప్రసక్తే లేదని అధికారులను హెచ్చరించారు. ప్రతి ఆదివారం నాడు పండగ వాతావరణం ను తలపించలా కల్చరల్ ప్రోగ్రామ్లు ఏర్పాటు తో హాస్టల్ వాతావరణ ఉండాలని, ప్రతిరోజు గుడ్డుతోపాటు, చికెన్, మటన్ పండ్లు అందించాలని, విద్యార్థినులకు హాస్టల్కు వచ్చిన తర్వాత ఇల్లు గుర్తు రాకుండా ఉపాధ్యాయులు, వార్డెన్లు తల్లిదండ్రుల మాదిరిగా వారిని చూసుకోవాలని , వారి సొమ్మును దోచుకోవాలని చూస్తే ఎస్టీ కమిషన్ ఊరుకోదని హెచ్చరించారు. జులైవాడ హాస్టల్ ఎన్నో సంవత్సరాలుగా వేలాదిమంది విద్యార్థులకు బోధన అందించారని కానీ వారిని ఉన్నత స్థానంలో నిలపడంలో ఉపాధ్యాయుల బృందం విఫలమైందని అన్నారు. త్వరలోనే హాస్టల్ కు కావలసినటువంటి మౌలిక సదుపాయాలు ఏమైతే ఉన్నాయో .. తనకు పంపించాలని అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే దిశలో.. ఎస్టి కమిషన్ చొరవ తీసుకుంటుందన్నారు. హాస్టల్లో మినరల్ వాటర్ ప్లాంట్, ప్రొజెక్టర్లు, రెండు నెలల లోపు ఏర్పాటు చేస్తామన్నారు. లివిద్యార్థులతో ముఖాముఖిలి విద్యార్థినులతో జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు ముఖాముఖి నిర్వహించారు. ఒక్కో విద్యార్థిని హాస్టల్లో ఉన్న సమస్యలపై మాట్లాడాలని కోరగా.. హాస్టల్లో క్రీడస్థలం లేదని, వాటర్ ప్లాంట్ లేదని, క్లాసులు చెప్పేందుకు ప్రొజెక్టర్లు లేవని.. విద్యార్థులు కోరగా అన్ని ఏర్పాట్లు తానే దగ్గర ఉండే చేపిస్తానని.. అలాగే క్రీడల కోసం .. హాస్టల్ లో క్రీడా మైదానం ఏర్పాటు చేద్దామన్నారు. రానున్న రోజుల్లో ఎస్సీ ఎస్టీలు ఉన్నత స్థాయిలో ఉండేలా మొదటినుండి ఇంగ్లీష్ ,హిందీ బాగా నేర్చుకోవాలని... తెలుగు మాట్లాడితే తెలంగాణలోనే ఉంటారని, హిందీ మాట్లాడితే ఇండియా అంతా తిరుగుతారని, ఇంగ్లీష్ మాట్లాడితే ఇతర దేశాల్లో సైతం వెళ్తుంటారని ఆయన పేర్కొన్నారు. చదువును ఇష్టపడి చదవాలని కష్టంతో చదివితే ఉన్నతశ్రేణిలో రాలేమని , విద్యార్థులు పోటీ తత్వంతో చదువులో పోటీ పడాలని , 10/10 మార్కులు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని , ఎన్సిసి ,స్కౌట్స్, క్రీడలలో రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయికి గిరిజన విద్యార్థులు ఎన్నిక కావలసిన అవసరం ఉందన్నారు. జులై వడ ఆశ్రమ పాఠశాల నుండి క్రీడలలో తక్కువ శాతం విద్యార్థులు ఉంటున్నారని, కబడ్డీ , ఖో ఖో, ఆర్చరీ, విద్యలలో ప్రావీణ్యం పొందాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డీవో రమేష్ రాథోడ్, ఐటిడిఏ ఏపీఓ వసంత్ జాదవ్, హనుమకొండ డిటిడిఓ ప్రేమ కళ, వరంగల్ డిటిడిఓ సౌజన్య, హెడ్మాస్టర్ రమాదేవి, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వినోద్ లోక్ నాయక్, బిఆర్ ఎస్ నాయకులు మునావత్ నరసింహ నాయక్, స్టేషన్ఘన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రమేష్, మాజీ ఎంపిటిసి సోము, బిజెపి రాష్ట్ర నాయకులు మాలోతు నాను నాయక్ , మాజీ ఎంపిటిసి మదన్ ,కేయూ విద్యార్థి సంఘం నాయకులు గుగులోతు రాజు నాయక్, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు అజ్మీరా వెంకట్, గోర్ సేన జిల్లా అధ్యక్షులు తేజావత్ ఫణి కుమార్, జి బి ఎస్ ఎస్ ఎస్ కోశాధికారి, కార్యదర్శిగుగులో తిరుపతి, గుగులోతు వినేష్ విద్యార్థులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆవాసాల మధ్య ఉన్న ఖాళీ ప్లాట్ల, యజమానులు ప్లాట్ల ను శుభ్రపరచుకోవాలి.

మున్సిపల్ కమిషనర్ సుష్మ.



పరకాల జులై 5 (ప్రుదయం ప్రతినిధి): పురపాలక సంఘం పరకాల యందు ఆవాస ప్రాంతాలలో నివాస గృహాల మధ్యలో నిర్మాణాలు లేని ఖాళి ప్లాట్లు ఉండడం.అట్టి ప్లాట్ల యజమానులు ప్లాట్లలో పెరిగే పిచ్చి మొక్కలను తొలించకుండా అలాగె ప్లాట్లలో మొరం నింపకుండా నిక్ష్యంగా వదిలి వేయడం వలన వర్షాకాలం సీజన్లో ఆ గుంతల్లో నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతూ దోమలు ఈగలు క్రిమి కీటకాలు వలన ఆవాస నివాసాలలో ఉంటున్న ప్రజలకు ఇబ్బంది కలగడంతో పట్టణ ప్రజల నుండి బారి ఎత్తున పురపాలక సంఘం పరకాల వారికి ఫిర్యాదులు అందు చున్నందున. నివాసాల మధ్యల్లో ఉన్న ఖాళీ ప్లాట్ల యజమానులు ఖాళీ ప్లాట్ల లో ఉన్న పిచ్చి మొక్కలు తొలిపింపు, గుంతలుగా ఉన్న ప్లాట్లను మొరం మట్టి తో నింపవలసిందిగా తెలియపర్చుచున్నాము. ప్రస్తుతము వర్షాకాలంలో ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొని దోమల వ్యాప్తిచెంది వర్షాకాలం సీజన్ భయంకర వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం అన్నందున. ఖాళీ స్థలాల యజమానులు నిరక్ష్యం వహించకుండ వెంటనే ప్లాట్లను శుభ్రపరచుకోవాలి.లేనియెడల మున్సిపల్ చట్టం – 2019 ప్రకారం శాఖ పరమైన చర్చలు తీసుకోబడును. పరకాల పట్టణ ప్రజల సౌకర్యార్థం.ప్రజా సంక్షేమం కోసం చేసే పలు పనులకు పురపాలక సంఘం పరకాల వారికి ప్రజలంతా సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

# కుంట కట్టను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

-35, ఎకరాల రైతులు ఆందోళన





మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( ప్రుదయం ప్రతినిధి) డోర్నకల్ మండలం బూరుగుపాడు గ్రామ శివారులో ఉన్న బకనా కుంటను రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు జెసిబి సహాయంతో కుంట కరకట్టను అక్రమంగా తొలగించారు ఈ కుంట కింద సుమారు 35 నుండి 40 ఎకరాల వరి పంటలు రైతులు పండిస్తారు.. కుంట కట్టను అక్రమంగా తొలగించడంతో కుంట కింద ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. కుంట కరకట్టను తొలగించడంతో కుంటలో చుక్క నీరు ఆగకుండా వెన్నారం చేరువకు వెళ్తాయని తెలిపారు..కుంట కింద ఉన్న 35, నుండి 40 ఎకరాల పంట భూములు బీడు భూములుగా మారుతాయని రైతులు అవేదన వ్యక్తం చేశారు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ కింద 13 లక్ష రూపాయలతో కుంటలో ఉన్న పూటుక తీశారన్నారు.. కుంటలో ముదిరాజ్ లు చాపలు పెంచే వారన్నారు ఒక వ్యక్తి తన స్వార్థం కోసం ఈ పని చేసి ఉంటారని స్థానికులు తెలుపుతున్నారు.. గతంలో కూడా కుంట కట్టను గ్రామానికి చెందిన పాపి రెడ్డి, తొలగించే ప్రయత్నం చేశారని తెలిపారు.. రాత్రి సమయంలో కట్టను తొలగిచే కుట్ర కోణంలో ఎంత మంది ఉన్నారని అదికారులు విచారణ జరపాలని తెలిపారు... ఈ ఘటనను అదికారులు నిర్లక్ష్యం చేస్తే , రేపు గ్రామంలో ఉన్న పెద్ద చేరువు కట్టను కూడా తొలగించే అవకాశాలు ఉన్నాయన్నారు రైతులు అవేదన వ్యక్తం చేశారు...ఇలాంటి సంఘటనకు పాల్పడిన గుర్తు తెలియని వ్యక్తులను అదికారులు గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో దబ్బా శీను, రామ్ రెడ్డి, దామోదర్ రెడ్డి, సురేష్, సతీష్ ,రాజబాబు, తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ సీనియర్ నేత సంగిపు నరసింహారావు మృతి.

-నివాళులర్పించిన సిపిఐ నేతలు

మధిర జూలై 5 (ప్రుదయం ప్రతినిధి):మడుపల్లి కి చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త సంగిపు నరసింహారావు (70)అనారోగ్యంతో మృతి చెందడం సీపీఐ పార్టీకి,ఆ కుటుంబానికి తీరనిలోటని సీపీఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అన్నారు.శనివారం మున్సిపాలిటీ పరిధి మడుపల్లికి చెందిన కామ్రేడ్ సంగిపు నరసింహారావు అనారోగ్యంతో మృతి చెందారు.నరసింహారావు మృతి వార్త తెలుసుకున్న స్థానిక సిపిఐ నేతలు నరసింహారావు పార్థివ దేహాన్ని సందర్శించి పార్థివ దేహం పై పార్టీ పతాకాన్ని కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ,సిపిఐ నిర్వహించిన అనేక ప్రజా పోరాట ఉద్యమాల్లో నరసింహారావు ఉద్యమానికి ముందు నడిచే వారన్నారు.క్రమశిక్షణ కలిగిన కార్యకర్తని కోల్పోవడం బాధాకరమని నరసింహారావు కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగాఉంటుందన్నారు.నివాళులర్పించిన వారిలో పంగా



శేషగిరిరావు,జల్లా బ్రహ్మాం, రంగు నాగ కృష్ణా, న్నవరపుసత్యనారాయణ,శిలివేరు శ్రీనివాసరావు, నరసింహారావు,గోపి తదితరులు ఉన్నారు.

# 108 సిబ్బందికి శిక్షణా తరగతుల తో మెరుగైన సేవలు

-పునఃశ్చరణ తరగతులతో నాణ్యమైన అత్యవసర వైద్య సేవలు
-ముగిసిన వృత్యంతర శిక్షణ తరగతులు
-ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్





కరీంనగర్ జులై 05( ప్రుదయం విలేఖరి ): అత్యవసర పరిస్థితుల్లో ఉన్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, 108 సిబ్బందికి పునః శ్చరణ శిక్షణా తరగతులతో మరింత నాణ్యమైన వైద్యం అందిస్తారని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్ పేర్కొన్నారు .శనివారం కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో 108 సిబ్బందికి నిర్వహిస్తున్న పునఃశ్చరణ తరగతులు శనివారం తో ముగిసాయి.ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా వచ్చి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పునఃశ్చరణ తరగతులతో సిబ్బంది మరింత మెరుగైన వైద్యం అందించేందుకు దోహదపడు తుందని అన్నారు. ఈఎంఆర్ఐ ప్రధాన కార్యాలయం నుండి వచ్చిన బోధకులతో గత మూడు రోజులుగా పునఃశ్చరణ తరగతులను సిబ్బందికి నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ తరగతులతో అత్యవసర వైద్య రంగంలో కొత్తగా వచ్చిన మార్పులను సిబ్బంది అన్వయించుకుంటు ఎటువంటి అత్యవసర పరిస్థితిలోనైనా క్షతగాత్రు లను రక్షించేందుకు ఈ తరగతులు ఉపయోగ పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ డిస్టిక్ మేనేజర్ సయ్యద్. ఇమ్రాన్,పెద్దపల్లి, జగిత్యాల మేనేజర్ కుమార స్వామి,సిరిసిల్ల మేనేజర్ అరుణ్,ట్రెయినర్స్ మహేష్, గజేందర్ ,108 పైలెట్స్,ఈఎంటి లు తదితరులు పాల్గొన్నారు.

# మొహారం పండుగలో మహిళలను హింసిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నారాయణపేట సిఐటియు డిమాండ్

నారాయణపేట టౌన్ జూలై 05(ప్రుదయం ప్రతినిధి) ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను ఆసరా చేసుకొని మొహరం పండుగ సందర్భంగా కొన్నీ మసీదుల దగ్గర షర్నాకోల తీసుకొని మహిళలపై హింసకు పాల్పడడం, వారిని చితక బాదడం తప్పించుకోని పోయే ప్రయత్నం చేసిన పట్టుకొని విపరీతంగా కొట్టడం సంఘటనలు నారాయణపేట జిల్లాలో జరుగుతున్నాయని మహిళాలను హింసిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళాలపై హింసను ఆపాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఈ అంశంపై సమగ్ర విచారణ చేసి మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు . ఇటీవల మద్దూరు మండల కేంద్రంలోని ఓ మసీదు దగ్గర అలై గుంత దగ్గర మహిళను విపరీతంగా కొట్టడం ఆమె దెబ్బలకు తాలలేక తప్పించుకోవడానికి ప్రయత్నం చేసిన వదలకుండా మహిళను కొట్టే వీడియో సామాజిక



మాధ్యమంలో చెక్కరులు కొడుతున్న వీడియో చూస్తుంటే ఎంతో బాధ అనిపిస్తుంది అన్నారు.జిల్లాలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సంక్షేమ వసతి బాలికల పాఠశాలలను తనిఖీ చేసిన

-జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

గద్వాల జూలై 05 (ప్రుదయం ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉత్తమమైన భవిష్యత్తు అందించేందుకు ప్రభుత్వం మౌలిక వసతులు,నాణ్యమైన విద్యా వాతావరణంపై దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. శనివారం గద్వాల్ మండలంలోని దౌదార్పల్లి, పరుమాల సమీపంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి బాలికల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో ఎంతమంది విద్యార్థినిలు ఉన్నారు, వారికి సరిపడా బెడ్స్ (మంచాలు), మరుగుదొడ్లు, స్నానపు గదులు ఉన్నాయా లేదా అని ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు, ఫలితాలు ఎలా వస్తున్నాయి అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు నిద్రించే గదుల్లోకి వెళ్ళి బెడ్స్, ఆహార పదార్థాలు,వంట గదులు, మరుగుదొడ్లు, పాఠ్య పుస్తకాలు, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని,అట్టి విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని ప్రిన్సిపాల్ కి సూచించారు. విద్యార్థులు అన్ని క్రీడల్లో పాల్గొని ప్రతిభను అభివృద్ధి చేసుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. ఇందుకోసం పాఠశాలలో నాణ్యమైన క్రీడాసామగ్రి, అవసరమైన సౌకర్యాలు, అన్ని క్రీడలకు అనుకూలమైన మైదాన వాతావరణం ఉండేలా చూడాలని సూచించారు. ప్రతి విద్యార్థి తప్పకుండా యూనిఫాం ధరించాలని తెలిపారు. అన్ని పుస్తకాలు ప్రతి విద్యార్థికి సమంగా అందేలా పంపిణీ




చేయాలని సూచించారు. హాస్టల్లో డైట్ ప్లాన్ అమలును పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో బాగా చదివి, మంచి స్థాయికి ఎదిగి,తాము చదువుకున్న పాఠశాలలు, కళాశాలలకు గౌరవం తీసుకురావడమే కాకుండా, తమ భవిష్యత్తు కోసం సహకరిస్తున్న ప్రభుత్వానికి కూడా మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అలివేలు, అనీల, పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ మాదారం సొసైటీ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ.

నానో యూరియా,నానో డి ఏ పి పై రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారి.

పరకాల జులై 5 (ప్రుదయం ప్రతినిధి): పరకాల మండలం నందు పిఎసిఎస్ మాదారం సొసైటీ , మార్కెట్ గోదాం వద్ద యూరియా కొరకు వచ్చిన రైతులకు మండల వ్యవసాయ అధికారి %ూ%. శ్రీనివాస్ రైతులకు యూరియా అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సొసైటీ ద్వారా రైతులకు యూరియాని అందుబాటులో ఉంచుతామని తెలిపినారు. రైతుల ఉద్దేశించి నానో యూరియా, నానో డీఏపీ వాటి ప్రయోజనాలు వాటి మోతాదులు మరియు వివిధ పంటలో వాడవలసిన సమయాన్ని రైతులకు తెలియజేసినారు. నానో యూరియా అనేది ఒక ప్రామాణికమైన నానో టెక్నాలజీ ఆధారిత ఎరువు, ఇది ప్రధానంగా నత్రజని పంటలకు సరఫరా చేస్తుంది ఇది సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది వీటి యొక్క ప్రయోజనాలు తక్కువ పరిణామములు ఎక్కువ ఫలితం నేలలో వైదానా నాణ్యతను కాపాడుతుంది.పర్యావరణాకి హానికరం కాదు నానో డీఏపీ అనేది ఒక ముఖ్యమైన సమ్మేళిత ఎరువు దీని ద్వారా పంటలకు నత్రజని మరియు భాస్వరం అందుతుంది. ఇది మొక్కల వృద్ధికి చాలా ఉపయోగపడుతుంది మొక్కల వేరు శాఖల పెరుగుదలకు ఉపయోగపడుతుంది ,మొక్కల మొదటి దశలో బలమైన వృద్ధిని ప్రోత్సహిస్తుంది. పంట దిగుబడి మెరుగవుతుంది. నానో యూరియా ని పంట కాలవందు రెండుసార్లు పిచికారి చేసుకోవాల్సింది



,మొదటి పిచికారి 30 నుండి 35 రోజుల పంట విత్తన కాలం నుండి చేసుకోవచ్చు. రెండవ పిచికారి 20 నుండి 25 రోజుల వ్యవధిలో లేదా పూత కాలానికి పిచికారి చేసుకోవచ్చని తెలిపినారు. నానో యూరియా మరియు నానో డీఏపీ లీటర్ నీటికీ 2– 4 మిల్లి లీటర్ కలిపి న మిశ్రమాన్ని పిచికారి చేయవలెను.నానో యూరియా ఎకరానికి 250 ఎం.ల్ మరియు డిఏపి 500ఎం.ల్ ఎకరానికి సరిపడుతుంది అని తెలియజేసినారు.




# బిజినెస్





## అనుభవం లేనివారికి బెస్ట్ మ్యూచువల్ ఫండ్స్..



కొత్తగా పెట్టుబడి పెట్టేవారు, పెద్దగా అనుభవం లేనివారు ఎప్పుడూ పెట్టుబడి పెట్టడానికి మంచి మ్యూచువల్ ఫండ్ల కోసం వెతుకుతుంటారు. తమ పెట్టుబడి ప్రయాణం మొదలు పెడుతున్నప్పుడు లేదా అదనపు డబ్బును ఎక్కడ పెట్టాలి అనుకున్నప్పుడు, స్నేహితులను లేదా సహోద్యోగులను అడుగుతుంటారు. కొన్ని మ్యూచువల్ ఫండ్ ఫోరమ్‌లలో మంచి పథకాల గురించి వాకబు చేస్తారు. అలాంటి వారి కోసమే ఈ సమాచారం. స్నేహితులు లేదా సహోద్యోగులు తమకు నచ్చిన లేదా తాము పెట్టుబడి పెట్టిన పథకాల పేర్లు చెప్పొచ్చు. మళ్ళీ, ఆ పథకాలు మీకు నిజంగా సరిపోతాయనే గ్యారెంటీ లేదు. అందుకే ఈటీ మ్యూచువల్ ఫండ్స్ మంచి మ్యూచువల్ ఫండ్ పథకాల జాబితాను విడుదల చేయాలని నిర్ణయించింది. మేము ఐదు వేర్వేరు ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ కేటగిరీల నుండి అగ్రెసివ్ హైబ్రిడ్, లార్జ్ క్యాప్, మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్, ఫ్లెక్సీ క్యాప్ పథకాల నుండి ఒక్కొక్కటి రెండు పథకాలను ఎంపిక చేశాం. ఇవి సాధారణ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులకు సరిపోతాయని నమ్ముతున్నాం. మీకు మంచి పథకం ఎంచుకునేలా చివరి వరకు చదవండి. ఈ పథకాలు ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో కొత్తవారికి అనుకూలం. ఈ పథకాలు ఈక్విటీ (65–80%) రుణంలో (20–35%) పెట్టుబడి పెడతాయి. ఈ హైబ్రిడ్ పోర్ట్‌ఫోలియో కారణంగా, ఇవి స్వచ్ఛమైన ఈక్విటీ పథకాల కంటే తక్కువ అస్థిరత ప్రదర్శిస్తాయి. తక్కువ అస్థిరతతో దీర్ఘకాలిక సంపదను సృష్టించాలనుకునే ఈక్విటీ పెట్టుబడిదారులకు అగ్రెసివ్ హైబ్రిడ్ పథకాలు ఉత్తమ పెట్టుబడి మార్గం. కొంతమంది

ఈక్విటీ పెట్టుబడిదారులు స్టాక్‌లలో పెట్టుబడి పెడుతున్నప్పుడు కూడా సురక్షితంగా ఉండాలనుకుంటారు. లార్జ్ క్యాప్ పథకాలు అటువంటి వారికి ఉద్దేశించబడ్డాయి. ఈ పథకాలు టాప్ 100 స్టాక్‌లలో పెట్టుబడి పెడతాయి. ఇవి ఇతర స్వచ్ఛమైన ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ పథకాల కంటే సాపేక్షంగా సురక్షితం. మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ పథకాల కంటే ఇవి తక్కువ అస్థిరత కలిగి ఉంటాయి. సంక్షిప్తంగా, మీరు సాపేక్ష స్థిరత్వంతో నిరాడంబరమైన రాబడి కోసం చూస్తున్నట్లయితే లార్జ్ క్యాప్ పథకాలలో పెట్టుబడి పెట్టాలి. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టాలనుకునే సాధారణ ఈక్విటీ పెట్టుబడిదారు (మధ్యస్థ రిస్క్ అపిటైట్ ఉన్నవారు) ఫ్లెక్సీ క్యాప్ మ్యూచువల్ ఫండ్ల (లేదా డైవర్సిఫైడ్ ఈక్విటీ పథకాలు)కు మించి చూడనవసరం లేదు.

ఈ పథకాలు ఫండ్ మేనేజర్ ఆలోచనల ఆధారంగా మార్కెట్ క్యాపిటలైజేషన్లు, రంగాలలో పెట్టుబడి పెడతాయి. సాధారణ పెట్టుబడిదారు ఈ పథకాలలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఏ రంగంలోనైనా, స్టాక్ కేటగిరీలలోనైనా పెరుగుదల నుండి ప్రయోజనం పొందగలరు.

## భారత మార్కెట్లకు అమెరికా సంస్థ టోకరా

భారత స్టాక్ మార్కెట్లలోని లొసుగులను ఆధారంగా చేసుకొని అమెరికా ట్రేడింగ్ సంస్థ జెన్ స్ట్రీట్ భారత మార్కెట్లో భారీ మొత్తాన్ని టెక్నికల్‌గా కొల్లగొట్టింది. ఎట్టకేలకు ఇది బయట పడటంతో ఆ సంస్థ భారత మార్కెట్లలో పాల్గొనకుండా సెబీ నిషేధం విధించింది. అదే విధంగా జెన్‌స్ట్రీట్ సంపాదించిన లాభం మొత్తాన్ని ఎస్క్రో అకౌంట్స్‌లో జమ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా క్యాష్ మార్కెట్లలో షేర్ల ధర స్వల్ప పెరుగుదల కూడా షేరు ఆప్షన్స్‌పై ఎక్కువ ప్రభావం చూపుతుంది.

అదే విధంగా మార్కెట్ సూచీల్లో భాగమైన షేర్ల ధరలు క్యాష్, ఫ్యూచర్స్‌లో పెరిగినా లేదా తగ్గినా సదరు ఇండెక్స్ ఆప్షన్స్ విలువలో ఎక్కువ మార్పులు చోటు చేసుకొంటాయి. ఈ విషయాన్ని గ్రహించిన జెన్ స్ట్రీట్ పలు వ్యూహాలతో భారత మార్కెట్లో ట్రేడింగ్ చేసింది. మోసపూరిత ఈ ట్రేడింగ్‌ల కోసం భారత్‌లో జెన్ స్ట్రీట్ ఆసియా ట్రేడింగ్ లిమిటెడ్, జెన్ స్ట్రీట్ ఇండియా ట్రేడింగ్ ప్రయివేటు లిమిటెడ్, జెన్ స్ట్రీట్ ఆసియా ఎల్ఎల్‌సీ అనే సంస్థలను రిజిస్టర్ చేసింది. ఒక కంపెనీ షేర్లను పెంచడం, తగ్గించడం చేసి దాని ఆధారంగా ఆప్షన్స్ సూచీల్లో ట్రేడింగ్ చేసి భారీగా కొల్లగొట్టింది. ఈ విధంగా 2023 జనవరి నుంచి 2025 మార్చి 31 వరకు రూ.43,289 కోట్ల లాభాలను సంపాదించింది. కేవలం 21 రోజుల్లో రూ.4,843 కోట్ల ఆదాయాలను సంపాదించిందని సెబీ ప్రాథమికం గా గుర్తించింది. 2024 జనవరి 17వ తేదీ సహా మరో 14 బ్యాంక్ నిఫ్టీ ఎక్స్‌పైరీ డేట్లలో జెన్ స్ట్రీట్ అనుసరించిన విధానాలను సెబీ విశ్లేషించి.. ఈ మోసాన్ని గుర్తించింది. ఒక సంస్థ క్యాష్, ఫ్యూచర్ మార్కెట్లలో ఆర్డర్లు పెట్టడం, లావాదేవీలు చేయడం చేస్తుంటే.. అదే సమయంలో మరో సంస్థ ఆప్షన్స్ మా ర్కెట్లో దానికి అనుగుణంగా కార్యకలాపాలు నిర్వహించేదని సెబీ విశ్లేషించింది.

# 9 నెలలుగా ఎదురుచూస్తున్న

## రోజు రానే వచ్చింది.. రికార్డు స్థాయికి భారత్..!




ప్రపంచంలో అత్యధిక ఫారెక్స్ నిల్వలు కలిగిన నాల్గవ దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది. చైనా, జపాన్, స్విట్జర్లాండ్ మాత్రమే భారతదేశం కంటే ముందు ఉన్నాయి. భారతదేశ కేంద్ర బ్యాంకు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇలాంటి గణాంకాలను విడుదల చేసింది. మరోవైపు, భారతదేశ విదేశీ కరెన్సీ ఆస్తులు భారీగా పెరిగాయి. భారతదేశం గత 9 నెలలుగా ఎదురుచూస్తున్న రోజు చివరకు రానే వచ్చింది. అక్టోబర్ 2024 తర్వాత మొదటిసారిగా, దేశ ఫారెక్స్ నిల్వలు 700 బిలియన్ డాలర్లను దాటాయి. జీవితకాల గరిష్ట రికార్డును బద్దలు కొట్టడానికి భారతదేశానికి ఇంకా 2 బిలియన్ డాలర్లు అవసరం. మునుపటి విదేశీ మారక నిల్వలలో 1 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ తగ్గుదల లేకపోతే ఈ అంతరం ఇంకా తక్కువగా ఉండేది. ఈ ఏడాది భారతదేశ విదేశీ మారక నిల్వలు 58.39 బిలియన్ డాలర్లు పెరిగాయి. ప్రత్యేకత ఏమిటంటే



ప్రపంచంలోని చాలా దేశాల వద్ద ఇంత మొత్తం విదేశీ మారక నిల్వలు లేవు. ప్రపంచంలో అత్యధిక ఫారెక్స్ నిల్వలు కలిగిన నాల్గవ దేశం భారతదేశం. చైనా, జపాన్, స్విట్జర్లాండ్ మాత్రమే భారతదేశం కంటే ముందు ఉన్నాయి. దేశ కేంద్ర బ్యాంకు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ గణాంకాలను విడుదల చేసింది. RBI డేటా ప్రకారం, దేశ ఫారెక్స్ నిల్వలు $700 బిలియన్లను దాటాయి. జూన్ 27తో ముగిసిన వారంలో, ఇది $4.84 బిలియన్లు పెరిగి $702.78 బిలియన్లకు చేరుకుంది.

అన్నింటికంటే, అక్టోబర్ 2024లో, భారతదేశ ఫారెక్స్ నిల్వలు $700 బిలియన్లను దాటినట్లు కనిపించింది. అంటే దేశ ఫారెక్స్ నిల్వలు 9 నెలల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అయితే, దేశ ఫారెక్స్ నిల్వల ఆల్-టైమ్ హై రికార్డును బద్దలు కొట్టడానికి $2 బిలియన్లకు పైగా అవసరం. దీనిని వచ్చే వారం దాటవచ్చు. సెప్టెంబర్ 2024 చివరి నాటికి విదేశీ మారక నిల్వలు ఆల్-టైమ్ హై $704.88 బిలియన్లకు చేరుకున్నాయి. మునుపటి వారంలో, విదేశీ మారక నిల్వలు $1.01 బిలియన్లు తగ్గి $ 697.93 బిలియన్లకు చేరుకున్నాయి. మరోవైపు, భారతదేశ విదేశీ కరెన్సీ ఆస్తులు భారీగా పెరిగాయి. జూన్ 27తో ముగిసిన వారంలో ఈ నిల్వలలో అతిపెద్ద భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 5.75 బిలియన్ డాలర్లు పెరిగి, 594.82 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బిఐ శుక్రవారం(జూలై 04) తెలిపింది. డాలర్ పరంగా వ్యక్తీకరించిన విదేశీ కరెన్సీ ఆస్తులలో విదేశీ మారక నిల్వలలో ఉంచిన యూరో, పౌండ్, యెన్ వంటి యుఎస్ కాని యూనిట్ల పెరుగుదల లేదా తరుగుదల ప్రభావం ఉంటుంది. దీంతో పాటు, జూన్ 27తో ముగిసిన వారంలో బంగారు నిల్వలు 1.23 బిలియన్ డాలర్ల తగ్గుదలను చూశాయని రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. ఆ తర్వాత దేశ బంగారు నిల్వలు 84.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఎస్‌డిఆర్ 158 మిలియన్ డాలర్లు పెరిగి 18.83 బిలియన్ డాలర్లకు చేరుకుందని సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. దీనితో పాటు, ఐఎంఎఫ్ వద్ద భారతదేశ నిల్వలు కూడా 176 మిలియన్ డాలర్లు పెరిగి 4.62 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

## యూఎస్‌పై ప్రతీకార సుంకాలను విధించాలి

అమెరికా టారిఫ్ చర్యలపై భారత్ ఎట్టకేలకు స్పందించింది. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూటీఓ) నిబంధనల కింద అమెరికాపై ప్రతీకార డ్యూటీలను విధించాలని ప్రతిపాదించింది. ఆటోమొబైల్ రంగంపై రక్షణ చర్యల పేరుతో అమెరికా విధించిన టారిఫ్‌లపై తాజాగా ప్రతిస్పందించింది. 26 మార్చి 2025 నుండి భారతదేశం నుంచి ప్యాసింజర్ వాహనాలు, లైట్ ట్రక్కులు, నిర్దిష్ట ఆటో భాగాలపై 25 శాతం అడ్ వాలోరెమ్ టారిఫ్‌ను విధించింది, ఇవి మే 3 నుంచి అమలులోకి వచ్చాయి. ఈ చర్యలు ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) నిబంధనల ఉల్లంఘన కిందికి వస్తాయని భారత్ పేర్కొంది. ముఖ్యంగా జనరల్ అగ్రిమెంట్ ఆన్ ట్రేడ్ అండ్ టారిఫ్ (గాట్) 1994, సేఫ్‌గార్డ్స్ అగ్రిమెంట్‌కు విరుద్ధంగా ఉన్నాయని వాదిస్తోంది. ఈ టారిఫ్‌లతో భారతదేశం నుంచి యూఎస్‌కు వెళ్లే సుమారు 2,895 మిలియన్ డాలర్ల వార్షిక ఎగుమతులను ప్రభావితం చేస్తాయని అంచనా. ఈ టారిఫ్‌లపై చర్చల కోసం యూఎస్‌తో సంప్రదింపులు జరపాలని డబ్ల్యూటీఓను భారత్ కోరింది. దీనిపై అమెరికా స్పందించాల్సి ఉంది.

## గుజరాత్ లో పని గంటలు పెంపు

బీజేపీ పాలనలో పని గంటల విషయంలో కార్మికులు ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా, రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాక్టరీలలో ఇప్పటికీ కార్మికులు ఎనిమిది గంటలకు మించి మరీ పని చేస్తున్నారు. తాజాగా గుజరాత్ ప్రభుత్వం ఫ్యాక్టరీ కార్మికుల పని గంటలను 9గంటల నుంచి 12 గంటల వరకు పెంచింది. అంతేకాదు, మహిళల కోసం కొత్తగా నైట్ షిఫ్టులను తీసుకొచ్చింది. ఈ మేరకు సంబంధిత చట్టంలో పలు మార్పులను తీసుకొచ్చింది. ఇదంతా కార్మికుల ఇష్టం మీదే ఆధారపడి ఉంటుందనీ, వారి నుంచి లిఖితపూర్వక అనుమతి తీసుకున్న తర్వాతే జరుగుతుందని ప్రభుత్వం ఆర్డినెన్స్‌లో వివరించింది. అయితే, ప్రభుత్వ తాజా చర్యపై కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కేవలం పరిశ్రమలకు ప్రయోజనం కలిగించాలన్న ఏకైక లక్ష్యంతోనే పని గంటలను పెంచుతూ ప్రభుత్వం ఈ మార్పు తీసుకొచ్చిందని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. రెట్టింపు చెల్లింపుల పేరుతో కార్మికులను రోబోలుగా, యంత్రాలుగా చూస్తున్నదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి. రాష్ట్రంలో ఫ్యాక్టరీ కార్మికుల పని గంటలకు సంబంధించి గుజరాత్ ప్రభుత్వం కొన్ని మార్పులను తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ఫ్యాక్టరీల చట్టం, 1948లోని కీలక నిబంధనలను సవరించింది. ఈ మేరకు కార్మికుల రోజువారీ పని గంటలను 9 గంటల నుంచి 12 గంటల వరకు అనుమతించే ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చింది. అదే సమయంలో వారపు పని పరిమితిని 48 గంటలకు పరిమితం చేసింది. కార్మిక, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి శాఖ ఈనెల 1న ఫ్యాక్టరీల (గుజరాత్ సవరణ) ఆర్డినెన్స్, 2025ను జారీ చేసింది. అలాగే, ఈ ఆర్డినెన్స్ కొన్ని షరతులకు లోబడి మహిళలను రాత్రి షిఫ్టుల్లో నియమించుకోవటానికి అనుమతించనున్నది.



## ఎల్ఐసీ నుంచి రెండు కొత్త బీమా పథకాలు

దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ కొత్తగా రెండు ప్లాన్లను ఆవిష్కరించింది. నవ జీవన్ శ్రీ, నవ జీవన్ శ్రీ సింగిల్ ప్రీమియం ప్లాన్లను అందుబాటులోకి తెచ్చినట్టు ఆ ప్రభుత్వ రంగ సంస్థ శుక్రవారం వెల్లడించింది. రెండూ నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్, ఇండివి డ్యువల్ లైఫ్ ఇన్సూరెన్స్ సేవింగ్ స్కీములని పేర్కొంది. ఈ ప్లాన్లు జులై 4 నుంచి 2026 మార్చి 31 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. ”ఈ రెండు పథకాలు పాలసీదారుల పెట్టుబడికి భద్రతతో పాటు స్థిరమైన వడ్డీ లాభాలు కోరుకునే వారికి అనుకూలంగా ఉంటాయి. జీవిత బీమా రక్షణ కూడా అందిస్తాయి. ఈ పాలసీలో నెలకు రూ.10వేల చొప్పున 10 ఏండ్ల పాటు దాదాపు రూ.11 లక్షలు చెల్లిస్తే.. పాలసీ టర్మ్‌ను 20 ఏండ్లు ఎంచుకుంటే.. దాదాపు రూ.26 లక్షల మొత్తం చేతికి రానుందని అంచనా. నవ జీవన్ శ్రీ సింగిల్ ప్రీమియం ఒకేసారి మొత్తం ప్రీమియం చెల్లించగలిగే వారికి ఇది ఉత్తమ ఎంపిక. 30 రోజుల వయసు నుంచీ 60 ఏండ్ల వరకు ఉన్న వ్యక్తులు ఈ పాలసీకి అర్హులు. మెచ్యూరిటీ వయసు 18 ఏండ్ల నుంచి గరిష్టంగా 75 ఏండ్ల వరకు ఉండొచ్చు. పాలసీ వ్యవధి కనిష్టంగా ఐదేండ్లు, గరిష్టంగా 20 ఏండ్ల వరకు ఉండేలా డిజైన్ చేశారు. కనీస హామీ మొత్తం రూ.1 లక్ష కాగా.. గరిష్ట పరిమితి ఉండదు.” అని ఎల్ఐసీ తెలిపింది.

## జునోటిక్ వ్యాధులతో జర జాగ్రత్త !

అనాదిగా మనిషికి, పశుపక్ష్యాదులకు మధ్య అవిభాజ్య సంబంధం బలపడింది. గ్రామీణ వ్యవసాయ కుటుంబంలో ఎడ్లు, బర్రెలు, మేకలు, గొర్రెలు, కోళ్లు, కుక్కలు, పిల్లులు, బాతులు, పక్షులు, గుర్రాలు, పందులు, కుందేళ్లు మొదలైన పెంపుడు జంతువులు భాగమై ఉంటాయి. ఈ పెంపుడు జంతువులతో మానవులు ప్రేమను పంచుకుంటూ, వాటిని కుటుంబ సభ్యులుగా భావిస్తూ, వాటి ఆలనాపాలనా చూసుకుంటూ, ఎత్తుకొని ముద్దు చేస్తూ, భుజాన వేసుకొని తిరుగుతూ ఉంటారు. ఇలాంటి సాదు జంతువులు వ్యాధికారక సూక్ష్మజీవులైన బ్యాక్టీరియా, వైరస్, ఫంగీ, పరాన్నజీవులతో ఇన్ఫెక్ట్ అయితే ఆయా జంతువుల నుంచి మానవులకు కొన్ని ప్రమాదకర వ్యాధులు సంక్రమిస్తాయి. ఈ విధంగా జంతువుల నుంచి మనుషులకు (జునోటిక్) లేదా మనుషుల నుంచి జంతువులకు సంక్రమించే (రివర్స్ జునోటిక్) వ్యాధులను “జునోటిక్ వ్యాధులు”గా పిలుస్తాం. దాదాపు 130 రకాల సూక్ష్మజీవులు, 60 వరకు పరాన్నజీవుల వల్ల దాదాపు 250 రకాల జునోటిక్ వ్యాధులు సోకుతాయని వెల్లడయ్యింది. . ప్రుంచవ్యాప్తంగా 114కు పైగా దేశాల్లో జునేటిక్ వ్యాధుల బెడద అధికంగా నమోదు అవుతున్నాయి. ప్రతి 10 వ్యాధుల్లో 6 జునోటిక్ సంబంధ వ్యాధులే ఉన్నాయని తెలుస్తున్నది. జునోటిక్ వ్యాధుల పట్ల సంపూర్ణ అవగాహన, నివారణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలను చర్చించే వేదికలుగా ప్రతి ఏట 06 జూలై రోజున “ప్రపంచ జునోసిస్ దినం (వరల్డ్ జునోసిస్ డే)” పాటించనట ఆనవాయితీగా మారింది. 06 జూలై 1885 రోజున “లూయీ పాశ్చర్” అను ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు తొలిసారి పిచ్చి కుక్క కరిచిన వ్యక్తికి ఆంటీ రాబిస్ టీకా ఇవ్వడం జరిగింది. ఈ విప్లవాత్మకమైన ఘనతకు గుర్తుగా ప్రతి ఏట 06 జూలైన ప్రపంచ జునోసిస్ దినం పాటించడం పరిపాటి అయ్యింది. ప్రపంచ జునోసిస్ దినం–2025 ఇతివృత్తంగా “ఒకే ప్రపంచం, ఒకే ఆరోగ్యం : జునోటిక్ వ్యాధులను నిరోధించడం (వన్ వరల్డ్, వన్ హెల్త్ : ప్రివెంట్ జునోసిస్)” అను అంశాన్ని తీసుకున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనం ప్రకారం 61 శాతం వ్యాధులు జునోటిక్ సంబంధమైనవే అని, దాదాపు 1400 వ్యాధికారక సుక్ష్మజీవులు లేదా పాథోజెన్స్ పలు రకాల జంతువులను ఇన్ఫెక్ట్ చేస్తాయని, గత దశాబ్ద కాలంలో కరోనా లాంటి 75 శాతం కొత్త జునోటిక్ వ్యాధులే ఉన్నాయని తేల్చారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 మిలియన్ల ప్రజలు సాదు జంతువులతో సహజీవనం చేస్తున్నారు. ఈగలు, దోమలు, పేలు, కీటకాలతో కూడా జునోటిక్ వ్యాధులు సంక్రమించవచ్చు. గతంలో మిలియన్ల ప్రజల మరణాలకు కారణం అయిన బొవైన్ టిబీ, బుబోనిక్ ప్లేగ్, గ్లార్స్, డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా లాంటి వ్యాధులు కూడా జునోటిక్ సంబంధమైనవా మాత్రమే అని తెలుసుకోవాలి. ప్రత్యక్షంగా వ్యాధికారక బ్యాక్టీరియా లేదా వైరస్ సోకిన పెంపుడు జంతువుల లాలాజలం, మూత్రం, మలం, రక్తం, శ్లేష్మం లాంటివని మనుషులు తాకినపుడు జునోటిక్ వ్యాధులు సోకుతాయి. పెంపుడు జంతువులను తాకినా, సమీపంలో గడిపినా, గోర్లతో గీకినా కూడా ఈ వ్యాధులు రావచ్చు. కలుషిత, పూర్తిగా ఉడకని ఆహారం (మాంసం, గుడ్లు, పాలు, జంతువులు ముట్టిన పండ్లు) తీసుకున్నపుడు కూడా ఈ వ్యాధులు రావచ్చు. పచ్చి పాలు తాగినా జునేచిక్ వ్యాధులు రావచ్చని, వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్న వ్యక్తులకు కూడా జునోటిక్ వ్యాధులు సులభంగా సోకుతాయి. భారత్‌లో జునోటిక్ వ్యాధుల బెడద అధికంగా కనిపిస్తున్నది. సాదు జంతువులు, జంతు ప్రయోగశాలలు, వ్యాధి నిర్ధారణ కేంద్రాలు, పశు వైద్యులు, చర్మం/తోళ్ళ పరిశ్రమలు, ధాన్య గిడ్డంగులు జునోటిక్ వ్యాధులకు కారణాలుగా నిలుస్తున్నాయని హెచ్చరిస్తున్నారు. పాడి పంటలు, సాదు జంతువులే జీవనోపాధులుగా గడుపుతున్న పేద కుటుంబాలకు జునోటిక్ వ్యాధుల సమస్యలు అధికంగా ఉంటున్నాయి. జునోటిక్ వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. జంతువులను తాకిన ప్రతిసారా చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలి. దోమలు, ఈగలు లాంటివని రాకుండా జాగ్రత్త పడాలి. పచ్చి పాలు తాగడం మానేయాలి. ఆహారాన్ని పూర్తిగా ఉడికించాలి. వంట సామాగ్రిని శుభ్రంగా కడగాలి. చనిపోయిన జంతువులను భూమిలో పాతి పెట్టాలి. జంతువులను తాకు సందర్భాల్లో మాస్కులు, చేతి గ్లౌజులు ధరించాలి. అధిక కాలం ఫ్రిజ్‌లో నిలువ ఉంచిన ఆహారాన్ని తీసుకోరాదు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలి. వీధి కుక్కలతో జాగ్రత్తగా ఉండాలి. జంతు మలమూత్రాలతో నీరు కలుషితం కాకుండా చూసుకోవాలి. త్రాగే నీటిని మరిగించి వాడాలి. గర్భిణులు, శిశువులు, వృద్ధులు, అవయవ మార్పిడి చేయించుకున్న వారు, మధుమేహం గల వారు, ఆల్కహాల్ సేవించే వారు జునోటిక్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. పెంపుడు జంతువులతో జాగ్రత్తగా మసులుకుంటూ, జీవనోపాధులను పొందుతూ, జునోటిక్ వ్యాధులకు దూరంగా, ఆరోగ్యకర కుటుంబాలకు దగ్గరగా జీవిద్దాం, జంతు సంబంధ వ్యాధులను పొలిమేరలు దాటిద్దాం.

# జాతీయం – అంతర్జాతీయం



## ట్రంప్ వద్ద ప్రధాని మోడీ తల వంచుతారు

జులై 9న ప్రతీకార సుంకాలపై డెడ్ లైన్ ముగియనుంది. ఈక్రమంలో కేంద్రమంత్రి పియూష్ గోయల్, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మధ్య కౌంటర్ వార్ నడుస్తోంది. నిన్న ఢిల్లీలో జరిగిన ఓ వ్యాపార సమావేశంలో మాట్లాడిన వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్.. 'భారత్ ఎప్పుడూ డెడ్‌లైన్‌ల ఆధారంగా ఒప్పందాలు కుదుర్చుకోదు. రైతులు, డెయిరీ రంగ ప్రయోజనాలు కాపాడే విధంగా, పరస్పర లాభదాయకమైన ఒప్పందం అయితేనే ముందుకు సాగుతాం' అని స్పష్టం చేశారు. ఆయన వ్యాఖ్యలను రాహుల్ గాంధీ విమర్శించారు. ప్రధాని మోదీ ఆ డెడ్‌లైన్‌కు ముందు కచ్చితంగా ట్రంప్ వద్ద తల వంచుతారని ట్విటర్ వేదికగా ఎద్దేవా చేశారు. ఇప్పటికే అనేక విషయాల్లో యూఎస్ నిర్ణయాలకు కేంద్ర ప్రభుత్వం తలొగ్గిందని, మరోమారు అదే వైఖరిని ప్రదర్శించబోతుందని శనివారం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. ఈ టారిఫ్ వివాదం మొదలైనప్పటి నుంచి రెండు దేశాల మధ్య వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా డెయిరీ, వ్యవసాయ రంగాల్లోకి భారత మార్కెట్ ప్రవేశానికి ఒత్తిడి తెస్తున్నప్పటికీ, భారత్ తన స్థానిక వ్యవసాయ, పాల ఉత్పత్తిదారుల ప్రయోజనాల కోసం టారిఫ్ తగ్గించడానికి నిరాకరిస్తోంది. ఇదే సమయంలో భారత్ కార్మికాధారిత రంగాలు టెక్స్ టైల్, ఆభరణాలు, లెదర్, కెమికల్స్ వంటివాటిలో అమెరికా మార్కెట్‌లోకి ప్రవేశానికి అవకాశం కోరుతోంది.

## వివాదాస్పద నిర్మాణంగా ఆదేశించలేం

న్యూఢిల్లీ : యూపీలోని మధురలో గల షాహి ఈద్గా మసీదును వివాదాస్పద నిర్మాణంగా పేర్కొనాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అలహాబాద్ కోర్టు తిరస్కరించింది. షాహి ఈద్గా మసీదును వివాదాస్పద నిర్మాణంగా పేర్కొనాలని కోరుతూ న్యాయవాది ప్రతాప్‌సింగ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ మిశ్రా ధర్మాసనం విచారణం జరిపింది. సదరు పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఈ పిటిషన్‌పై మసీదు తరఫు వాదనలు వినిపించిన న్యాయవాది.. పిటిషనర్ లేవనెత్తిన అంశాలను తప్పుబట్టారు. పిటిషనర్.. బ్యాక్‌డోర్ ద్వారా కొత్త కేసును ప్రవేశపెట్టాలనీ చూస్తున్నారనీ, షాహి మసీదు ఈద్గా ఒక మసీదు అనే అంగీకరించిన వాస్తవాన్ని తిరస్కరించటానికి ప్రయత్నిస్తున్నారని వాదించారు. వాదనలన్నీ విన్న అలహాబాద్ హైకోర్టు ధర్మాసనం పిటిషన్‌ను తిరస్కరించింది. పిటిషనర్ అభ్యర్థించినట్టుగా షాహి మసీదు ఈద్గాను తీర్పులు, ఉత్తర్వులలో వివాదాస్పద నిర్మాణంగా సూచించాలని ఎలాంటి ఆదేశాలూ జారీ చేయటం మంచిది, ఉపయోగకరం కాదని జస్టిస్ మిశ్రా వివరించారు. ఈ కేసుకు సంబంధించి అలహాబాద్ హైకోర్టు ప్రస్తుతం 18 వ్యాజ్యాలను విచారిస్తున్నది. ఇవి.. మధురలోని శ్రీకృష్ణ జన్మభూమి ఆలయ ప్రాంగణంలో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు కృష్ణుడి ఆలయాన్ని కూల్చివేసి దానిపై మసీదును నిర్మించాడని పిటిషనర్లు తమ దావాలలో ఆరోపించారు. కాగా, మసీదును తనిఖీ చేయటానికి కోర్టు కమిషనర్‌ను నియమించాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను 2023, డిసెంబర్‌లో హైకోర్టు అనుమతించగా.. గతేడాది జనవరిలో సుప్రీంకోర్టు ఈ నిర్ణయాన్ని నిలిపివేసిన విషయం విదితమే.

## బలవంతపు భూసేకరణపై ఆగ్రహం



బెంగళూరు : వ్యవసాయ భూములను బలవంతంగా సేకరించడాన్ని వ్యతిరేకిస్తూ వేలాది మంది రైతులు, కార్మికులు ఫ్రీడమ్ పార్క్ వద్ద ఆందోళనకు దిగారు. శుక్రవారం అక్కడ జరిగిన నిరసన కార్యక్రమంలో రైతు నేతలు విజ్జూకృష్ణన్, రాకేశ్ తికాయత్, తదితరులు వారికి సంఘీభావం తెలిపారు. కర్నాటకలోని దేవనహళ్లిలోని చన్నరాయపట్నంలోగల 13 గ్రామాలలో విస్తరించి ఉన్న 1777 ఎకరాల బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా 2022 నుంచి 1186 రోజులుగా పోరాటం కొనసాగుతోంది. ఈ వ్యవసాయ భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ జరిగిన పోరాటం నేడు ఒక నమూనాగా మారింది. ఏఐకేఎస్‌కు అనుబంధంగా ఉన్న కర్నాటక ప్రాంతీయ రైతు సంఘం ప్రారంభించిన పోరాటం నేడు విస్తృత ఐక్య పోరాటంగా ఉద్భవించింది. సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల క్రూరమైన పోలీసు చర్యను ప్రారంభించింది. నాయకులతో సహా అనేక మంది నిరసనకారులను అరెస్టు చేసింది. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న అదే సిద్ధరామయ్య అప్పట్లో రైతులు, కార్మికుల నిరసన పట్ల స్పందించారు. తమ ప్రభుత్వం వస్తే భూసేకరణ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకుంటామని హామీ ఇచ్చారు. ఆందోళన కొనసాగిస్తున్న రైతులు, కార్మికులకు ఏఐకేఎస్ నాయకులు గురువారం సంఘీభావం తెలిపారు. శుక్రవారం కూడా వారి ఆందోళనలో పాలుపంచుకున్నారు. దీంతో రైతు నేత లను రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలి చింది.

భూసేకరణ ప్రక్రియను నిలిపివేయాలని నిర్ణయిం చింది. తదుపరి సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామని కర్నాటక సీఎం హామీ ఇచ్చారు.

## టిబెట్ విషయంలో జోక్యం వద్దు!

బీజింగ్ : టిబెట్ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని చైనా, భారత్‌కు సూచించింది. టిబెట్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడాన్ని నిలిపివేయాలని, అలాగే చైనాతో అభివృద్ధి సంబంధాలు దెబ్బతినకుండా చూడాలని ఆశిస్తు న్నట్లు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం తెలిపింది. ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ ఒక ప్రకటన జారీ చేశారు. తన మాటలు, చేతల విషయంలో భారత్ అప్రమత్తతతో వ్యవహరించాలని ఆశిస్తున్నట్లు ఆ ప్రకటన పేర్కొంది. చైనా అంతర్గత వ్యవహారాల్లో, అలాగే జియాంగ్ (టిబెట్) సంబంధిత అంశాల్లో జోక్యం చేసుకోవద్దని కోరింది. తద్వారా చైనా–భారత్ సంబంధాల మెరుగుదలపై, అభివృద్ధిపై ఎలాంటి ప్రభావం పడకుండా చూసుకోవాలని సూచించింది. భారత్ మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలకు చైనా అభ్యంతరం తెలియచేసింది. రిజిజు వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నకు మావో నింగ్ పై రీతిన స్పందించారు. దలైలామా వారసుడి ఎంపిక ఆయన ఆకాంక్షలకు తగినట్లుగానే సాగుతుందని మంత్రి రిజిజు వ్యాఖ్యానించారు.

## గాజాలో మితిమీరిన ఇజ్రాయిల్ ఆకృత్యాలు..

గాజాలో ఇజ్రాయిల్ ఆకృత్యాలకు హద్దుపద్దు లేకుండా పోతుంది. పాలస్తీయన్ల హతమే లక్ష్యంగా ఇజ్రాయిల్ సేనలు భీకర దాడులు చేస్తుంది. మరో పక్క ప్రజలకు నిత్యవసర సరకులు అందకుండా అడ్డంకులు సృష్టిస్తుంది. అంతేకాకుండా పలు దిగ్గజ కంపెనీల సహకారంతో దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. తాజాగా మరో మోసపూరిత పన్నాగం వెలుగులోకి వచ్చింది. అమెరికా, ఇజ్రాయెల్‌ల మద్దతు ఉన్న దాతృత్వ సంస్థ, గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ (జీహెచ్ఎఫ్) పాలస్తీనీయులకు ఆహారం సరఫరా చేసే కేంద్రాలను ఏర్పాటుచేసింది. అయితే..

శరణార్థులు ఆహారం కోసం వస్తున్న సమయంలో ఆ కేంద్రాల వద్ద మహిళలు, వృద్ధులు, పిల్లలపై భద్రతా సిబ్బంది కాల్పులు జరిపారని మాజీ సెక్యూరిటీ కాంట్రాక్టర్ ఓ మీడియా సంస్థకు తెలిపారు. ఎవరికీ ఎటువంటి ముప్పు కలిగించని, ఆకలితో అలమటిస్తున్న పౌరులపై కాల్పులు జరపడంతో వారు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొన్నిచోట్ల ప్రజలు ఆహారం కోసం వచ్చే మార్గంలో కాకుండా పక్కకు వెళ్తుండడంతో వారిని అదుపు చేయడానికి ఇజ్రాయెల్ సైన్యం కాల్పులు జరిపిందని

.. అయితే ఈ ఘటనల్లో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని తెలిపింది. ఈవిషయంపై పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించింది. అయితే ఈ ఆరోపణలను గాజా మానవతా సంస్థ(జీహెచ్ఎఫ్) ఖండించింది. ఆహార పంపిణీ కేంద్రాల వద్ద పౌరులపై ఎలాంటి కాల్పులు జరగలేదని వివరణ ఇచ్చింది.

సహాయ కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన కెమెరాలలో రికార్డు అయిన దృశ్యాల ప్రకారం.. అధిక ఆహారం చేజిక్కించుకోవాలన్న ఆతృతలో పలువురు పాలస్తీనియన్లు ప్రమాదకరమైన ఆయుధాలతో సిబ్బందిపై దాడికి ప్రయత్నించారని..వారిని నిలువరించడానికి ఎదురుకాల్పులు చేయాల్సి వచ్చిందని పేర్కొంది.

## టేకాఫ్‌కు ముందు కాక్‌పిట్‌లో కుప్పకూలిన పైలట్..

బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఎయిర్ ఇండియాకు చెందిన విమానం మరికాసేపట్లో టేకాఫ్ అవుతుందనంగా కాక్‌పిట్‌లో పైలట్ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. అప్రమత్తమైన సిబ్బంది పైలట్‌ను వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీకి వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం AI2414 బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌లో సిద్ధంగా ఉంది. టేకాఫ్‌కు కొద్దిసేపటి ముందు పైలట్ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అప్రమత్తమైన సిబ్బంది పైలట్‌ను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం పైలట్ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది. అతను వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు ఎయిర్ ఇండియా ప్రతినిధి వెల్లడించారు. ఈ ఘటనతో ఇవాళ తెల్లవారుజామున ఢిల్లీకి రావాల్సిన విమానం ఆలస్యమైంది. ఎయిర్‌లైన్స్ కాక్‌పిట్ సిబ్బందిలోని మరో సభ్యుడు పైలట్ బాధ్యతలు తీసుకున్నట్లు సదరు అధికారి తెలిపారు. 'జులై 4న తెల్లవారుజామున ఢిల్లీకి చేరుకోవాల్సి ఎయిర్ ఇండియా విమానం ఆలస్యమైంది. మా పైలట్లలో ఒకరికి వైద్యపరమైన అత్యవసర పరిస్థితి ఏర్పడింది.

వెంటనే అతడిని స్థానికి ఆసుపత్రికి తరలించాం. అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది. వైద్యులు పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది' అని ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు.

## గాజాలో తీవ్రమైన మానవతా సంక్షోభం

గాజాలో తీవ్రమైన మానవతా సంక్షోభంపై ఐక్యరాజ్య సమితి ( ఐరాస ) సెక్రటరీ జనరల్ అంటోనియో గుట్రేస్ ఆందోళన వ్యక్తం చేశారు. సాదారణ ప్రజల మరణాలను ఆయన ఖండించారు.గత కొన్ని రోజుల్లో ఇజ్రాయెల్ సైన్యం బెదిరింపులకు భయపడి దాదాపు 30 వేల మంది ప్రజలు భద్రత లేకుండా తమ గూడు వదిలి పారిపోవాల్సి వచ్చిందని, ఆశ్రయం, ఆహారం, ఔషధాలు నీరు వంటి ప్రాథమిక అవసరాల్లేవని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆశ్రయం, ఆహారం కోసం వచ్చిన వారిపై జరిగిన దాడుల్లో వేలమంది పాలస్తీనియన్లు మరణించారు, అనేక మంది గాయపడ్డారు. గత కొన్ని రోజుల నుండి గాజాకు ఇంధన సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ఇంక్యుబేటర్లు మూతపడ్డాయి, గాయపడిన వారిని, రోగులను తరలించేందుకు అంబులెన్స్‌లు అందుబాటులో లేని పరిస్థితి, నీటిని శుద్ధి చేయలేని దుస్థితి ఏర్పడింది. ఐరాస, ఇతర సహాయ సంస్థలు నిర్వహిస్తున్న స్వల్ప సహాయ కార్యక్రమాలు కూడా ఆగిపోయే ప్రమాదం ఉందని గుట్రేస్ ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మానవతా చట్టాల ప్రకారం పౌరులను గౌరవించాలి, రక్షించాలి వారి అవసరాలను తీర్చాలని గుట్రేస్ స్పష్టం చేశారు. ప్రజలకు సహాయం అందించేందుకు ఐరాస వద్ద స్పష్టమైన ప్రణాళిక ఉందని, సురక్షితంగా పెద్ద ఎత్తున సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని , ఇజ్రాయిల్‌తో సహా అన్ని పక్షాలు అంతర్జాతీయ చట్టాలను పాటించాలని, వెంటనే శాశ్వత కాల్పుల విరమణ ప్రకటించాలని, బందీలుగా ఉన్నవారిని షరతులు లేకుండా విడిచిపెట్టాలని మరోసారి ఆయన కోరారు.

## హిమాచల్ ప్రదేశ్‌లో ముంచెత్తిన వరదలు



ఉత్తర భారతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురవడంతో వరదలు పోటెత్తాయి. ఈ వరదల కారణంగా 63 మంది చనిపోగా పదుల సంఖ్యలో గల్లంతయ్యారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. అన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దాదాపుగా రూ.400 కోట్ల నష్టం వాటిల్లిందని రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ అధికారులు పేర్కొన్నారు. వరదలో మృతిచెందిన వారి సంఖ్య వందకు పైగా ఉంటుందని స్థానిక మీడియా అంచనా వేస్తోంది. మండి జిల్లా నుంచి 17, కాంగ్రా(13),

చంబా(06), సిమ్లా(05) ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వంద మందికి పైగా గాయపడినట్టు సమాచారం. భయకరంగా వరదలు పోటెత్తడంతో వందలాది ఇండ్లు ధ్వంసం కావడంతో పాటు 14 వంతెనాలు కొట్టుకొనిపోయాయి. కొన్ని ప్రాంతాలలో కొండచరియలు విరిగిపడడంతో పాటు వేల మంది ప్రజలు చలికి గజగజ వణికిపోతున్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.



## అఫ్ఘన్ తాలిబన్ ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించిన మొదటి దేశంగా రష్యా

ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్ ప్రభుత్వాన్ని రష్యా అధికారికంగా గుర్తించింది. దీంతో ఆ అఫ్ఘన్‌లో తాలిబన్ ప్రభుత్వాన్ని గుర్తించిన మొదటి దేశంగా రష్యా నిలిచింది. ఈనెల 3న ఆఫ్ఘనిస్తాన్ కొత్త రాయబారి సమర్పించిన ఆధారాలను అంగీకరించినట్టు రష్యా తెలిపింది. ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి కాబూల్‌లో.. ఆఫ్ఘనిస్తాన్‌లోని రష్యా రాయబారితో సమావేశమైన తర్వాత ఈ నిర్ణయం వచ్చింది. "దీనిని మేము స్వాగతిస్తున్నాం. ఇది సానుకూల ముందడుగు. ఇది రష్యాతో మా సంబంధాన్ని మెరుగుపరుస్తుంది" అని ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకి అన్నారు. తాలిబాన్ దౌత్యవేత్త గుల్ హసన్.. మాస్కోలో కాబూల్ రాయబారి పాత్రను స్వీకరించిన కొద్దిసేపటికే ఈ చర్య రావటం గమనార్హం. 2021లో తాలిబాన్లు ఆఫ్ఘనిస్తాన్‌లో అధికారాన్ని చేజిక్కించుకున్న విషయం విదితమే.

## ప్రధాని మోడీకి అత్యున్నత సత్కారం



ప్రధాని మోడీకి ట్రినిడాడ్ అండ్ టోబాగో అత్యున్నత సత్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టోబాగో'ను శుక్రవారం ప్రధాని కమ్లా పెర్సాద్ బిస్సేర్ అందజేశారు. అంతకు ముందు జరిగిన సమావేశంలో.. ట్రినిడాడ్ అండ్ టోబాగోలో భారతీయ సమూహాన్ని ధైర్యానికి ప్రతీకగా ప్రధాని నరేంద్ర మోడీ అభివర్ణించారు. వారి పూర్వీకులు ఎదుర్కొన్న కఠిన పరిస్థితులను గుర్తు చేశారు. బ్రిటిష్ పాలనలో బీహార్ నుంచి గిర్మిత్ కూలీలుగా వివిధ దేశాలకు తరలించబడ్డ భారతీయుల (గిర్మితియాలు) ప్రయాణాన్ని ఈ సందర్భంగా మోడీ గుర్తు చేసుకున్నారు. బ్రిటిష్ ఇండియా నుంచి బానిసత్వ విధానంలో విదేశాల్లోని తోటలలో కూలీగా పనిచేయించేందుకు పంపిన కార్మికులనే గిర్మితియాలు అంటారు. కౌవాలోని నేషనల్ సైక్లింగ్ వెలో డ్రోమ్‌లో భారతీయ సమూహంతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాని మోడీ కీలక కామెంట్స్ చేశారు. మనమంతా ఒకే కుటుంబంలో భాగమని తనకు ఈ సమావేశం తెలియజేస్తోందంటూ పేర్కొన్నారు. ట్రినిడాడ్ అండ్ టోబాగోలో సుమారు 13 లక్షల జనాభా ఉంటే అందులో 45 శాతం మంది భారతీయ మూలాలున్న ఉన్నవారే అని చెప్పారు. అంతేకాదు, ట్రినిడాడ్ లోని ప్రవాసులపై ప్రశంసలు కురిపించారు.

"మీ పూర్వీ కులు గంగా, యమునా తీరాలను విడిచిపెట్టినా, రామాయణాన్ని హదయంలో మోస్తూనే వచ్చారు. వారు సమస్యలను పట్టుదలతో ఎదుర్కొన్నారు. ఈ భూమిలోకి భారతీయ నాగరికతను తీసుకొచ్చారు" అని మోడీ చెప్పారు.

## టివికె సిఎం అభ్యర్థిగా సినీ నటుడు విజయ్



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు 2026లో జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో తమ పార్టీ(తమిళగ వెట్రి కళగం) ముఖ్యమంత్రి అభ్యర్థిగా టివికె వ్యవస్థాపకుడు, సినీ నటుడు విజయ్‌ను ఆ పార్టీ ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం చైన్నైలో జరిగిన పార్టీ కార్యనిర్వాహక కమిటీ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ%ొ% తమిళనాడు ఎన్నికల్లో అధికారంలో ఉన్న డిఎంకెతో లేక బిజెపితో ప్రత్యక్షంగా లేక అప్రత్యక్షంగా ఎలాంటి పొత్తుపెట్టుకోబోమని స్పష్టం చేశారు. ఈ రెండు పార్టీలు తమకు సైద్ధాంతిక వైరి పార్టీలని పేర్కొన్నారు. పార్టీకి మద్దతు కూడగట్టుకునేందుకు విజయ్ సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు ఓటర్లను కలుసుకోనున్నారు. పార్టీ కీలక సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. వాటిలో శ్రీలంక నుంచి కచతీవు ద్వీపాన్ని కేంద్ర స్వాధీనం చేసుకోవాలన్నది ఒకటి. న్యూఢిల్లీలో రైతులు నిరసన ప్రదర్శన చేసినప్పుడు కేంద్రం వారి పట్ల ప్రవర్తించిన తీరును మరో తీర్మానం ఖండించింది. ఇటీవల కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆంగ్ల భాషపై చేసిన వ్యాఖ్యలు దురుద్దేశపూరితమైనవని, ఆయన వ్యాఖ్యలు తమిళనాడు అనుసరిస్తున్న ద్విభాషా విధానంపై ప్రత్యక్ష దాడి అని ఇంకో తీర్మానంలో పేర్కొన్నారు. తమిళనాడుపై హిందీ, సంస్కృత భాషల్ని రుద్దడాన్ని తమ పార్టీ ఎన్నటికీ అంగీకరించదని స్పష్టం చేశారు. బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలని మతం పేరిట విభజిస్తోందని విజయ్ అన్నారు.

# చక్కని ఆరోగ్యం

## వేపతో ఇలా చేస్తే చాలు.. అనారోగ్యం దూరం..



ఆకులు, కాయలు, బెరడు, కలప సహా మొత్తం ఔషధ గుణాలు దాగి ఉన్న ప్రకృతి ప్రసాదించిన వరం వేప చెట్టు. వేప పుల్లలతో పళ్లు తోముకోవడం వలన నోరు పరిశుభ్రమవడమే కాకుండా.. ఆరోగ్యంగానూ ఉంటారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వేప ఆకులు చర్మ సమస్యల నివారణలో అద్భుతంగా పని చేస్తుంది. వేపను అనేక ఆయుర్వేద ఔషధాలలో ఉపయోగిస్తున్నారు. చర్మ సౌందర్య ఉత్పత్తులలోనూ ఉపయోగిస్తున్నారు.ముఖ్యంగా వర్షాకాలంలో అనేక సమస్యల నుండి కాపాడుతుంది. చర్మ సమస్యల నివారణ కోసం వేప: వర్షాకాలంలో సాధారణం వచ్చే చర్మ సమస్యలు దురద, దద్దుర్లు, మొటిమలు. వేప ఆకులు ఈ సమస్యల నుండి మీకు చాలా వరకు ఉపశమనం కలిగిస్తాయి. ఇందుకోసం 12 నుంచి 15 ఆకులను ఒక లీటరు నీటిలో కలిపి అరగంట పాటు మరిగించి సాధారణ నీటిలో కలుపుకుని స్నానం చేస్తే చర్మానికి సంబంధించిన అన్ని రకాల ఇన్ఫెక్షన్లను తొలగిపోతాయి. మొటిమల సమస్యకు చెక్: శరీరంలో ఏ ప్రదేశంలోనైనా కురుపుల లేదా మొటిమల సమస్య ఉంటే వేప ఆకులతో పాటు దాని బెరడును రుబ్బి ఆ ప్రదేశంలో రాయాలి. కొద్ది రోజుల్లో ఆ సమస్య తొలగిపోతుంది. మధుమేహం నివారణిగా వేప ఆకు: వేపలో ఫ్లేవనాయిడ్స్, టెర్పెనాయిడ్స్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. వేపలో రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు ఉన్నాయి. వీటి ఆకులను క్రమం తప్పకుండా తీసుకుంటే రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు గోళ్లు, మొటిమలు మొదలైన అన్ని సమస్యలను నివారిస్తుంది. ఉదర సమస్యలు దూరం: వేపలో ఉండే యాంటీ ఫంగల్ లక్షణాలు కారణంగా ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్నికాపాడుతుంది. వీటిని నిత్యం తీసుకోవడం వల్ల కడుపులో నులిపురుగుల సమస్య ఉండదు. వేప ఆకులు అసిడిటీ, ఆకలి లేకపోవడం వంటి సమస్యలను కూడా దూరం చేస్తాయి. దీని వినియోగం కారణంగా జీర్ణవ్యవస్థను మెరుగుపడుతుంది. వైరల్ ఫీవర్ నియంత్రణ కోసం వేప ఆకులు: వేపలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు కాలానుగుణ జబ్బులను నివారిస్తుంది. జ్వరం, వైరల్ ఫీవర్ మొదలైన సమస్యలను తొలగించడంలో వేప సహాయపడుతుంది. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్‌లో కూడా వేప ఆకులు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. శ్వాసకోశ సమస్యలు నుంచి ఉపశమనం: వేపలోని యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి శ్వాస సంబంధిత సమస్యలను దూరం చేయడంలో సహాయపడతాయి. దగ్గు, ఊపిరితిత్తులకు సంబంధించిన ఇతర శ్వాసకోశ సమస్యలను కూడా వేప దూరం చేస్తుంది.

## యాపిల్ ఆరోగ్యానికి చాలా మంచిది



కొందరికి యాపిల్స్ అలెర్జీని ఇస్తాయి. మీకు కూడా అలాంటి ఇబ్బందులు ఉంటే తినకపోవడమే మంచిది. యాపిల్?లో తక్కువ కేలరీలు ఉంటాయి. కానీ ఎక్కువ మోతాదులో తింటే బరువు పెరిగేలా చేస్తాయి. యాపిల్స్ ఉండే ఫైబర్ కొంతమందికి గ్యాస్ సమస్యకు దారితీస్తుంది. యాపిల్స్ లో కేలరీలు అధికం. కనుక ఎక్కవ తినడం వల్ల బరువు పెరుగుతారు. రోజుకో యాపిల్ తింటే డాక్టర్ అవసరమే ఉండదు అని అంటారు. ఈ మాట మనం తరచూ వింటూనే ఉంటాం. సీజన్స్ తో సంబంధం లేకుండా యాపిల్స్ తినటం వల్ల అంతే ప్రయోజనాలు కలిగి ఉంటాయని వైద్యులు సైతం చెబుతుంటారు. యాపిల్ లో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగవుతుంది. క్రమంగా ఇది అజీర్తి, మలబద్ధకం లాంటి సమస్యల్ని పోగొడుతుంది. కానీ, యాపిల్స్ అతిగా తినటం వల్ల కొన్ని అనర్థాలు కూడా ఉన్నాయని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. యాపిల్స్ ఆరోగ్యానికి మంచిదే. కానీ ఎక్కువగా తింటే దుష్ప్రభావాలు తప్పవు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. యాపిల్స్ తినడం వల్ల కొంతమందికి అలెర్జీ కలిగిస్తుంది. దద్దుర్లు, వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కలుగుతాయి. యాపిల్స్?లో సహజమైన షుగర్స్ ఉంటాయి. వీటిని ఎక్కువగా తింటే శరీరంలో షుగర్ లెవెల్స్ పెరుగుతాయి. ముఖ్యంగా యాపిల్స్?ని జ్యూస్? రూపంలో తీసుకుంటే బ్లడ్ షుగర్ పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. యాపిల్?లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల జీర్ణ సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. యాపిల్?లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల జీర్ణ సమస్యలు కూడా ఎదుర్కొవాల్సి వస్తుంది. యాపిల్స్ అతిగా తీసుకుంటే గ్యాస్, కడుపు ఉబ్బరం, క్రాంప్స్, మలబద్ధకం వంటి సమస్యలు ఇబ్బంది పెట్టొచ్చు. క్రిమిసంహారక మందులు ఎక్కువగా వాడిన యాపిల్స్ తింటే కొన్ని ఆరోగ్య సమస్యలు వస్తాయి. యాపిల్స్‌లో ఆమ్లాలు దంత ఎనామెల్‌ను నాశనం చేస్తాయి. ఇది దంత క్షయానికి దారితీస్తుంది. ఖాళీ కడుపతో యాపిల్స్ తింటే కొంతమందిలో అజీర్ణానికి కారణమవుతుంది. యాపిల్ తిన్న వెంటనే నోటిని కడుక్కోవాలని లేదంటే పంటి సమస్యలు వచ్చే అవకాశముందని చెప్తున్నారు. కొందరికి యాపిల్స్ అలెర్జీని ఇస్తాయి. మీకు కూడా అలాంటి ఇబ్బందులు ఉంటే తినకపోవడమే మంచిది. యాపిల్?లో తక్కువ కేలరీలు ఉంటాయి. కానీ ఎక్కువ మోతాదులో తింటే బరువు పెరిగేలా చేస్తాయి. యాపిల్స్ ఉండే ఫైబర్ కొంతమందికి గ్యాస్ సమస్యకు దారితీస్తుంది. యాపిల్స్ లో కేలరీలు అధికం. కనుక ఎక్కవ తినడం వల్ల బరువు పెరుగుతారు.

## ఈ కూరగాయ తింటే ఎన్ని లాభాలో..



బరువు తగ్గడానికి కూడా కందను ఉపయోగించవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం, ఈ కంద స్థూలకాయ వ్యతిరేక ప్రభావాలను కలిగి ఉంటుంది. ఇందులో ఉండే ఫ్లేవనాయిడ్ సమ్మేళనం కారణంగా ఇది స్థూలకాయ వ్యతిరేక ప్రభావాన్ని కలిగి ఉంటుంది. ఇది ఊబకాయం, కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇందులో ఫైబర్, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. కూరగాయల్లో ప్రత్యేకమైనది కంద. దీనినే ఎలిఫెంట్ ఫుట్, గోల్డెన్ సీల్ అని కూడా పిలుస్తారు. కొంతమందికి ఈ కంద ఇష్టమైన కూరగాయ. మరికొందరు దాని వాసనను కూడా తట్టుకోలేరు. ఆరోగ్య పరంగా చూస్తే.. దీనిని సహజ ఔషధ మూలికగా పరిగణిస్తారు. ఈ కంద ఏనుగు పాదంలా కనిపిస్తుంది. అందుకే దీనిని ఏనుగు పాదం అని కూడా పిలుస్తారు. ముఖ్యంగా శీతాకాలంలో ప్రతిరోజూ కంద తినడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఇక్కడ సమాచారం ఉంది. 1. మధుమేహాన్ని నియంత్రిస్తుంది: కంద, ఏనుగు పాదం అని పిలిచే ఈ కూరగాయ (గోల్డెన్ సీల్) మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో సహజంగా లభించే అల్లంటోయిన్ అనే రసాయన సమ్మేళనం ఉంటుంది. అల్లంటోయిన్ డయాబెటిక్ వ్యతిరేక ప్రభావాలను కలిగి ఉందని శాస్త్రీయ పరిశోధనలో తేలింది. డయాబెటిస్ ఉన్నవారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. లిపిడ్ ప్రొఫైల్‌ను మెరుగుపరచడం ద్వారా అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం ద్వారా డయాబెటిస్‌ను నివారించడంలో ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. 2. క్యాన్సర్‌ను నివారిస్తుంది: క్యాన్సర్‌ను నివారించడానికి కంద ఉపయోగించవచ్చు అంటున్నారు ఆరోగ్యనిపుణులు. ఒక అధ్యయనం ప్రకారం, గోల్డెన్‌సీల్‌లోని అల్లంటోయిన్ అనే సమ్మేళనం క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా క్యాన్సర్‌ను నివారించడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. 3. బరువు తగ్గడంలో సహాయపడుతుంది: బరువు తగ్గడానికి కూడా కందను ఉపయోగించవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం, ఈ కంద స్థూలకాయ వ్యతిరేక ప్రభావాలను కలిగి ఉంటుంది. ఇందులో ఉండే ఫ్లేవనాయిడ్ సమ్మేళనం కారణంగా ఇది స్థూలకాయ వ్యతిరేక ప్రభావాన్ని కలిగి ఉంటుంది. ఇది ఊబకాయం, కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇందులో ఫైబర్, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. 4. మెనోపాజ్ లక్షణాల నుండి ఉపశమనం: ఆకస్మిక వేడి ఆవిర్లు, నిద్రలేమి, వింత ప్రవర్తన మహిళల్లో రుతువిరతి లక్షణాలు కావచ్చు. శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం, గోల్డెన్ సీల్ సారం ఉపయోగించడం వల్ల రుతుక్రమం ఆగిన లక్షణాల నుండి కొంత ఉపశమనం లభిస్తుంది. 5. రక్తహీనతను తగ్గిస్తుంది:

శరీరంలో ఇనుము, ఫోలేట్ లోపం రక్తహీనతకు దారితీస్తుంది. గోల్డెన్‌సీల్‌లో ఇనుము, ఫోలేట్ పుష్కలంగా ఉంటాయి.

## ఆరోగ్యానికి మేలు చేసే పనస పండు..



పనసలో కేలరీలు తక్కువగా ఉంటాయి. పనస పండులో ఫైబర్ ఎక్కువగా ఉండి.. ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది హెల్తీ స్నాక్‌గా చెప్పవచ్చు. పనస పండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది బీపీని కంట్రోల్ చేయడంలో హెల్ప్ చేస్తుంది. అలాగే యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ శరీరంలోని కొలెస్ట్రాల్ లెవెల్స్?ని కంట్రోల్ చేయడంలో హెల్ప్ చేస్తాయి. పనస పండు..చూసేందుకు భారీ సైజులో కనిపించే ఈ పండు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలిగి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. పనస పండులో ఎన్నో పోషకాలు ఉంటాయి. పనస తొనలు తినడానికి తియ్యగా, ఎంతో రుచిగా ఉంటాయి. అంతేకాదు.. పనస తొనలు తినడం వల్ల ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు జరుగుతుంది. వీటిలో ఎన్నో పోషకాలు ఉంటాయి. మైక్రోన్యూట్రెంట్స్, విటమిన్ సి, ఏ, పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్ నిండుగా ఉంటాయి. పనస పండు తినటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇవి సీజనల్ వ్యాధులు రాకుండా ఇన్?ఫెక్షన్లు సోకకుండా రక్షిస్తుంది. జీర్ణ సమస్యలను దూరం చేసి గట్ హెల్త్?ని ఇంప్రూవ్ చేస్తుంది. దీనిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. జీర్ణ సమస్యలను దూరం చేసి.. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.పనసలో కేలరీలు తక్కువగా ఉంటాయి. పనస పండులో ఫైబర్ ఎక్కువగా ఉండి.. ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది హెల్తీ స్నాక్?గా చెప్పవచ్చు. పనస పండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది బీపీని కంట్రోల్ చేయడంలో హెల్ప్ చేస్తుంది. అలాగే యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ శరీరంలోని కొలెస్ట్రాల్ లెవెల్స్?ని కంట్రోల్ చేయడంలో హెల్ప్ చేస్తాయి. పనస పండులోని విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. యాంటీఆక్సిడెంట్లు వృద్ధాప్యఛాయలను దూరం చేస్తాయి. గ్లోయింగ్ స్కిన్‌ని అందిస్తాయి. గ్లెసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అంతేకాకుండా ఫైబర్ ఉంటుంది. ఈ రెండూ రక్తంలోని చక్కెర స్థాయిలను కంట్రోల్ చేయడంలో హెల్ప్ చేస్తాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయి. పనస పండులో కాల్షియం, మెగ్నీషియ, విటమిన్ కె బోన్ సమస్యల్ని దూరం చేస్తాయి. ఎముకలను స్ట్రాంగ్‌గా చేసి బలాన్ని అందిస్తాయి.పనస పండులో విటమిన్ ఎ, కారోటెనోయిడ్స్ కంటి చూపును మెరుగుపరచడంలో హెల్ప్ చేస్తాయి. కాబట్టి వీటిని రెగ్యులర్? డైట్‌లో తీసుకుంటే మంచిది. అంతేకాకుండా పనస గింజలు, పనస పట్టు కూడా ఆరోగ్యానికి మంచి ఫలితాలు ఇస్తుంది. పర్యావరణానికి కూడా ఇది మేలు చేస్తుంది కాబట్టే పనసను ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేస్తున్నారు.

## పోషకాల గని గోరుచిక్కుడు..



గోరు చిక్కుడు సాధారణంగా మనం చిన్న చూపు చూసే కూరగాయలలో ఒకటి. దీనిని పెద్దగా పట్టించుకోము, కానీ దీనిలో దాగి ఉన్న అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు. కేవలం రుచికరంగా ఉండటమే కాకుండా, గోరు చిక్కుడు పోషకాల గని. మధుమేహం నియంత్రణ నుండి గుండె ఆరోగ్యం వరకు, ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలకు ఇది ఒక సహజసిద్ధమైన ఔషధంలా పనిచేస్తుంది. గోరు చిక్కుడు.. దీన్నే గోకరకాయ, క్లస్టర్ బీన్స్ అని కూడా అంటారు. సాధారణంగా మనం చిన్న చూపు చూసే కూరగాయలలో ఒకటి. కానీ, దీనిలో అద్భుతమైన పోషకాలు, ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. అన్నం, చపాతీలతో పాటు జొన్నరొట్టెలతో దీన్ని కాంబినేషన్ గా తీసుకుంటే అద్భుతంగా ఉంటుంది దీని రుచి. ఈ కూరగాయను మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఎన్నో లాభాలు పొందవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ: గోరు చిక్కుడులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది రక్తంలో గ్లూకోజ్ నెమ్మదిగా విడుదలయ్యేలా చేస్తుంది. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉండటం వల్ల మధుమేహంతో బాధపడుతున్న వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. వారానికి ఒక్కసారైనా గోరు చిక్కుడు తినడం షుగర్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియ మెరుగుదల: గోరు చిక్కుడులో ఉండే పీచు పదార్థం (ఫైబర్) జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను నివారించి, ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గింపు: గోరు చిక్కుడు చెడు కొలెస్ట్రాల్ (%ాణు%) స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది, అదే సమయంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది, గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎముకల బలం: కాల్షియం మరియు ఫాస్పరస్ పుష్కలంగా ఉండటం వల్ల గోరు చిక్కుడు ఎముకలను బలపరుస్తుంది. వయసు పెరిగే కొద్దీ వచ్చే ఎముకల నష్టాన్ని తగ్గించి, ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తహీనత నివారణ: గోరు చిక్కుడులో ఐరన్ అధికంగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఇది చాలా మంచిది, శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ఇది ఫోలేట్, ఐరన్ అందించి, పిండం అభివృద్ధికి తోడ్పడుతుంది. బరువు నియంత్రణ: గోరు చిక్కుడులో కేలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. ఇది త్వరగా కడుపు నిండిన భావనను కలిగించి, ఎక్కువ ఆహారం తీసుకోకుండా సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక మంచి ఎంపిక. గోరు చిక్కుడును కూరగా, సలాడ్‌గా లేదా ఇతర వంటకాలలో భాగంగా తీసుకోవచ్చు. దీనిలోని పోషక ప్రయోజనాలను పొందడానికి దీన్ని తరచుగా మీ ఆహారంలో చేర్చుకోవడం మంచిది. అయితే, ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు లేదా మందులు తీసుకునేవారు గోరు చిక్కుడును అధికంగా తీసుకునే ముందు వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

## అంజీర్ ఆకులోనూ బోలెడన్నీ ప్రయోజనాలు..

ప్రకృతిలో మన ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో రకాల ఔషధ మొక్కలు, మూలికలు అనేకం ఉన్నాయి. కానీ, వాటి ప్రత్యేకత, ప్రాముఖ్యత తెలియక మనం వాటిని విస్మరిస్తాం. అటువంటి వాటిల్లో ముఖ్యమైనవి అంజీర్ పండ్లు. వీటిని అత్తిపండ్లు అని కూడా అంటారు. ఈ పండులో ప్రకృతి సహజంగా ఆరోగ్యానికి కావలసిన పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. డ్రై అంజీర్ పండ్లలో ఖనిజాలు, విటమిన్ల నిధిగా పిలుస్తారు. బలహీనంగా ఉన్నవారు అంజీర్ తింటే.. కొన్ని రోజుల్లోనే ఆశించిన మార్పు వస్తుందని వైద్యులు చెబుతున్నారు. అంజీర్‌లో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అత్తిపండ్లలో ఫైబర్, ఎ, బి, సి, ఇ, కె విటమిన్లు, సోడియం, పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, కాల్షియం, జింక్, ఫోలేట్, రిబోఫ్లేవిన్, భాస్వరం మెండుగా ఉన్నాయి. తరచూ అంజీర్ పండ్లు తీసుకోవటం వల్ల రక్తపోటును అదుపులో ఉంచుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించి, గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణప్రక్రియను మెరుగుపరుస్తుంది. అంజీర్ పండుతో ఊపిరితిత్తుల్లో సమస్యలు, శ్వాసలో ఇబ్బందులను తొలగిస్తుంది. ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతుంది. పైల్స్ నుంచి ఉపశమనం కలిగిస్తుంది. నిద్రలేమిని దూరం చేస్తుంది. జుట్టు సమస్యలను సైతం నివారిస్తుంది. ఒత్తైన, బలమైన జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తుంది. అంజీర్ పండ్లే కాదు ఆకులు కూడా ఆరోగ్యానికి బోలెడంత మేలు చేస్తాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అంజీర్ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అంజీర్ ఆకులు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడే సమ్మేళనాలను కలిగి ఉంటాయి. మధుమేహం ఉన్నవారు క్రమం తప్పకుండా అంజీర్ ఆకులను తింటే ఇన్సులిన్ అవసరం తగ్గుతుంది. అంజీర్ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు దీర్ఘకాలిక వ్యాధులతో సంబంధం ఉన్న ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

# సినిమా



## బికినీ సూట్‌లో గ్లామర్‌తో మతిపోగొడుతున్న ప్రగ్యా జైస్వాల్




## మహేష్, రాజమౌళి సినిమా ఆ ఓటీటీలోనే...

దర్శక దిగ్గజం రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఎస్ఎస్ఎంబి29 సినిమా ఇప్పుడు మన దేశంలోనే కాదు అంతర్జాతీయ స్థాయిలోనూ సినీ వర్గాలను ఆకర్షిస్తోంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ హక్కుల్ని విక్రయించారంటూ వస్తున్న వార్తలు కూడా సంచలనంగా మారాయి. దీనికి కారణం చరిత్రలోనే ఎన్నడూ లేనంత భారీ స్థాయిలో ఈ సినిమా ఓటీటీ హక్కుల ధర పలకడమే. ఇప్పటి దాకా ఓటీటీలో అత్యధిక ధర పలికిన చిత్రంగా రాజమౌళి, రామ్‌చరణ్,ఎన్టీయార్‌ల సినిమా ఆర్‌ఆర్‌ఆర్ నిలుస్తోంది. ఆ తర్వాత సుకుమార్, అల్లు అర్జున్‌ల పుష్ప 2, లోకేష్ కనగరాజ్ హీరో విజయ్‌ల తమిళ చిత్రం లియో, అట్లీ, షారూఖ్‌ఖాన్‌ల హిందీ చిత్రం జవాన్, ప్రశాంత్ నీల్, ప్రభాస్‌ల సలార్, ఓంరౌత్, ప్రభాస్‌ల ఆదిపురుష్, సిద్ధార్థ్ ఆనంద్, షారూఖ్ ల పఠాన్ చిత్రాలు నిలుస్తున్నాయి ఇవన్నీ రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల మధ్య చెల్లించి నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్‌లు స్వంతం చేసుకున్నట్టు సమాచారం. వీటిలో ఆదిపురుష్, పఠాన్, పుష్ప2 తప్ప మిగిలినవన్నీ నెట్‌ఫ్లిక్స్ ఖాతాలోనే పడ్డాయి. తద్వారా భారతీయ సినిమాలకు అత్యధిక రేట్లకు కొనుగోలు చేయడంలో ఎవరికీ అందనంత స్థాయిలో నెట్‌ఫ్లిక్స్ దూసుకుపోతోంది. అదే క్రమంలో మరోసారి తన సత్తా చాటిన నెట్‌ఫ్లిక్స్ ఎస్ఎస్ఎంబి 29 హక్కుల్ని కూడా దక్కించుకుందని తెలుస్తోంది. ఇటీవలి కాలంలో మరే చిత్రానికి పెట్టనంత ధరను చెల్లించి ఈ చిత్రం పోస్ట్ థియేట్రికల్ ఓటీటీ స్ట్రీమింగ్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేసిందని తెలుస్తోంది. తద్వారా ఇది భారతీయ సినిమా చరిత్రలో అతిపెద్ద నాన్-థియేట్రికల్ డీల్స్‌గా నిలుస్తోందని సమాచారం. రాజమౌళి మునుపటి చిత్రం ఆర్‌ఆర్‌ఆర్ సైతం నెట్‌ఫ్లిక్స్‌లోనే ఆ సినిమాను కూడా భారీ ధరకు కొనుగోలు చేసిన నెట్‌ఫ్లిక్స్ ప్రారంభంలోనే అద్భుతమైన వీక్షక విజయం అందుకుంది, అంతేకాక ఆ సినిమా పాట ఆస్కార్ అందుకోవడంతో నెట్‌ఫ్లిక్స్‌కు మరోసారి కాసుల పంట పండింది. ఆ అవార్డ్ ద్వారా వచ్చిన ప్రపంచవ్యాప్త గుర్తింపుతో ఓటీటీలో ఆ సినిమాకు వీక్షకులు వెల్లువెత్తారు. దాంతో ఆర్‌ఆర్‌ఆర్‌కి భారీ ధర చెల్లించినప్పటికీ నెట్‌ఫ్లిక్స్ భారీ లాభాలను ఆర్జించడానికి ఇదో కారణం. ఈ నేపథ్యంలో రాజమౌళి చిత్రాలపై గురి కుదిరిన నెట్‌ఫ్లిక్స్ చాలా ముందస్తుగానే ఓటీటీ హక్కులపై కన్నేసింది. అపజయాలు అంతే తెలియని దర్శకుడు రూపొందిస్తున్న ఎస్ఎస్ఎంబి 29 చిత్రంలో ప్రియాంక చోప్రా వంటి ఇంటర్నేషనల్ స్టార్ ఉండడం అంతర్జాతీయ ప్రేక్షకుల్ని కూడా ఆకట్టుకునే అంశమే. అందుకే ఈ చిత్రం అత్యంత భారీ ధర పలికింది అనుకోవచ్చు. వచ్చే 2027లో విడుదల కానున్న ఈ భారీ చిత్రం ఇంకెన్నో సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.

## 'విశ్వంభర'లో ఊహించని ట్విస్ట్.. చిరు పాటనే రీమిక్స్ చేయబోతున్న మేకర్స్?



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం విశ్వంభర సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. సోషియో-ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమాకి సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో ఓ రీమిక్స్ సాంగ్ ఉండబోతోందని ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, చిరంజీవి నటించిన సూపర్ హిట్ సినిమాలోని ఏదైన ఒక పాటను 'విశ్వంభర' సినిమాలో రీమిక్స్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తల్లో ఎంతవరకు నిజముందో తెలియదు కానీ సోషల్ మీడియాలో దీనిపై పెద్ద చర్చ జరుగుతోంది. బాలీవుడ్ నటి మౌని రాయ్ ఈ స్పెషల్ సాంగ్ లో చిరంజీవితో కలిసి స్టెప్పులు వేయనున్నారని కూడా సమాచారం. 'విశ్వంభర' సినిమాకు ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.



## 'పుష్ప 2' రికార్డు బ్రేక్ చేసిన 'హరి హర వీరమల్లు'.. 24 గంటల్లోనే రికార్డుల మోత!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు నిన్నటినుంచి సంబరాలు చేసుకుంటున్నారు. చాలా రోజులుగా ఫ్యాన్స్ ఎదురుచూసిన హరిహర వీరమల్లు ట్రైలర్ గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ ట్రైలర్ విడుదలైన 24 గంటల్లోనే అద్భుతమైన రికార్డులను సృష్టించి టాలీవుడ్‌లో సరికొత్త చరిత్రను లిఖిస్తుంది. ఇప్పటివరకు 24 గంటల్లో యూట్యూబ్‌లో అత్యధిక వ్యూస్ సాధించిన ట్రైలర్‌గా అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 పేరిటా ఈ రికార్డు ఉండగా.. ఇప్పుడది హరి హర వీరమల్లు సొంతం చేసుకుంది. ఈ చిత్రం కేవలం 24 గంటల్లో తెలుగులో మాత్రమే 48 మిలియన్లకు పైగా (4.8 కోట్ల) వ్యూస్ సాధించి, తెలుగు చిత్ర పరిశ్రమలో 24 గంటల్లో అత్యధిక వ్యూస్ పొందిన ట్రైలర్‌గా నిలిచింది. అలాగే అన్ని భాషల్లో కలిపి ఈ ట్రైలర్ 61.7 మిలియన్లకు పైగా (6.17 కోట్ల) వ్యూస్ సాధించిందని చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. దీంతో టాలీవుడ్ చరిత్రలో ఈ రికార్డు సాధించిన మొదటి చిత్రంగా హరి హర వీరమల్లు రికార్డులకెక్కింది. ఈ ట్రైలర్‌లో పవన్ కళ్యాణ్ స్టైల్, డైలాగులు, యాక్షన్ సన్నివేశాలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక జూలై 24, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో చూడాలి.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం ప్రజలదన్నారు. కుటుంబ పెద్దలు ఆర్థికంగా ఎదిగేలా చేస్తే.. రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా అభివృద్ధిలో తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

**నష్టాల నుంచి లాభాల్లోకి ఆర్టీసీ: మంత్రి పొన్నం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ మరోసారి బతికిందన్నారు. త్వరలోనే దాదాపు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేసిన రికార్డు నమోదు కాబోతుందని తెలిపారు. 6500 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణం నమోదు కాబోతుందని.. ఈ డబ్బులను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా గ్రామ గ్రామాన సంబరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ మహాలక్ష్మి పథకం విజయవంతం



కావడం కోసం డ్రైవర్లు, కండక్టర్లు చాలా కష్టపడుతున్నారని వారికి అభినందనలు తెలియజేశారు. ఆర్టీసీలో కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని.. కొత్త నియామకాలు చేస్తున్నామని చెప్పారు. మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నా ఆర్టీసీ ఉచిత బస్సును వాడుకుంటున్నారన్నారు. ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల్లోకి వెళ్తోందని మంత్రి ప్రభాకర్ వెల్లడించారు.

**మహిళల ఎదుగుదలే సమాజ ఎదుగుదల: మంత్రి సీతక్క**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 24 గంటల్లోపే మహిళలకు ఉచిత బస్సు పథకం తెచ్చిందని మంత్రి సీతక్క అన్నారు. ఉచిత ప్రయాణమే కాదు మహిళలను బస్సులకు ఓనర్లను చేసిందన్నారు. మహిళల ఎదుగుదలనే సమాజ ఎదుగుదల అని చెప్పుకొచ్చారు. ఆ స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. గతంలో పావలా వడ్డీ రుణాలు ఇవ్వలేదని.. వడ్డీలేని రుణాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన మహిళల అనుభవాలను తెలిపే పుస్తకం ఆవిష్కరించడం సంతోషకరమన్నారు. మండల సమాఖ్యలో ఉన్న మహిళల కోరికలు నెరవేరుతున్నాయన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని మంత్రి చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి 25 వేల కోట్ల రుణాలను మహిళా సంఘాలు పొందాయని పేర్కొన్నారు. తీసుకున్న రుణాలను ఎప్పటికప్పుడు చెల్లిస్తుండడంతో బ్యాంకులు ఇబ్బందులు లేకుండా రుణాలు ఇస్తున్నాయన్నారు. మహిళలందరూ ఎల్లుండి నుంచి సంబరాలు చేయాలని.. ప్రభుత్వ ప్రోత్సహకాలన్నీ సంఘాలు ఉపయోగించుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

## కేటీఆర్, హరీశ్ సెకండ్ బెంచ్ లీడర్స్..

# వీళ్ల జోక్యం అవసరం లేదు

తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం హాట్ హాట్?గా కొనసాగుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి రైతు సంక్షేమంపై నిన్న చేసిన సవాల్?పై కేటీఆర్ స్పందించడం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై ఇప్పటికే మంత్రి సీతక్క సహా పలువురు స్పందించగా, తాజాగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రియాక్ట్ అయ్యారు. ఈ క్రమంలో కేసీఆర్, రేవంత్ లాంటి ఫస్ట్ బెంచ్ నాయకుల మధ్య జరిగే చర్చల్లో కేటీఆర్, హరీశ్ రావు వంటి సెకండ్ బెంచ్ నాయకుల జోక్యం అవసరమా అని ఎద్దేవా చేశారు. ఎందుకంటే రేవంత్ రెడ్డి అసెంబ్లీకి రమ్మని కేసీఆర్?కు సవాల్ చేస్తే, కేటీఆర్ క్లబ్?కు రా అని సమాధానం ఇస్తున్నారని గుర్తు చేశారు. ఇది వారి మధ్య ఉన్న రాజకీయ నైపుణ్యాన్ని స్పష్టంగా చూపిస్తుందన్నారు జగ్గారెడ్డి. కేసీఆర్ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా, పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ జాతీయ పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా, ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈ ఇద్దరి మధ్య రాజకీయ పోరు ఎప్పుడూ



ఉంటుంది. కానీ వీరి మధ్యలో కేటీఆర్ ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు.

**కేసీఆర్ వైఖరి ఏంటి..**

అంతేకాదు కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేందుకు గతంలో ఆంధ్ర నాయకులు, ఆంధ్ర ప్రజలపై కూడా తీవ్ర విమర్శలు చేశారని జగ్గారెడ్డి గుర్తు చేశారు. ఆంధ్రోళ్లను దొంగలని, నీళ్లను ఎత్తుకెళ్లారని ఎన్నో అన్నారని చెప్పారు. కానీ కేసీఆర్ సీఎం అయిన తర్వాత జగన్‌మోహన్ రెడ్డిని ఎందుకు ఇంటికి పిలిచాడని పేర్కొన్నారు. ఈ విషయంలో కేసీఆర్ రాజకీయ వైఖరి ఏంటో స్పష్టంగా తెలుస్తుందని జగ్గారెడ్డి తెలిపారు.

**ఉద్యమ సమయంలో కూడా..**

రేవంత్ రెడ్డి సవాళ్లపై కేటీఆర్ ప్రెస్ మీట్‌లు రాజకీయంగా ఎలాంటి ప్రభావం చూపవన్నారు. కేటీఆర్ రాజకీయంగా రేవంత్‌తో సమానంగా తలపడాలంటే, బీఆర్ఎస్ ప్రతిపక్ష హెూదాను కేసీఆర్ నుంచి తీసుకుని మాట్లాడాలని జగ్గారెడ్డి అన్నారు. మరోవైపు తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించినట్లు గుర్తు చేశారు జగ్గారెడ్డి. సోనియా గాంధీ ఉద్యమకారులపై ఒక్క బుల్లెట్ కూడా పడకూడదని చెప్పారని, కేసీఆర్‌ను నిమ్స్‌లో చేర్చి, ఉద్యమానికి మద్దతు ఇచ్చింది కూడా కాంగ్రెస్ అని వెల్లడించారు. చివరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీనేనని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# 72 గంటల్లో రా.. తేల్చుకుందాం..

# రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

**హైదరాబాద్:** రైతు సంక్షేమం గురించి చర్చించేందుకు తెలంగాణలో ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 72 గంటల్లో రా.. తేల్చుకుందామని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. ఈ నెల 8న ఉదయం 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో చర్చకు సిద్ధమని చెప్పారు. చర్చకు మూడు రోజుల సమయం ఇస్తున్నామని, ప్రిపేర్ అయ్యి రావాలన్నారు. లేదంటే చర్చకు వచ్చి బేసిన్లు, బెండకాయలు అంటే ఇజ్జత్ పోతుందని ఎద్దేవా చేశారు. పార్టీ నేతలతో కలిసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. 'తెలంగాణలో రైతు రాజ్యం తెచ్చింది కేసీఆర్. రైతు కేంద్రంగా ప్రభుత్వాన్ని నడిపింది బీఆర్ఎస్. నిజం తెలిసినా ఒప్పుకోలేని వ్యక్తి రేవంత్ రెడ్డి. సభ పెడితే బూతులు మాట్లాడుడే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నాడు. రైతు సంక్షేమంపై రేవంత్ రెడ్డి ఎక్కడ చర్చ పెట్టినా మేం రెడీ. 72 గంటలు సమయం ఇస్తున్నా.. ప్రిపేర్ అయ్యి చర్చకు రండి. రేవంత్ రెడ్డికి బేసిన్ తెలవదు, బెండకాయ తెల్వదు. దేవాదుల గోదావరి బేసిన్‌లో ఉందా అని అడుగుతడు. నల్లమల పులి అంటాడు.. మళ్లీ నల్లమల తెలంగాణలోనే ఉందా అని అంటడు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో తెలంగాణ ఉద్యమాన్ని నడిపాం. రేవంత్ రెడ్డి వచ్చాక నీళ్లను ఆంధ్రాకు, నిధులను ఢిల్లీకి పంపుతున్నారు. తన అనుచరులకు నియామకాలు ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం చేసినట్లు రైతులకు ఎక్కడా, ఎవరూ చేయలేదు. 70 లక్ష మంది రైతుల ఖాతాల్లో నిధులు జమచేశాం. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది. రైతుకు పెట్టుబడి, ఉచిత విద్యుత్, వాగులు నిపింన ఘనత కూడా కేసీఆర్‌దే. రైతు చనిపోతే రూ.5 లక్షల బీమా ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమే. దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో చెరువులను ధ్వంసం చేశారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులకు జీవం పోశాం. రూ.30 వేల కోట్ల విలువైన మత్స్య సంపద సృష్టించాం. రాష్ట్రాన్ని కోటి



ఎకరాల మాగాణిగా మార్చింది కేసీఆర్ కాదా?. 75 ఏండ్ల స్వాతంత్ర్యం తర్వాత వ్యవసాయ రంగానికి కేసీఆర్ చేసినంత ఎవరూ చేయలేదు. ఎరువుల పంపిణీ చేతకాని మీరు.. కేసీఆర్‌ను చర్చకు పిలుస్తారా?. యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ఎరువులు, విత్తనాల కోసం లైన్లలో చెప్పులు పెట్టడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే. ఆసిఫాబాద్ జిల్లాలో రైతులు ఎరువల కోసం యుద్ధాలు చేస్తున్నారు. ఆధార్ కార్డు చూపిస్తే రైతుకు ఒక బస్తా యూరియా ఇవ్వాలని ఆదేశించారు. రైతుల ఆత్మహత్యలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చింది రేవంత్ రెడ్డి కాదా. వాగులు, వంకలు నింపిన ఘనత కేసీఆర్‌ది. బోనస్ ఇవ్వకుండా ఎగ్గొట్టిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ రైతు బీమా తీసుకొచ్చారు. ఆ రైతు బీమాను ఎగ్గొట్టింది రేవంత్ రెడ్డి కాదా?. కేసీఆర్ దేశంలోనే తెలంగాణను నంబర్ వన్ రాష్ట్రంగా మార్చారు. కిందికి నీళ్లను తీసుకెళ్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు హారతలు పట్టారు. గోదావరి, కృష్ణా నీటిని ఒడిసిపట్టి కోటి ఎకరాల మాగాణం చేసింది కేసీఆర్ కాదా?. ఇదంతా తెలంగాణ రైతాంగానికి తెలియదా. మీ గురువు చంద్రబాబు బనకచర్ల ద్వారా నీళ్ల దోపిడీకి పాల్పడుతున్నాడు. చంద్రబాబుకు వత్తాసు పలుకుతున్నదెవరో ప్రజలకు తెలియదా. నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ నుంచి విముక్తి కల్పించింది కేసీఆర్ కాదా. రెండు దఫాలుగా కేసీఆర్ రైతు రుణమాఫీ చేశారు. కరోనా, నోట్ల రద్దును తట్టుకుని రూ.34 వేల కోట్ల రుణమాఫీ చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఒక్కడైనా అమలు చేశారా. ఒకేసారి రుణమాఫీ చేస్తామని చెప్పారు.. చేశారా?. రేవంత్ రెడ్డి ఎక్కడ చర్చకు రావాలో ప్లేస్, డేట్ చెప్పు.. నువ్వు పారిపోతే మేం టైమ్, ప్లేస్ చెబుతున్నాం.. చర్చకు రా. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 8 తారీఖునాడు చర్చకు సిద్ధం. ఉదయం 11 గంటలకు సమయం ఇస్తున్నాం. వస్తవా.. పారిపోతావో నువ్వే తేల్చుకో. నాలుగు పంటలకు రైతుభరోసా ఎగ్గొట్టి పండుగ చేసుకోమంటున్నవు. రైతు భరోసాకు రూ.15 వేలు ఇస్తున్నవా?. కౌలు రైతులకు లేఖలు రాసి ఇప్పుడెందుకు పైసలు ఇస్తలేవు?. రైతు బంధులో మొత్తం రూ.39 వేల కోట్లు ఎగ్గట్టారు. మొదటి విడుతలో రూ.15 వేలు అని చెప్పి రూ.10 వేలే వేశారు. ఎన్నికల వరకే రైతుభరోసా ఇస్తాడు. తర్వాత మొత్తం బంద్ పెడుతారు. ఒక్కో రైతుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.19 వేలు బాకీ ఉంది. రైతు రుణమాఫీ రూ.12 వేల కోట్లు మాత్రమే చేశారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వలేదు. 30 శాతం వడ్లు మాత్రమే కొనుగోలు చేశారు. కేసీఆర్ హయాంలో ప్రారంభమైన ఉద్యోగ ప్రక్రియకు అపాయింట్‌మెంట్ ఉద్యోగాలు ఇచ్చాడు. మందికి పుట్టిన బిడ్డను మా బిడ్డ అని చెప్పుకుంటున్నాడు. అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్, రేవంత్ రెడ్డి చర్చకు రావాలి. రూ.2500 కోసం కోటీ 40 లక్షల మంది మహిళలు ఎదురు చూస్తున్నారు. స్కూటీల కోసం విద్యార్థినిలు ఎదురు చూస్తున్నరు. రేవంత్ రెడ్డి తెలంగాణను పే సీఎం.. పే ఢిల్లీ ఏటీఎంగా మార్చిండు' అని కేటీఆర్ అన్నారు.

## రాజాసింగ్‌ను వదిలించుకోనున్న బీజేపీ!?..

## గోషామహల్‌లో కూడా ఉప ఎన్నిక?

**హైదరాబాద్ :** పంటి కింద రాయిలా పరిణమించిన గోషా మహల్ శాసనసభ్యుడు రాజాసింగ్‌ను వదిలించుకోవాలని బీజేపీ భావిస్తున్నట్టు తెలుస్తున్నది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక తీరుపై కేంద్ర నాయకత్వం మీద నిరసన గళం విప్పిన రాజాసింగ్ ఏకంగా పార్టీకి రాజీనామా చేస్తూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ లేఖ ఆధారంగా స్పీకర్‌కు లేఖ రాసి తన అసెంబ్లీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయించాలని మాట్లాడారు. తాను ఇక ఏమాత్రం బీజేపీ సభ్యుడిని కానని కూడా ప్రకటించారు. దీంతో ఇదే అదునుగా ఆయనను పార్టీ నుంచి బయటకు పంపాలని రాష్ట్రంలోని పలువురు నేతలు పావులు కదుపుతున్నట్టు తెలిసింది. పలుమార్లు పార్టీని, పార్టీ నేతలను ఇరుకున పెట్టేలా వ్యవహరించిన రాజాసింగ్‌ను వదిలించుకోవడానికి ఇదే కలిసి వచ్చిన సమయమని వారు భావిస్తున్నట్టు సమాచారం. ఇంకెంతకాలం ఆయనను భరించాలని పలువురు నేతలు పార్టీ అధిష్ఠానం పెద్దల వద్ద ప్రస్తావించినట్టు తెల్సింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి, సంస్థాగత వ్యవహారాల జాతీయ కార్యదర్శి తదితరులకు ఇదే విషయాన్ని రాష్ట్ర పార్టీ నివేదించినట్టు సమాచారం. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కేంద్ర పార్టీకి ఒక లేఖను కూడా పంపినట్టు తెలిసింది. లేఖపై సంతకం చేసిన వారిలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్, కొత్త అధ్యక్షుడు రాంచందర్‌రావు సహా ముఖ్య నేతలంతా ఉన్నట్టు చెప్తున్నారు. కేంద్ర నాయకత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ ఇస్తే స్పీకర్‌కు రాజాసింగ్‌పై పార్టీ నిర్ణయాన్ని వివరిస్తూ లేఖ రాయాలని నిర్ణయించినట్టు తెలిసింది. పార్టీ ఆదేశాలు వస్తే అప్పుడు స్పీకర్‌కు లేఖ ఇస్తామని బీజేపీకి చెందిన కీలక నేత ఒకరు 'నమస్తే తెలంగాణ'తో ధ్రువీకరించారు. ఒకవేళ బీజేపీ కేంద్ర నాయకత్వం సమ్మతిస్తే జూలై నెలాఖరులోపే రాజాసింగ్ వ్యవహారం తేలిపోతుందని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. పార్టీతోపాటు అసెంబ్లీ స్పీకర్ కూడా ఆయన రాజీనామాను ఆమోదిస్తే గోషామహల్‌లో ఉప ఎన్నిక తప్పదని తెలుస్తున్నది. జూబ్లీహిల్స్‌తోపాటే గోషామహల్‌కు కూడా ఉప ఎన్నిక జరిగే అవకాశాలు ఉంటాయి. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్‌లో షెడ్యూల్ విడుదల కానుంది. అప్పుడే రాష్ట్రంలోని ఈ రెండు నియోజకవర్గాలకు కూడా ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.

## రండి.. కలిసికట్టుగా ముందుకు సాగుదాం

-మొదటిపేజీ తరువాయి

చెప్పుకొచ్చారు. ఫోక్సో చట్టం, జువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయని... అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాఘతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతీ దశలోనూ రక్షణ ఉండాలని సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలని.. రక్షణ కల్పించాలని తెలిపారు. 'న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీలు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలి' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రజలు ఆ రెండు పార్టీలకు బుద్ధి చెబుతారు

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పార్టీలు నిలబెట్టుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, మహిళలను మోసం చేశాయని మండిపడ్డారు. నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి తన నిస్సహాయతను ఒప్పుకున్నారన్నారు. రైతాంగాన్ని మోసం చేస్తే వాళ్ల ఉసురు తగులుతుందని వ్యాఖ్యలు చేశారు. లోకల్‌బాడీ ఎన్నికల్లో ప్రజలు ఆ రెండు పార్టీలకు బుద్ధి చెబుతారని అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత రేవంత్ రెడ్డికి కనబడటం లేదని.. దీని మీద బీజేపీ చర్చకు సిద్ధమని.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దీనిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీజేపీ మీద ఆరోపణలు చేసే ముందు వారు పునరాలోచన చేసుకోవాలని హితవుపలికారు. ఖర్గే, రేవంత్ , కాంగ్రెస్ పెద్దలు తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే ఏఐసీసీ అంటే ఆల్ ఇండియా చీటింగ్ కమిటీ అంటూ కామెంట్స్ చేశారు. నెక్స్ట్ ప్రభుత్వం బీజేపీదే అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీకి ప్రజలు 90 సీట్లు ఇవ్వబోతున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. జీహెచ్ఎంసీలో కాంగ్రెస్‌కు వచ్చిన సీట్లు రెండేనని ఎద్దేవా చేశారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలదంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు విరుచుకుపడ్డారు.

## హాస్పిటల్ నుంచి కేసీఆర్ డిశ్చార్జ్

-మొదటిపేజీ తరువాయి

ముందు వాస్తవాలను పెడుత' అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు. స్వల్ప అస్వస్థతతో సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లో చేరిన కేసీఆర్ ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. శుక్రవారం తనను కలిసేందుకు వచ్చిన పార్టీ ముఖ్యనేతలతో మాట్లాడారు. ఉదయం, సాయంత్రం పార్టీ నేతలతో ముచ్చటించారు. దవాఖానలో ఉన్నా తనను కలవడానికి వచ్చిన నేతలతో రాష్ట్ర ప్రజలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలపైనే ఆయన చర్చించడం గమనార్హం. ముఖ్యంగా రైతుల గురించి ఎక్కువ సమయం నేతలతో మాట్లాడారు.

**పంటలెట్ల ఉన్నయి? వానలు పడుతున్నయా?**

పలకరించేందుకు వచ్చిన నేతలతో కేసీఆర్ మాట్లాడుతూ 'రాష్ట్రంలో పంటలెట్ల ఉన్నయి? వానలు పడుతున్నాయా? నీళ్లు అందుతున్నాయా?' అంటూ విచారించారు. యూరియా అందడం లేదని చాలాచోట్ల రైతులు చెప్తున్నారని పలువురు నేతలు కేసీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. అనేక ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం దాదాపు చేతులెత్తేసిందని నేతలు తమ తమ ప్రాంతాల్లో ఉన్న పరిస్థితుల గురించి చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఏనాడూ ఇలాంటి ఇబ్బందికర పరిస్థితి రాలేదని రైతులే చెప్తున్నారని, ఈసారి విత్తనాలు, ఎరువుల కొరత తీవ్రంగా ఉన్నదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని కొంత మంది నేతలు చెప్పారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటా గురించి ప్రభుత్వం చేస్తున్న వితండ, అర్థం, పర్థంలేని వాదన గురించి చర్చకు రాగా దీనిపై త్వరలోనే తాను స్పందిస్తానని, ప్రజల ముందు వాస్తవాలను పెడ్తానని కేసీఆర్ చెప్పారు. తెలంగాణ ఉద్యమం, కొత్త రాష్ట్రం ఏర్పాటు.. తర్వాత ప్రభుత్వం ఎదుర్కొన్న సవాళ్లు వంటివాటిని నాయకుల వద్ద కేసీఆర్ గుర్తు చేశారు.

## జీహెచ్ఎంసీ అధికారులపై

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం



**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని శ్రీకృష్ణనగర్ బస్తీలో శనివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. స్థానిక కమ్యూనిటీ హాల్ సీ బ్లాక్‌లో ఇళ్ల ముందు పెద్ద ఎత్తున మురుగునీరు పారుతుండటంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని స్థానికులు కిషన్‌రెడ్డి ఎదుట వాపోయారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో తీవ్ర ఆగ్రహం చెందిన ఆయన.. జీహెచ్ఎంసీ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడారు. వెంటనే మురుగు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. 'మీ ఇంటి ముందు ఇలా మురుగు ఉంటే ఒక్క నిమిషమైనా ఉండగలరా?' అని తీవ్రంగా మందలించారు. వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలన్నారు.

## ఓపెన్ కాస్ట్ గనుల్లో ఉత్పత్తి తగ్గకుండా చర్యలు తీసుకోవాలి: సింగరేణి సీఎండీ బలరాం

**హైదరాబాద్:** వర్షాకాలంలో ఓపెన్ కాస్ట్ గనుల్లో ఉత్పత్తి తగ్గకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను సింగరేణి సీఎండీ బలరామ్ ఆదేశించారు. జులై నెలకు నిర్దేశించిన లక్ష్యాలు సాధించడం కోసం రోజుకు 2.15 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 1.80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్నారు. సింగరేణి పరిధిలోని ఏరియాల ప్రగతిపై సంబంధిత జీఎంలతో సీఎండీ సమీక్షించారు. వర్షాకాలంలో ఉత్పత్తికి అవరోధంగా ఉన్న అంశాలపై చర్చించి జీఎంలకు అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు తీసుకుంటున్న చర్యలపై సుధీర్ఘంగా అధికారులతో చర్చించారు. ఇల్లందు జేకే కోల్ మైన్, గోలేటి కోల్ మైన్‌కు సంబంధించిన పర్యావరణ, అటవీ అనుమతులకు ప్రయత్నాలు మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. వినియోగదారులకు ఇస్తామన్న గ్రేడ్ బొగ్గును సరఫరా చేయడానికి ప్రతి ఏరియాలో సీహెచ్‌పీలతో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. కార్మికుల రక్షణకు సంబంధించి గనుల్లో రక్షణ ఆడిట్‌లను నిర్వహించాలన్నారు. ఎక్కడా లోపాలు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సేఫ్టీ విభాగం అధికారులను ఆదేశించారు. సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బొగ్గు రవాణాలో 100 శాతం, ఉత్పత్తిలో 99 శాతం లక్ష్యాలను సాధించడంపై అధికారులు, కార్మికులను సీఎండీ అభినందించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.